RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 29.12.2024 | సంపుటి : 11 సంచిక : 171 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

బొకేల బదులు పుస్తకాలు ఇవ్వండి

తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

హైదరాబాద్(జనంసాక్షి): శుభకార్యాలకు వెళ్లినప్పుడు బొకేలకు బదులుగా పుస్తకాలు ఇవ్వాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు. శనివారం ఆయన హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను సందర్శించి మాట్లాడారు. 'పుస్తకాల్లో అనంతమైన జ్ఞానం ఉంది. నిరక్షరాస్యుల కోసం ఆడియో బుక్స్ కూడా

మిగతా 2లో..

ఫలించని సహాయక చర్యలు

ఆరు రోజులుగా బోరుబావిలోనే చిన్నారి

అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్న స్థానికులు

జైపూర్(జనంసాక్షి): బోరుబావిలో పడిపోయిన మూడేళ్ల చిన్నారిని కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బోరుబావిలో 150 అడుగుల వద్ద ఉన్న

మిగతా 2లో..

ప్రభుత్వ లాంఛనాలతో..

సంస్కరణల యోధుడికి అంతిమ సంస్కారం

అశ్రునయనాలతో మన్మోహన్‌కు తుది వీడ్కోలు.. నిగమ్‌బోధ్ ఘాట్‌లో అంత్య క్రియలు

- నివాళులర్పించిన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌కడ్, మోడీ, సోనియా, రాహుల్,ఖర్గే, ప్రియాంక, సీఎం రేవంత్ తదితరులు
- కాంగ్రెస్ కార్యాలయం నుంచి ఘాట్ వరకు అంతిమయాత్ర

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివ దేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. చిత్రంలో ప్రధాని మన్మోహన్ సింగ్, అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, ధన్‌ఖడ్, మల్లిఖార్జున ఖర్గే, సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ తదితరులు

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఇక సెలవ్ అంటూ ఆర్థికవేత్త మన్మోహన్ నింగికేగారు. దివంగత మాజీ ప్రధానికి వీడ్కోలు పలికారు. దివికేగిన దివంగత నేతకు ప్రముఖులు కడసారి శ్రద్ధాంజలి ఘటించారు. అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ముగిశాయి. దిల్లీలోని నిగమ్ బోధ్ ఘాట్‌లో ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పాడె మోశారు.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా హాజరై మాజీ ప్రధానికి తుది వీడ్కోలు పలికారు. త్రివిధ దళాల అధిపతులు మన్మోహన్‌కు నివాళులర్పించారు. అంత్యక్రియలకు దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హాజరయ్యారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్, విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. మన్మోహన్ పార్థివదేహాన్ని పార్టీ నేతలు, కార్యకర్తల సందర్శనార్థం శనివారం ఉదయం ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ నేతలు రాహుల్, సోనియా, ప్రియాంక గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి తదితరులు నివాళులర్పించారు. తర్వాత అక్కడినుంచి నిగమ్‌బోధ్ ఘాట్ వరకు అంతిమయాత్ర

మిగతా 2లో..

మన్మోహన్ అంత్యక్రియల్లో

కేంద్రం నిర్లక్ష్యం

ప్రత్యేక స్థలం కేటాయించకపోవడం దారుణం.. రాహుల్ గాంధీ

వార్త 2లో

మన్మోహన్‌కు నివాళి కోసం

అసెంబ్లీ ప్రత్యేక భేటీ

రేపు శాసనసభ సమావేశం ఏర్పాటు

వార్త 2లో

కేటీఆర్‌కు ఈడీ నోటీసులు

ఫార్ములా ఈ-రేసు కేసులో కీలకపరిణామం

ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌కు, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డికి కూడా తాఖీదులు..

హైదరాబాద్(జనంసాక్షి): ఫార్ములా ఈ-రేసు కేసులో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఈడీ నోటీసులు ఇచ్చింది. జనవరి 7న విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌కు, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డికి కూడా ఈడీ నోటీసులు ఇచ్చింది. జనవరి 2, 3న విచారణకు రావాలని అరవింద్, బీఎల్ఎన్ రెడ్డికి ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా పీఎంఎల్ఏ కింద ఈడీ విచారణ చేస్తోంది. కాగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు.. కేటీఆర్ ఎన్నికల కమిషన్ అనుమతి లేకుండా ఫార్ములా ఈ కార్ రేస్ ఎలా నిర్వహించారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పుడు ఒక్క రూపాయి ఖర్చు

మిగతా 2లో..

న్యూ ఇయర్ వేడుకలపై

పోలీసుల నజర్

పబ్బులు, హోటళ్లలో డ్రగ్స్ వినియోగిస్తే సీజ్ 2లో

తనిఖీలు నిర్వహించి హెచ్చరించిన పోలీసులు

ఆక్రమణలన్నీ రికార్డు చేస్తున్నాం

కొత్త ఏడాదిలో మరింత దూకుడుగా వ్యవహరిస్తాం • చెరువుల రక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం

అక్రమ నిర్మాణాల కూల్చివేతలకు 15 బృందాలు • హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

హైదరాబాద్(జనంసాక్షి): కొత్త సంవత్సరంలో హైడ్రా మరింత దూకుడు పెంచుతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. కూల్చివేతలు ఆగలేదు.. ఇంకా ఉంటాయని స్పష్టంచేశారు. చెరువుల హద్దులపై గ్రౌండ్ వర్క్ జరుగుతోందని అన్నారు. స్పష్టత రాగానే హైడ్రా యాక్టివ్‌గా ఉంటుందని తెలిపారు. చెరువులను అభివృద్ధి చేస్తూ.. అక్రమ నిర్మాణాలు కూల్చేస్తామని స్పష్టం చేశారు. ఎల్టీఎఫ్ నిర్ధారణ అనంతరం అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని చెప్పారు. ఇందుకోసం 15 హైడ్రా బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుందని తేల్చిచెప్పారు. అక్రమ నిర్మాణాలపై ప్రజల్లో అవగాహన కల్పించామని తెలిపారు. హైడ్రాకు త్వరలో ఒక ఎఫ్ఎం ఛానల్‌కు ప్రయత్నిస్తున్నాం. హైడ్రా వల్ల ప్రజల్లో భూములు, ఇల్లు క్రయవిక్రయాలపై అవగాహన పెరుగుతుంది. నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుంది. జూలై తర్వాత అనధికారికంగా, వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించేవాటపై చర్యలు తప్పవు. వచ్చే ఏడాది నుంచి ప్రతి సోమవారం గ్రీవెన్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. ఎఫ్‌టీఎల్‌లో ఉన్న షెడ్లపై ప్రజలెవరు అద్దెకు తీసుకోవద్దు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తున్నాం' అని రంగనాథ్ వెల్లడించారు. 2024 జూలై 19వ తేదీన హైడ్రా ఆవిర్భవించిందని అన్నారు. హైడ్రా 5 నెలల పని తీరు, వచ్చే ఏడాది కార్యాచరణను ప్రకటిస్తున్నామని రంగనాథ్ తెలిపారు. శనివారం హైడ్రా కార్యాలయంలో రంగనాథ్

మిగతా 2లో..

31న సంబరాల పేరుతో వృథా ఖర్చులు వద్దు

ఆ డబ్బులతో హాస్టళ్లను దత్తత తీసుకోండి

యువతకు హరీశ్‌రావు పిలుపు

మెజ్‌ఛార్జీలు ఆపారంటూ సర్కార్‌పై విమర్శలు

సిద్ధిపేట(జనంసాక్షి): యువత ముందుకు వచ్చి హాస్టళ్లను దత్తత తీసుకొని పిల్లలకు సేవ చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. పిల్లలకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్టే.. మానవ సేవయే మాధవ సేవ అని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నాసరపుర కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ బ్రిడ్జి స్కూల్‌లోని విద్యార్థులకు స్వెట్లర్లు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా

మిగతా 2లో..

సంక్రాంతి నుంచి రైతు భరోసా

సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం అందిస్తాం

రిమోట్‌సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణం గుర్తింపు

పథకంపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల స్పష్టత

హైదరాబాద్(జనంసాక్షి): సంక్రాంతి నుంచి రైతు భరోసా ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం సమీక్ష నిర్వహించారు. రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణం గుర్తించటంపై చర్చించారు. సాగు విస్తీర్ణం అంచనా వేయగల కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపారు. 'సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం ఇవ్వడం మా ఉద్దేశం. వ్యవసాయ శాఖ అధికారుల వద్ద రైతుల పేర్లు నమోదు జరుగుతోంది. పథకం అమలులో కచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటా వినియోగిస్తాం. గ్రామాలు, సర్వే నెంబర్ల వారీగా సాగు వివరాలు సేకరిస్తాం' అని మంత్రి తెలిపారు. రైతు భరోసా కు సంబంధించి పెట్టుబడి సహాయం సాగులో ఉన్న భూమికి మాత్రమే అందించడం తమ ముఖ్యఉద్దేశ్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు భరోసా పథకాన్ని ఈ సంక్రాంతి నుంచి ఆరంభించే క్రమంలో భాగంగా శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణాన్ని అంచనా వేయగల వివిధ కంపెనీ ప్రతినిధులతో

మిగతా 2లో..

సీఎం రేవంత్‌పై అంబటి మరోసారి

వివాదాస్పద వ్యాఖ్యలు

గుంటూరు(జనంసాక్షి): మెల్‌బోర్న్‌లో జరుగుతున్న బాక్సింగ్ డే టెస్ట్ మ్యాచ్‌లో నితీశ్ రెడ్డి ప్రదర్శనపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. అయితే, అతడు అర్ధ శతకం నమోదు చేసిన సమయంలో పుష్ప స్టైల్‌లో 'తగ్గేదేలే' అంటూ మేనరిజంతో సంబరాలు చేసుకున్నాడు. అతడి పుష్ప స్టైల్ సెలబ్రేషన్స్‌పై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పందించారు. 'ప్రపంచాన్నే ప్రభావితం చేస్తున్న పుష్ప.. హీరోని వేధిస్తూ తెలుగు సినిమాని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్తానంటే నమ్మేదెలా అబ్బా.. ?' అంటూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై

మిగతా 2లో..

తాలిబన్ల ప్రతీకారదాడులు

పాకిస్తాన్‌లోని పలు కీలక స్థావరాలు ధ్వంసం

19 మంది పాకిస్థాన్ సైనికులు మృతి!

ఇస్లామాబాద్(జనంసాక్షి): పాకిస్థాన్‌పై అఫ్గానిస్థాన్ ప్రతీకార దాడులకు దిగింది. దీనిలో భాగంగా పాక్‌లోని కొన్ని స్థావరాలను లక్ష్యంగా చేసుకొని దాడులు జరిపింది. ఈ విషయాన్ని అఫ్గాన్ రక్షణ మంత్రిత్వశాఖ వెల్లడించింది."పాకిస్థాన్‌పై అఫ్గాన్ ప్రతీకార దాడులకు దిగింది. ఆ దేశంలోని కొన్ని ముఖ్యమైన ప్రాంతాలు, రహస్య స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేశాం" అని రక్షణ శాఖ ప్రతినిధి ఇనాయాతుల్లా క్వారాజ్మి 'ఎక్స్' (ట్విటర్) వేదికగా వెల్లడించారు. పాక్‌పై ఈ దాడులు ఎలా చేశారు. దీనిలో ఎంతమంది మరణించారనే అంశాలను ప్రతినిధి ప్రస్తావించలేదు. అయితే.. తాలిబన్లకు మద్దతు గల ఓ మీడియా సంస్థ మాత్రం.. ఈ దాడుల్లో 19 మంది పాకిస్థాన్ సైనికులు మరణించారని కథనంలో పేర్కొంది. తాలిబన్ల దాడులపై ఇప్పటివరకు పాక్ నుంచి

మిగతా 2లో..

తెలంగాణ నేతల సిఫార్సులకు

నో

అనుమతి ఇచ్చారంటూ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవం

ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు: ఈవో

తిరుమల(జనంసాక్షి): తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను స్వీకరిస్తున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. తెలంగాణ లీడర్ల విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించి వారంలో రెండు రోజులు సిఫారసు లేఖలు స్వీకరించేందుకు టీటీడీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఈ క్రమంలో తెలంగాణ రాజకీయ నాయకుల సిఫారసు లేఖల స్వీకరణపై టీటీడీ ఈవో శ్యామల రావు కుండబద్దలు కొట్టారు. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలు స్వీకరిస్తున్నట్లు

మిగతా 3లో..

వణుకుతున్న ఉత్తరభారతం



జమ్మూకశ్మీర్‌లో భారీగా హిమపాతం..

రవాణా సర్వీసులకు తీవ్ర అంతరాయం

నిలిచిపోయిన 2వేల వాహనాలు..

జమ్మూకశ్మీర్(జనంసాక్షి): ఉత్తర భారతం చలికి వణుకుతోంది. జమ్మూకశ్మీర్ , హిమాచల్ ప్రదేశ్‌లలో భారీగా మంచు కురుస్తోంది. శుక్రవారం నుంచి విపరీతంగా మంచు కురుస్తుండటంతో జమ్మూకశ్మీర్‌లోని పలు ప్రాంతాలు శ్వేతవర్ణంలోకి మారిపోయాయి.దీంతో పలు రవాణా సర్వీసులకు అంతరాయం కలిగినట్లు అధికారులు పేర్కొన్నారు.

మిగతా 3లో..

ఉత్తరకొరియా సైనికుల పట్ల

రష్యా నిర్లక్ష్యం

కనీస రక్షణ కూడా ఇవ్వలేదు: జెలెన్‌స్కీ

కీవ్(జనంసాక్షి): ఉక్రెయిన్‌తో జరుగుతోన్న యుద్ధంలో రష్యాకు మద్దతుగా ఉత్తరకొరియా సైన్యం పోరాడుతున్న సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో మాస్కోపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీవ్ర ఆరోపణలు చేశారు. కిమ్ సైనికులకు రష్యా కనీస రక్షణ సౌకర్యాలు కల్పించకుండా యుద్ధరంగంలోకి దించిందని పేర్కొన్నారు.'మాపై యుద్ధంలో పాల్గొన్న ఉత్తరకొరియా సైనికులకు సంబంధించిన నివేదికలు అందాయి. పోరులో గాయపడిన

మిగతా 2లో..

ఆరోగ్యం క్షీణిస్తుంటే

వైద్యసహాయాన్ని అడ్డుకుంటారా?

న్యూఢిల్లీ(జనంసాక్షి): రైతు సంఘాల నేతలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆరోగ్యం రోజురోజుకీ క్షీణిస్తున్నా.. ఆయనకు వైద్య సహాయం అంద కుండా అడ్డుకుంటున్న రైతు సంఘాల తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది. నిజంగా ఆయన క్షేమం కోరుకునేవారైతే అలా అడ్డుకోరనే విషయాన్ని వారికి తెలియ జేయా లని జస్టిస్ సూర్యకాంత్ పంజాబ్ చీఫ్ సెక్రట రీకి సూచించారు. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించాలన్న ఆదేశాలను అమలుచేయకుండా కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యంపై విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. నిరవధిక దీక్షను కొనసాగిస్తున్న దల్లేవాల్‌కు వైద్య సహా యం అందేలా చూడాలని తాము పంజాబ్ ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చామని.. అయితే వాటిని అమలుచేయడానికి రాష్ట్రం చేస్తున్న ప్ర యత్నాలపై కోర్టు సంతృప్తి చెందలేదని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దతివ్వాలని సుప్రీం తన ఆదేశాల్లో పేర్కొంది. ఈ కేసుపై తదుపరి విచారణను డిసెంబర్ 31న చేపట్టనున్నట్లు వెల్లడించింది. మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26 నుంచి జగ్జీత్ సింగ్ దల్లేవాల్ పంజాబ్-హరియాణా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం వద్ద నిరవధిక దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే.

- మీరు క్షేమం కోరుకునే వారైతే అలా చేస్తారా?
- రైతుసంఘాల తీరుపై మండిపడ్డ సుప్రీం కోర్టు

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
29.12.2024

కేటీఆర్‌కు ఈడీ నోటీసులు

చేసిన అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.. ఇటు కేంద్ర ప్రభుత్వం, అటు ఆర్బీఐకి చెప్పకుండా మన రాష్ట్ర సొమ్ముని దేశ ఫారెన్ కంపెనీల కోసం ఖర్చు పెట్టారని రఘునందన్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి ఈడీ నోటీసులపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. అందుకే కేటీఆర్ పై ఈడీ కేసు నమోదవుతుంది.. విచారణను ఆయన ఎదుర్కోవాల్సి ఉంటుందనితెలిపారు. ఈడీ, మోడీ, బోడి అని నోరు పారేసుకునే టప్పుడు నోరు, ఒళ్ళు జాగ్రత్తగా పెట్టుకుంటే మంచిదని కేటీఆర్ కు రఘునందన్ రావు హెచ్చరించారు. గతంలో ఎమ్మెల్సీ కవిత కూడా ఇలానే మాట్లాడిందని తెలిపారు. తనను అరెస్ట్ చెయ్యి అని ట్విట్టర్‌లో పెట్టిన టిల్లు.. కేసు కాగానే కోర్టుకి వెళ్ళాడని విమర్శించారు. ధైర్యముంటే కేటీఆర్ జైలుకి వెళ్ళాలి.. జైలు లోపల ఎలా ఉంటుందో చూసి రావాలని రఘునందన్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాగా.. ఫార్ములా ఈ-కార్ కేసులో కేటీఆర్ పై ఏసీబీ, ఈడీ కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే.. ఫార్ములా ఈ-కార్ రేసులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందంటూ కేసు నమోదు చేశారు. మనీలాండరింగ్, ఫెమా ఉల్లంఘన కింద ఈడీ, ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా ఈ-కార్ రేసులో ప్రమేయం ఉన్న కేటీఆర్, అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిపై కేసు నమోదు చేసింది.

మన్మోహన్‌కు నివాళి కోసం అసెంబ్లీ ప్రత్యేక భేటీ

రేపు శాసనసభ సమావేశం ఏర్పాటు

హైదరాబాద్(జనంసాక్షి):దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళి అర్పించేందుకు తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఈ నెల 30వ తేదీన జరగనుంది. సోమవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కానుంది. సంతాప దినాల్లో భాగంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శాసన సభ నివాళులర్పించనుంది. ఊరత మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్(92) గురువారం రాత్రి కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా వృద్ధాప్య సంబంధ సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం రాత్రి స్పృహ కోల్పోవడంతో కుటుంబసభ్యులు దవాఖానకు తరలించారు. దాదాపు గంటన్నర పాటు ఆయనకు చికిత్స అందించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని, 9.51 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారని ఎయిమ్స్ ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజుల సంతాప దినాలను కూడా ప్రకటించింది.

31న సంబరాల పేరుతో వృథాఖర్చులు వద్దు

హరీశ్‌రావు మాట్లాడుతూ.. డిసెంబర్ 31 దావత్‌లను బంద్ చేసి.. ఆ డబ్బుతో హాస్టళ్లను దత్తత తీసుకోవాలని రాష్ట్రంలోని యూత్, యువజన సంఘాలకు పిలుపునిచ్చారు.చలికాలంలో హాస్టల్‌లో వేడి నీళ్లు రాక, ప్రభుత్వం దుప్పట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. గత 4 నెలల నుంచి మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ ఛానల్ పెట్టి రాష్ట్రంలో ఒక్క రూపాయి బిల్లు పెండింగ్ లేదని శాసనసభ సాక్షిగా చెప్పారని ప్రస్తావించారు. ఇదేనా గ్రీన్ ఛాలెంజ్ అని ప్రశ్నించారు. జీతం ఆగొచ్చు కానీ మెస్ బిల్లులు మాత్రం ఆగవు అన్న సీఎం మాట ఏమైందని నిలదీశారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు గడప దాటడం లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటల ముఖ్యమంత్రి తప్ప చేతల ముఖ్యమంత్రి కాదని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి పరిపాలన మీద పట్టు కోల్పోయారని.. ఈ ప్రభుత్వం ఫెయిల్ అనిపిస్తుందని చెప్పారు. అసెంబ్లీలో చెప్పిన మాటలు అమలు కాకపోవడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. మహాలక్ష్మి, తులం బంగారం ఎటు పోయాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలు అధికారులు వినడం లేదా లేక ముఖ్యమంత్రి ఉత్త మాటలు చెప్పానని అధికారులకు చెబుతున్నారా అని సందేహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అంటే అధికారులకు భయం లేదా విలువ లేదా.. గౌరవం లేదా అని నిలదీశారు. తక్షణమే అన్నిచోట్ల మెస్ చార్జీలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అన్ని శాఖలు మీ దగ్గర పెట్టుకొని ఎందుకు రివ్యూ చేయడం లేదని నిలదీశారు. ఢిల్లీ పైసలు ఇచ్చినా గల్లీ విడుదల చేయడం లేదని విమర్శించారు. రూ.1300కి పెంచిన మెస్ ఛార్జిలు ఇప్పటికీ అమలు కాలేదని తెలిపారు. అర్బన్ రెసిడెన్షియల్‌లో రూ.1,050 మెస్ ఛార్జిలు మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. 1 నుంచి 7 తరగతి వరకు 1300, ఎనిమిదో తరగతికి రూ.1500 మెస్ ఛార్జిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాస్మోటిక్ ఛార్జిలు ఇంకా 100 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని.. వాటిని150 రూపాయలకు పెంచి ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులకు దూరంగా రెసిడెన్షియల్ స్కూళ్లలో ఉన్న విద్యార్థులపై ప్రభుత్వం మరింత బాధ్యతగా ఉండాలని హరీశ్‌రావు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ విషయంలో కూడా మాట నిలుపుకోలేదని హరీశ్‌రావు విమర్శించారు. ఏ విషయంలోనూ చెప్పిన మాటకు క్షేత్రస్థాయిలో పొంతన లేదని అన్నారు. అసెంబ్లీ లో చెప్పినట్లుగా తక్షణమే మెస్ బిల్లులు, కాస్మోటిక్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఫలించని సహాయక చర్యలు

చేతనను బయటకు తీసేందుకు దాదాపు ఆరురోజులుగా సహాయ సిబ్బంది శ్రమిస్తున్నారు.సోమవారం ఈ ఘటన జరగ్గా.. ఇప్పటివరకు చిన్నారిని బయటకు తీయకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తన కుమార్తెను రక్షించాలంటూ బాలిక తల్లి అధికార యంత్రాంగాన్ని వేడుకుంటున్నారు. .రాజస్థాన్‌లోని కోఠ్‌పుత్లీ- బెహ్రార్ జిల్లాలో చేతన అనే చిన్నారి తండ్రి పొలంలో ఆడుకుంటూ 700 అడుగుల బోరుబావిలో పడిపోయింది. 150 అడుగుల లోతు వద్ద బాలిక చిక్కుకునట్లు అధికారులు గుర్తించారు. తొలత కుటుంబసభ్యులు ఆ పాపను రక్షించేందుకు యత్నింగా.. మరింత కిందకు జారుకుంది. ఈ క్రమంలోనే ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, స్థానిక పోలీసు సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. పైపుతో బోరుబావిలోకి ఆక్సిజన్ పంపిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మంగళవారం క్లిప్‌ల సాయంతో 30 అడుగులు పైకి లాగినట్లు వెల్లడించారు.మరోవైపు.. చిన్నారి పడిపోయిన బోరుబావికి సమాంతరంగా సొరంగం తవ్వడంపై అధికారులు దృష్టి సారించారు. తద్వారా బాలిక వద్దకు నిపుణులు చేరుకుని బయటకు తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకు ర్యాట్ హోల్ మైనర్స్ సహాయం తీసుకుంటునట్లు అధికారులు తెలిపారు. ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికి చిన్నారిని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తామన్నారు.

ఉత్తరకొరియా సైనికుల పట్ల రష్యా నిర్లక్ష్యం

సైనికులను మా దళాలు బంధించాయి. ఆ తర్వాత వారు చనిపోయారు. తీవ్రంగా గాయపడి ఉండటంతో మేము వారిని కాపాడలేకపోయాం' అని జెలెన్‌స్కీ తెలిపారు. కీవ్‌పై యుద్ధంలో పాల్గొన్న కిమ్ సైనికులను ఉక్రెయిన్ బలగాలు బంధించాయని దక్షిణ కొరియా స్పై ఏజెన్సీ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొంది. తాజాగా జెలెన్‌స్కీ ఇదే విషయాన్ని ధ్రువీకరించారు.మరోవైపు.. దక్షిణ కొరియా స్పై ఏజెన్సీ ప్రకటనపై వైట్ హౌస్ స్పందించింది. 'ఉత్తర కొరియా సైనికులు ఉక్రెయిన్ దళాలకు లొంగిపోకుండా తమ ప్రాణాలను తీసుకుంటున్నట్లు మాకు నివేదికలు అందాయి. వారి కుటుంబాలపై ప్రతీకారం తీర్చుకుంటారనే భయంతో కావొచ్చు' అని అమెరికా జాతీయ భద్రతా అధికార ప్రతినిధి జాన్ కిర్బీ వెల్లడించారు. 2022 ప్రారంభం నుంచి రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం నడుస్తోంది. ముగింపుఛాయలు ఎక్కడా కనిపించడం లేదు. ఉక్రెయిన్ చొరబాటును అరికట్టేందుకు ప్రయత్నిస్తోన్న రష్యా సరిహద్దు ప్రాంతమైన కుర్స్క్‌లో భారీస్థాయిలో సైన్యాన్ని మోహరించింది. ఇందులోభాగంగా మూడు గ్రామాల్లో దాదాపు 10వేల మంది కిమ్ సైనికులు పోరాడుతున్నారు.

సర్కారు లాంఛనాలతో..



సంస్కరణల యోధుడికి అంతిమ సంస్కారం

కొనసాగింది. ఈ సమయంలో రాహుల్.. మన్మోహన్ కుటుంబం వెన్నంటే ఉన్నారు.92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. అంతకుముందు మన్మోహన్ సింగ్ మృతికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని సతీమణి గురుశరణ్ సింగ్, కుటుంబసభ్యులకు బైడెన్ దంపతులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈమేరకు వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది.

మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల విషయంలో వివాదం

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అంత్యక్రియలు ఢిల్లిలోని నిగమ్ బోధ్‌లో జరిగాయి. ఆయన స్మారకం కోసం ప్రత్యేకంగా స్థలం కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ కేంద్రప్రభుత్వానికి లేఖ సైతం రాసింది. దీనిపై కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య రాజకీయ విమర్శలు కొనసాగుతున్నాయి. కేంద్రం మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల విషయంలో సంప్రదాయాలను పాటించడం లేదని కాంగ్రెస్ పేర్కొంది. ఇదే సమయంలో గతంలో కాంగ్రెస్ ఎలాంటి సంప్రదాయాలు పాటించిందో తెలుసుకోవాలని బీజేపీ నేతలు కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలో ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌లో అంత్యక్రియలు జరగని మాజీ ప్రధానుల అంశం తెరపైకి వచ్చింది. దేశ రాజకీయాల్లో ఓ ప్రధాని అంత్యక్రియల విషయం వార్తల్లో నిలవడం ఇదే తొలిసారి కాదు. గతంలో ముగ్గురు ప్రధానుల అంత్యక్రియలు దేశం బయటే జరిగాయి. ఢిల్లీలో అంత్యక్రియలు జరగని ముగ్గురు ప్రధానుల్లో తెలుగువాడు పివి నరసింహారావు కూడా ఉన్నారు. ఆయనపట్ల అప్పట్లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా దారుణంగా వ్యవహరించింది. భారతదేశానికి 1991 నుండి 1996 వరకు భారత ప్రధానిగా పనిచేసిన పీవీ నరసింహారావు 2004 డిసెంబర్ 23న తుదిశ్వాస విడిచారు. ఆ సమయంలో ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ ఉన్నారు. పీవీ నరసింహారావు అంత్యక్రియలు ఢిల్లిలోనే నిర్వహించాలని ఆయన కుటుంబ సభ్యులు తొలుత భావించారు. కానీ, కాంగ్రెస్‌లోని కొందరు సీనియర్ నేతలు పీవీ అంతిమ సంస్కారాలు హస్తినలో కాకుండా హైదరాబాద్‌లో నిర్వహించేలా అధిష్ఠానంపై ఒత్తిడి తీసుకువచ్చారు. ఈ అంశంపై ఢిల్లీలో ఎన్నో చర్చలు జరిగాయి. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ సైతం పీవీ అంత్యక్రియలు ఢిల్లీలో నిర్వహించేందుకు సానుకూలంగా ఉన్నప్పటికీ పార్టీలో సీనియర్ల నుంచి వచ్చిన ఒత్తిడితో ఏమి చేయలేకపోయారని అప్పట్లో మన్మోహన్ సింగ్ మీడియా సలహాదారుగా ఉన్న సంజయ్ బారు గతంలో చెప్పిన విషయం తెలిసిందే. చివరకు పీవీ అంత్యక్రియలు హైదరాబాద్‌లో నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలో ఢిల్లీలో పీవీ నరసింహరావు స్మారకం నిర్మించాలనే చర్చ జరిగినప్పటికీ నిర్మాణం కాలేదు. తెలంగాణాకు చెందిన పీవీ నరసింహరావు దేశ ప్రధానిగా సేవలు అందించినప్పటికీ ఆయన అంత్యక్రియలు ఢిల్లీలో జరగలేదు.1989 నుంచి 1990 వరకు భారత ప్రధానిగా పనిచేసిన వీపీ సింగ్ 2008లో

ఢిల్లీలో మరణించారు. ఢిల్లీలో ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తారనే చర్చ జరిగింది. చివరికి ఆయనను అలహాబాద్‌కు తీసుకెళ్లారు. ఆ సమయంలో కుటుంబ సభ్యుల కోరిక మేరకు అంత్యక్రియలు ప్రయాగ్‌రాజ్‌లోని సంగం ఒడ్డున నిర్వహించారు. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించగా.. ప్రభుత్వ ప్రతినిధిగా అప్పటి కేంద్రమంత్రి సుభోద్కాంత్ సహాయ్ సింగ్ వీపీ సింగ్ అంత్యక్రియలు హాజరయ్యారు. ఆ తర్వాత స్మారక చిహ్నం ఢిల్లీలో నిర్మించాలనే ప్రయత్నం చేసినా నిర్మాణం జరగలేదు. 1977 నుండి 1979 వరకు ప్రధానమంత్రిగా పనిచేసిన మొరార్జీ దేశాయ్ 1995లో ముంబైలోని జస్లోక్ ఆసుపత్రిలో కన్నుమూశారు. మొరార్జీ కుటుంబ సభ్యుల కోరిక మేరకు సబర్మతి ఒడ్డున ఆయన అంత్యక్రియలు జరిగాయి. మొరార్జీ అంత్యక్రియలకు అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు హాజరయ్యారు. అంత్యక్రియల అనంతరం మొరార్జీ చితాభస్మాన్ని ఢిల్లీకి తరలించారు. మాజీ ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, చంద్రశేఖర్, చౌదరి చరణ్ సింగ్, రాజీవ్ గాంధీ, ఐకే గుజ్రాల్, అటల్ బిహారీ వాజ్‌పేయి అంత్యక్రియలు ఢిల్లీలోనే జరిగాయి. వీరిలో నెహ్రూ, శాస్త్రి, ఇందిరాగాంధీ, చౌదరి చరణ్, చంద్రశేఖర్, రాజీవ్ గాంధీ, అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారకాలకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించారు. ఈ ప్రధానులతో పాటు సంజయ్ గాంధీ అంత్యక్రియలు రాజ్‌ఘాట్‌లో నిర్వహించారు.

మన్మోహన్ అంత్యక్రియల్లో నిర్లక్ష్యం

ప్రత్యేక స్థలం కేటాయించకపోవడం దారుణం.. రాహుల్

న్యూఢిల్లీ,డిసెంబర్28(జనంసాక్షి): మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను శనివారం ఢిల్లీ నిగమ్‌బోధ్ ఘాట్ వద్ద నిర్వహించడం వివాదానికి దారి తీసింది. మాజీ ప్రధానిని, సిక్కు సమాజాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం 'పూర్తిగా అవమానించింది' అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇతర నేతలకు ప్రత్యేక అంత్యక్రియల ప్రదేశాలు కేటాయించిన సందర్భాలను రాహుల్ ఉటంకించారు.అయితే కాంగ్రెస్ రాజకీయాలకు పాల్పడుతోందని బిజెపి ఆరోపించింది. మన్మోహన్ సింగ్‌ను 'ఎన్నడూ గౌరవించని' కాంగ్రెస్ 'ఆయన మరణం తరువాత రాజకీయాలకు పాల్పడడం శోచనీయం' అని బిజెపి సీనియర్ నేత సుధాంశు త్రివేది అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి, పివి నరసింహారావు సహా గాంధీయేతర నేతలకు కాంగ్రెస్ ఎన్నడూ సముచిత గౌరవం ఇవ్వలేదని త్రివేది ఆరోపించారు. సింగ్ స్మారకచిహ్నానికి ప్రభుత్వం స్థలం కేటాయిస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు, సింగ్ కుటుంబానికి కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే వర్తమానం పంపినట్లు హోమ్ మంత్రిత్వశాఖ శుక్రవారం రాత్రి పొద్దుపోయిన తరువాత ఒక ప్రకటన జారీ చేయడం ద్వారా కాంగ్రెస్ ఆరోపణను ఖండించిన తరువాత,సింగ్ అంత్యక్రియలు జరిగిన కొన్ని గంటల తరువాత రాహుల్ ఆ వ్యాఖ్యలు చేశారు. ఖర్గే శుక్రవారం ఉదయం సింగ్ కుటుంబాన్ని సంప్రదించిన పిమ్మట స్మారకచిహ్నం ఏర్పాటయ్యే చోట అంత్యక్రియలు నిర్వహించవలసిందని ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. అయితే, ఆ డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకరించలేదు. దీనితో 'దేశ తొలి సిక్కు ప్రధాని'ని అధికార బిజెపి అవమానించిందని కాంగ్రెస్ ఆరోపించింది. సింగ్‌ను 'భారత మాత్ర గొప్ప పుత్రుడు, సిక్కు సమాజం నుంచి తొలి ప్రధాని' అని రాహుల్ అభివర్ణిస్తూ, శనివారం నిగమ్‌బోధ్ ఘాట్‌లో అంత్యక్రియలు నిర్వహించడం ద్వారా ప్రస్తుత ప్రభుత్వం ఆయనను పూర్తిగా అవమానించింది' అని ఆరోపించారు. 'ఇప్పటి వరకు మాజీ ప్రధానులు అందరినీ గౌరవిస్తూ, ప్రతి ఒక్కరూ ఏమాత్రం అసౌకర్యం లేకుండా అంతిమ దర్శనం చేసుకుని, శ్రద్ధాంజలి ఘటించేందుకు వీలుగా అధీకృత శ్మశాన వాటికల్లో వారి అంత్యక్రియలు నిర్వహించడమైంది' అని ఆయన తెలిపారు. సింగ్ అత్యధిక గౌరవానికి, స్మారక చిహ్నానికి అర్హుడని రాహుల్ పేర్కొన్నారు. 'దేశ మహోన్నత పుత్రునికి, ఆయనకు గర్వకారణమైన సమాజానికి ప్రభుత్వం మన్నన చూపి ఉండవలసింది అని రాహుల్ అన్నారు. ప్రధానిగా సింగ్ హయాంలో భారత్ ఆర్థిక అగ్ర రాజ్యం అయిందని, ఆయన విధానాలకు ఇప్పటికీ దేశంలోని నిరుపేదలు, వెనుకబడిన తరగతుల మద్దతు లభిస్తోందని రాహుల్ గుర్తు చేశారు. కాగా, కాంగ్రెస్ లోక్‌సభ విప్ మాణిక్కం ఠాగూర్ 2016లో మాజీ ప్రధాని ఎబి వాజ్‌పేయి అంత్యక్రియల ఫుటేజ్‌ను పంచుకుంటూ, 'ఆ విధంగా ప్రవర్తించడం ఎంతో బాధిస్తోంది' అని అన్నారు. ప్రజల ఒత్తిడితోనే బిజెపి ప్రభుత్వం భవిష్యత్తులో ఒక స్మారకచిహ్నం నిర్మించాలనే ఆలోచన ఉన్నట్లు ప్రకటించిందని రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ ఆరోపించారు.

సీఎం రేవంత్‌పై అంబటి మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు

సెటైర్లు వేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ పోస్ట్‌కు నితీశ్ వీడియోని కూడా షేర్ చేశారు. కాగా, సంధ్యా థియేటర్ ఘటన, అల్లు అర్జున్ అరెస్టు నేపథ్యంలో రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లో టాలీవుడ్ ప్రముఖులు సీఎం రేవంత్ రెడ్డిన కలిసిన విషయం తెలిసిందే. ఆ సందర్భంగా కూడా అంబటి ఓ ఆసక్తికర ట్వీట్ పెట్టారు. 'పూర్తి పరిష్కారానికి 'సోఫా' చేరాల్సిందే..!' అంటూ ఆయన పెట్టిన పోస్టు సంచలనం రేపింది. ఎందుకంటే.. పుష్ప-2 మూవీలో 'సోఫా' సీన్లు ఉంటాయన్న విషయం తెలిసిందే. తనకు వ్యతిరేకంగా ఉన్న వాళ్లను కొనేందుకు, అనుకూలంగా పనిచేసేవాళ్లకు పుష్పరాజ్ 'సోఫా' పంపిస్తుంటారు. అందులో పెద్ద మొత్తంలో డబ్బు ఉంచి లంచంగా ఇస్తుంటారు. ఇదే అంశాన్ని అంబటి రాంబాబు ప్రస్తావిస్తూ.. 'సోఫా' పంపితేనే సినీ ఇండస్ట్రీ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందంటూ వ్యాఖ్యానించారు. ఈ ట్వీట్ చూసిన నెటిజన్లు రకరకాలుగా స్పందించారు. 'పుష్ప వివాదానికి.. పుష్పరాజ్ తరహాలోనే పరిష్కారమా..?' అంటూ కామెంట్ల వర్షం కురిపించారు. ఇప్పుడు మరోసారి అదే తరహా ట్వీట్ పెట్టడం చర్చనీయాంశంగా మారింది.

తాలిబన్ల ప్రతీకారదాడులు

ఎలాంటి స్పందన రాలేదు. కాగా.. అఫ్గాన్‌ను తాలిబన్‌లు ఆక్రమించుకున్న తర్వాత సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల తమ దేశంలో జరిగిన పలు ఉగ్రదాడులకు తాలిబన్లే కారణమని పాకిస్థాన్ ఆరోపిస్తోంది. ఈ ఆరోపణలను తాలిబన్ వర్గాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఈ ఏడాది మార్చిలో అఫ్గాన్‌పై దాడులు చేసిన పాక్.. ఇటీవల మరోసారి వైమానిక దాడులకు పాల్పడింది.ఈ దాడుల్లో ఇప్పటివరకు 46 మంది ప్రాణాలు కోల్పోగా పలువురి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల్లో చిన్నారులు, మహిళలు కూడా ఉన్నట్లు తాలిబన్ ప్రభుత్వం వెల్లడించింది. ఈ దాడులపై పాక్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన రాలేదు. తమ దేశంపై దాడులకు పాల్పడిన వారిపై ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరిన అఫ్గానిస్థాన్ తాజాగా దాడులకు దిగింది.

బొకేల బదులు.. పుస్తకాలు ఇవ్వండి

అందుబాటులోకి వచ్చాయి. పుస్తకాలను నమిలి మింగేయాలనేంత క్షుణ్ణంగా చదవాలి. హైదరాబాద్ బుక్ ఫెయిర్ సంప్రదాయబద్ధంగా పుస్తకాల్ని ప్రమోట్ చేస్తోంది. మానవ నాగరికత వర్ధిల్లినంతకాలం పుస్తకాలు ఉంటాయి. ఈ-బుక్స్ కంటే పుస్తకాల్లోనే మజా ఉంటుంది. రచయితతో డైరెక్ట్‌గా మాట్లాడుతున్నట్టు ఉంటుంది. విశ్వం గురించి తెలియాలంటే పుస్తకాలు చదవాల్సిందే. ఈ-పుస్తకాలు చదివితే ఆ ఫీల్ ఉండదని పలువురు చెబుతున్న మాట. పెద్దలు అందరూ యువతను పుస్తకాల వైపు ప్రోత్సహించాలి' అని గవర్నర్ సూచించారు.

సంక్రాంతి నుంచి రైతు భరోసా

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సాగు చేసిన భూములను వ్యవసాయ విస్తీర్ణాధికారుల ద్వారా ఎప్పటికప్పుడు రైతు వారి నమోదు చేయడం జరుగుతుందని, దానితో పాటు పథకం అమలులో ఖచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటాలో గ్రామాల వారీ సర్వే నెంబర్ల వారీగా సాగులో ఉన్న భూముల విస్తీర్ణం, సాగును అనువు గాని విస్తీర్ణంతో పాటు ప్రస్తుతం ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగైందీ వంటి వివరాలను రైతుభరోసా పథకం అమలుతో పాటు, భవిష్యత్తులో చేపట్టనున్న పంటల భీమా అమలుకు, అలాగే పంటల ఆరోగ్య స్థితి, పంటల ఎదుగుదల, చీడపీడలను ఆరంభములోనే గుర్తించడం, వరదలు, తుఫానుల వల్ల జరిగే పంటనష్టాన్ని అంచనా వేయడంలో నూతన సాంకేతికను అందిపుచ్చు

కోవడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలిపారు. ఈ సందర్భముగా ఈ సమావేశానికి హాజరైన వివిధ కంపెనీల ప్రతినిధుల వారు ఆ దిశగా ఇంతకు ముందు చేపట్టిన ప్రాజెక్ట్ వివరాలతో పాటు, శాంపిల్‌గా వారు చేసిన రెండు మండలాల వివరాలను పంటల వారీగా గ్రామాల వారీగా ఈ రోజు వరకు సాగైన వివరాలను, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రి సమక్షంలో ప్రదర్శించారు. సాగుకు అనువు గాని ప్రాంతాలను డిజిటల్ మ్యాప్స్ ద్వారా చూపించారు. పంటలలో తలెత్తే చీడపీడలను ఆరంభంలో గుర్తించేలా ఆయా కంపెనీలు ఏఐ పరిజ్ఞానంలో తయారు చేసిన మోడల్స్ ను వివరించారు. అనంతరం మంత్రి వారిని పూర్తి వివరాలలో సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ వీటన్నిటిని పరిశీలించి మంత్రి వర్గ ఉపసంఘం నిర్ణయం మేరకు క్యాబినెట్ ఆమోదానికి పంపించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు పాటు వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆక్రమణలన్నీ రికార్డు చేస్తున్నాం

మీడియాతో మాట్లాడారు. 2050 కిలోమీటర్ల పరిధి.. తెలంగాణలో 33 శాతం హైడ్రా పరిధిలోకి వస్తుందని స్పష్టం చేశారు. హైడ్రా ఇప్పటికే 200 ఎకరాల భూమిని కాపాడిందని గుర్తుచేశారు. ఇప్పటివరకు 8 చెరువులు, 12 పార్కులను కాపాడామని అన్నారు. ఈ÷ఒ, బఫర్ జోన్‌లపై ప్రజల్లో అవగాహన పెరిగిందని రంగనాథ్ పేర్కొన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగా 1025 చెరువుల హద్దులను ఏర్పాటు చేస్తున్నామని రంగనాథ్ చెప్పారు. హైదరాబాద్‌లో హైడ్రా సమాచారం చేరవేయడం కోసం ఓ ఈఓ రేడియో ప్రారంభిస్తామని తెలిపారు. జూలై 19వ తేదీకు ముందు తర్వాత అక్రమ కట్టడాలను శాటిలైట్ ఇమేజ్ ద్వారా గుర్తిస్తున్నామని అన్నారు. అక్రమ నిర్మాణాలు కూల్చివేయడమే హైడ్రా పని కాదని.. 12 చెరువులను పునరుద్ధరణ చేస్తున్నామని చెప్పారు.డీఆర్ఎఫ్‌లో 72 టీమ్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. క్షఖీఖీ వరకు డీఆర్ఎఫ్ పని చేస్తుందన్నారు. కొంత మంది హైడ్రాపై అసత్య ప్రచారం చేస్తున్నారు.. దానిని ఖండిస్తున్నామని రంగనాథ్ అన్నారు.'హైడ్రా ఏర్పడి దాదాపు 5 నెలలు దాటింది. ఐదు నెలల అనుభవాలు, వచ్చే ఏడాది రూట్ మ్యాప్ సిద్ధం చేశాం. హెచ్ఎండిఎ వరకు హైడ్రా పరిధి ఉంది. జీహెచ్ఎంసీ చట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అధికారులను కేటాయించింది. 200 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించాం. 12 చెరువులు, 8 పార్కులను అన్యాక్రాంతం కాకుండా హైడ్రా కాపాడింది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌పై ప్రజల్లో అవగాహన పెరిగింది.1095 చెరువుల్లో వచ్

పెరిగిన క్రైం రేట్

- మహిళలపై అఘాయిత్యాలు
- రోడ్డు ప్రమాదాల్లో 348 మంది దుర్మరణం
- ఈ ఏడాది మొత్తం 7563 కేసులు నమోదు
- 32 శాతం పెరిగిన తీవ్రమైన కేసులు
- దోపిడీలు, దొంగతనాల కేసులూ అంతే
- చోరీ సొత్తులో 49శాతమే రికవరీ
- అంతుచిక్కని అదృశ్యమైన 132
- 8676 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో రూ. 1.13 కోట్ల జరిమానాలు

సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 28 (జనంసాక్షి) : జిల్లాలో భారీగా నేరాలు పెరిగాయి. దోపిడీలు, దొంగతనాలు, కిడ్నాప్, దాడులు ఇలా అన్ని రకాల నేరాలు పెరుగుతూ వెళ్లాయి. గతేడాది కంటే ఈయేడు నేరాల సంఖ్య పెరుగుతూ వెళ్లింది.. ఒంటరిగా నడుచుకుంటూ వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. అనైతికత, ఆధునిక పోకడలు, పాశ్చాత్య ధోరణులు జిల్లాలో నేరాల సంఖ్యను పెంచేస్తున్నాయి. క్షణికావేశాలు హత్యలకు పురిగొల్పుతున్నాయి. కొరవడిన పోలీసు నియంత్రణతో రహదారి ప్రమాదాలు పెరిగి అర్ధాంతరపు చావులతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. మోసాలు, మహిళలపై అకృత్యాలు, పట్టపగలే దొంగతనాలు పెచ్చుమీరుతున్నాయి. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఈ సంవత్సరం క్రైమ్ రేట్ పెరిగింది.

ఈ ఏడాది క్రైం రేటు అమాంతం పెరిగిపోవడంతో పోలీస్ యంత్రాంగం పరేషాన్ అయ్యింది. అన్ని విభాగాల్లో కేసులు భారీగా పెరిగాయి. వ్యక్తుల అదృశ్యం మొదలుకుని తీవ్రమైన నేరాలు, రోపిడీ, దొంగతనాలు, మహిళల కిడ్నాప్, మానభంగాలు కేసులు పెరిగిపోవడం పోలీసు యంత్రాంగాన్ని ఆందోళనకు గురిచేసింది. రోడ్డు ప్రమాదాల్లో ఏడాదిలో మొత్తం 348 మంది దుర్మరణం చెందడం, అదృశ్యం అయిన వారిలో ఇంకా 132 మంది ఆచూకీ లభించకపోవడం వంటి కేసులు పోలీసు శాఖ పనితీరును విమర్శలకు గురిచేస్తున్నాయి. శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నివారణకు పోలీసు శాఖ శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నదని జిల్లా ఎస్పీ రూపేష్ వెల్లడించారు.

అలవోకగా హత్యలు

గతంలో కక్షలు, కార్పణ్యాలు హత్యలకు దారితీసేవి. కానీ ఇప్పుడు పెద్ద కారణం లేకపోయినా హత్యలు అలవోకగా మారాయి. కుటుంబ తగాదాలు, వేధింపులు, మోసం చేశారనే అభియోగాలతో క్షణికావేశంలో ప్రాణాలు తీస్తున్న కేసులే అధికం. పట్టణాల్లో ఉండే హత్యా సంస్కృతి పల్లెలకూ వ్యాపించడం ఆందోళన కలిగించే అంశమైతే యాసిడ్ దాడులు వంటి కొత్త పోకడలతో మహిళలకు భద్రత కరవైంది. 2022-41,2023-53,2024-55 హత్యలు కాగా, అత్యాచారాలు 2022-77శాంతం, 2023-100 శాంతం,2024-131శాంతం నమోదు అయ్యాయి.

భయానకం ఈ ఏడాది

ఇల్లు, రోడ్డు, ప్రజారవాణా, కార్యాలయం, పర్యటక ప్రదేశం ఎక్కడైనా సరే...! స్త్రీలకు భద్రత లేదనడానికి ఉదాహరణలెన్నో. చట్టాలంటే భయం లేకపోవడం, సులువుగా తప్పించుకోగలమన్న ధైర్యమే... మహిళలపై దాడులకు కారణం అంటారు స్త్రీ హక్కుల ఉద్యమకర్తలు. మార్చిలో భారత యాత్ర చేయడానికి వచ్చిన స్పానిష్ పర్యటకురాలిపై భర్త ఎదురుగానే సామూహికంగా లైంగిక దాడి చేశారు కొందరు దుండగులు. ఈ ఉదంతం దేశవ్యాప్తంగానే కాదు... ప్రపంచ స్థాయిలో మహిళా భద్రతపై చర్చ జరిగేలా చేసింది. మహిళలు తమ పని ప్రదేశాల్లోనూ సురక్షితంగా లేరనే సత్యాన్నీ ఎత్తి చూపింది. ఇలా దేశంలో ఏ మూల చూసినా మహిళలపై దారుణాలు సాగుతూనే ఉన్నాయి.

ఫ్యాషన్‌గా మారిన చోరీలు

నేడు దొంగతనాలు ఫ్యాషనుగా మారాయి. ఒకప్పుడు దోపిడీలు, దొంగతనాలు చేసే వారి వివరాలు పోలీసు రికార్డుల్లో ఉండేవి. వారి కదలికలపై నిఘా ఉండేది. నేడు పరిస్థితి మారింది. విలాసాల కోసం చోరీలు చేసే సంస్కృతి పెరగ డంతో దొంగ ఎవరో.. దొర ఎవరో తెలియని పరి స్థితిలో పట్టపగలే నేరాలు చోటు చేసుకుంటున్నాయి. వీటిలో ముఖ్యంగా విద్యార్థులు సైతం ఉండటం మారిన ముఖచిత్రానికి అద్దం పడుతోంది. ఈ ఏడాది సాధారణ దొంగతనాలు 52 శాతం, గొలుసు దొంగతనాలు 40 శాతం, రాత్రి దొంగతనాలు 16 శాంతం పెరిగాయి.

పరిష్కారమే లేదా?

స్త్రీల రక్షణ కోసం నిర్భయ, మానవ అక్రమరవాణా నిరోధక, వరకట్న నిషేధ, సతీ కమీషన్, గృహహింస నిరోధక చట్టాల వంటివెన్నో అమలులో ఉన్నా.. ఆడవారిపై జరుగుతోన్న హింసకు అడ్డుపడటం లేదు. అందుబాటులో ఉన్న పోర్న్ వీడియోలు, మద్యం, మత్తుపదార్థాల అలవాటు.. వ్యక్తులను విచక్షణ కోల్పోయేలా చేయిస్తున్నాయంటారు మానసిక నిపుణులు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు, బలమైన చట్టాలు వచ్చినప్పుడు సత్వర న్యాయం జరుగుతుందంటారు బాధితులు. అంతేకాదు, ఆడవాళ్లని లైంగిక వస్తువుగా చూసే దృష్టికోణం మారాలంటే మాత్రం ఇంటి నుంచే వారి పెంపకంలో మార్పు రావాలి. ఆ దిశగా ప్రతి తల్లీ కృషి చేయాలి. అప్పుడే అమ్మాయిలు సురక్షితంగా ఉండగలరు.

పద్మశాలి సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గుండు గణేష్ నియామకం

హైదరాబాద్, డిసెంబర్ 28 (జనంసాక్షి) : పద్మశాలి సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా హైదరాబాదులోని కుందన్‌బాగ్‌కు చెందిన గుండు గణేష్ నియమితులయ్యారు. ఈ మేరకు పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమరతపు మురళి, ఎమ్మెల్సీ ఎల్. రమణ, రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఇరావత్రి అనిల్, పద్మశాలి సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు అంబరి శ్రీనివాస్ సమక్షంలో పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి శనివారం గుండు గణేష్ కు నియామక పత్రాన్ని అందజేశారు. గుండు గణేష్ స్వస్థలం యాదాద్రి జిల్లా రామన్నపేట మండలం సిరిపురం గ్రామం. వృత్తి రీత్యా గత కొన్ని సంవత్సరాలుగా గుండు గణేష్ హైదరాబాద్ లో నివాసం ఉంటున్నారు.

ఆత్మహత్యకు యత్నించిన మహిళ

- కాపాడిన ఏటూరు నాగారం పోలీసులు

ఏటూరునాగారం, డిసెంబర్ 28 (జనంసాక్షి) : ఆత్మహత్యకు యత్నించిన మహిళను ఏటూరు నాగారం పోలీసులు కాపాడారు. ఏటూరు నాగారం మండల కేంద్రంలోని బెస్త వాడకు చెందిన మహిళ ఇంద్రారపు సమ్మక్క(43) ఎంఏ సోషియాలజీ చదువుకున్నది. భర్త తిరుమలరావు. గత రెండు సంవత్సరాల క్రితం క్యాన్సర్ తో బాధపడుతూ భర్త చనిపోవడంతో తల్లి గారి స్వగ్రామం మద్దెడు నుండి అత్తవారింటికి ఏటుర్ నాగారం రావడంతో ఆస్తి పంపకాల గొడవతో అత్త ఇబ్బందులకు గురిచేస్తూ లేనిపోని సూటిపోటి మాటలు అనడంతో మనస్తాపం చెందింది. జీవితం మీద విరక్తి చెంది చనిపోదామని నిర్ణయించుకొని ముళ్లకట్ట బ్రిడ్జి మీదనుండి దూకి ఆత్మహత్యకు యత్నించింది. సమాచారం మేరకు స్థానిక ఎస్సై తాజుద్దీన్ సదురు మహిళను కాపాడి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు పూర్తి వివరాలు సేకరించారు. వారి కుటుంబ సభ్యులను పిలిపించి వారి ఇరువురికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఏదైనా సమస్యలు తలెత్తితే ఆత్మహత్యాయత్నం కు పాల్పడడం పిరికి చర్య, సమస్యను నేరుగా పెద్దలకు గాని, స్థానిక పోలీస్ స్టేషన్ సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవడం ఉత్తమమని చనిపోవడం మార్గం కాదని అన్నారు. అత్తారింట్లో ఎలాంటి వేధింపులకు గురిచేసిన ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా పోలీస్ స్టేషన్ సంప్రదించి ఫిర్యాదు చేసినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సదా మీ సేవలో పోలీసు వారు ఎల్లవేళలా ప్రజా రక్షనే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు.

పొలం బాట పట్టిన విద్యార్థులు

నడికూడ, డిసెంబర్ 28 (జనం సాక్షి): నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నో బ్యాగ్ డే సందర్భంగా క్షేత్ర పర్యటనలో భాగంగా పొలం బాట పట్టారు. వరి నాటు వేస్తున్న పొలంలోకి వెళ్లి విద్యార్థులు నాటు వేసే విధానాన్ని పరిశీలించారు. నారు వేసే విధానం రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతు విద్యార్థులతో మాట్లాడుతూ దేశానికి వెన్నుముక రైతన్న అంటారు పిల్లలు. కానీ మా కష్టం చూస్తే మీరు తట్టుకోలేరు కుటుంబమంతా పొద్దస్తమానం కష్టపడితే పంట చేతికి వచ్చేది నమ్మకం ఉండదు. దుక్కి దున్నింది మొదలు అన్ని పనులు వాతావరణం మీద ఆధారపడి పని చేయాల్సిందే. ప్రభుత్వ సహాయం అందిన అది మాకు సరిపోదు. ఎందుకంటే పెట్టుబడి పెరిగింది ఎరువులు, మందుల రేట్లు పెరిగాయి. మా ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ప్రాణాంతకమైన మందులను చేనుకు వాడుతున్నాం అయినా ఏదో ఒక చీడ మా పంటను నాశనం చేస్తూనే ఉంటుంది. పంట చేతికి వచ్చే సమయానికి కాలం అనుకూలించక వర్షం పడితే మా పంట అంతా నీటిపాలే. మాకు కన్నీల్లే మిగులుతాయి. పండించిన పంటకు తగిన రేటు కూడా మార్కెట్లో దొరకదు ప్రతి కాడ మమ్మల్ని మోసం చేసే వాళ్లే ఎక్కువ మా పంటకు మేము రేటు నిర్ణయించుకునే పరిస్థితి లేదు. అందుకే ఇలాంటి పరిస్థితి బిడ్డలకు రావద్దు అని మా పిల్లల్ని వ్యవసాయ పనులకు రానివ్వడం లేదు. మీరు మంచిగా చదువుకోండి ఎదగండి ఉన్నత ఉద్యోగాలు సంపాదించండి అమ్మ నాయనను మంచిగా చూసుకోండి ఎంత నష్టం వచ్చిన ఎంతో కష్టం ఉన్న ఇంకా మీరు వ్యవసాయం ఎందుకు చేస్తున్నారని మీ పని మనసులకు అనిపించొచ్చు కానీ మేము పండించిన పంట ద్వారా నలుగురి పొట్ట నిండుతుంది అనే తృప్తి మాకుంది అదే కాకుండా ఈ పనిని విడిచిపెట్టి వేరే పని చేయలేము భూమిని నమ్ముకున్న వాళ్ళం భూమి బ్రతికిస్తుందని ఆశగా ముందుకు వెళుతున్నాం. అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచు రాజకుమార్, చర్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మీ, నందిపాటి సంధ్య పాల్గొన్నారు.

చోరీ కేసును చేదించిన పోలీసులు

- నిందితుడు అరెస్టు రిమాండ్

పాలకుర్తి, డిసెంబర్ 28(జనంసాక్షి) : నియోజకవర్గ కేంద్రమైన పాలకుర్తిలో పది రోజుల క్రితం జరిగిన చోరీ కేసును స్థానిక పోలీసులు ఛేదించారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాం డ్ కు తరలించారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్టేషన్లో జనగామ డీసీపీ రాజ మహేంద్రనాయక్ వివరాలు వెల్లగించారు. ఈ సందర్భంగా డీసీపీ రాజమహేంద్ర నాయక్ తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రంలోని ఈ నెల 18న రాత్రి చారగొండ్ల మల్లయ్య కాలనీలో నివాసం ఉండే భోధ లలిత ఇంట్లో చోరీ జరిగింది. బాదితు రాలి ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లోకి చొరబడి గుర్తు తెలియని వ్యక్తి బంగారం, వెండి నగలు, నగదును అవహరించారు. ఈ ఘటనపై బాదితురాలు భోద లలిత పిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన కరణం సాయినమార్ ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసులు ప్రాదమిక విచారణలో నిర్ధారించారు. శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని పోలీసులు వెట్రోలింగ్ చేస్తుండగా నిందితుడు కనిపించగా అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు నేరం ఒప్పుకోగా అతని నుంచి 13 తులాల బంగారు, 10 తులాల వెండి. 40 తులాల వెండి రూ.4.60 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. పలు చోరీ కేసుల్లో నిందితుడిపై గతంలో లింగాల ఘనపూరం, రాయపర్తి, జవహార్ నగర్, ఘట్కేసర్, మేడిపల్లి, కీసర పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు కాగా, 8 నెలలు జైలు జీవితం గడిపాడు. ఏసీపీ అంబటి నర్సయ్య, ఆధ్వర్యంలో విచారణ చేపట్టిన పోలీసులు నిందితుడుని సకాలంలో గుర్తించి అపహరణకు గురైన నగలు, నగదు, స్వాధీనం చేసుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించారు. ఈ కేసును చేదించ డంలో కీలకంగా వ్యవహరించిన ఏసీపీ అంబటి నరసయ్య, సీఐ మహేందర్ రెడ్డి, పాలకుర్తి ఎస్సై పవన్ కుమార్, లతో పాటు పోలీస్ సిబ్బందిని డిసిపి రాజమహేంద్ర నాయక్ అభినందించారు.

తప్పుడు పత్రాలు సృష్టించి ఎకరం భూమిని కాజేసిన ఘటనలో నలుగురిపై కేసు

- ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన కొత్తపల్లిఎస్సై సాంబమూర్తి

హైదరాబాద్, డిసెంబర్ 28 (జనంసాక్షి) : నాంపల్లి, అఫ్రూరాకి చెందిన షేక్ హసన్, తండ్రి:షేక్ అహ్మద్, 1992 లో కరీంనగర్ జిల్లా రేకుర్తి రెవెన్యూ శివారు సర్వే నెం.74 లో పూర్తి విస్తీర్ణం 1.01 ఎకరాలు అబ్దల్లా బిన్ ముసల్లం, తండ్రి: ముసల్లం గారి వారసుల వద్ద నుండి భూమిని షేక్ హసన్ తల్లి షేక్ అలిమా పేరిట సెల్ డీడ్ నెం.727/1992 ద్వారా కొనుగులు చేసారు. అప్పటినుండి భూమి వారి స్వాధీనంలో వున్నదని, అందులో ఎటువంటి నిర్మాణాలు చేపట్టలేదని , ఇటీవల బాధితుడి తల్లి షేక్ అలీమ అనారోగ్య కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నందున , అట్టి భూమిని మ్యుటేషన్ చేయించుకుని , పట్టా పాస్ బుక్కులు తీసుకొని మా పేరిట మార్పిడి చేసుకుందామని ఆన్లైన్ సెంటర్ కి వెళ్లి ఈసీ తీయగా మా సర్వే నెం.74 లో కరీంనగర్ కమాన్ రోడ్ కి చెందిన షేక్. అబ్దుల్ అజిజ్ తన కుమారుడైన షేక్ అబ్దుల్లా రోషన్ పేరుపై ఎనిమిది డాక్యుమెంట్ల ద్వారా 2024 సం. లో గంగాధర సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఒకే రోజు తేదీ: 29-01-2024 రోజున రిజిస్టేషన్లు చేసినట్లు ఈసీ లో వచ్చింది. ఆ తర్వాత తెలుసుకొనగా షేక్ అబ్దుల్ అజిజ్ మా మొత్తం 1.01ఎకరాల భూమిని దురుద్దేశ్యంతో తప్పుడు పద్ధతిలో ఎనిమిది భాగాలుగా విభజించి మున్సిపల్ కార్యాలయం నుండి సెల్ఫ్ అస్సెస్మెంట్ లో ఎనిమిది దొంగ ఇంటి నెంబర్లు తీసుకొని, సదరు ఇంటి నెంటర్లకు పన్ను చెల్లించి అట్టి రసీదు ఆధారంతో మొఖా పై ఎలాంటి కట్టడాలు లేకున్నా, ఒక్కొక్క డాక్యుమెంట్ లో 100 గజాల స్థలంలో రేకుల షెడ్లు ఉన్నట్లు తప్పుడు ఫోటోలు చూయించి మా భూమిని కాజేయలనే దురుద్దేశ్యంతో సీహెచ్.రాంరెడ్డి, ఎస్.గణపతి 5/0 నారాయణ, తో కుమ్మక్కై వారిని డాక్యుమెంట్ల లో సాక్షులుగా పెట్టి తన కొడుకు పేరిట ఏడు గిఫ్ట్ డీడ్, ఒకటి సేల్ డీడ్ దస్తవేజులు చేయించాడని బాధితుడు కొత్తపల్లి పోలీస్ స్టేషన్ నందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు బాధితుడు తెలిపిన విషయం నిజమేనని తేలినందున నలుగురు నిందితులపై యూఎస్ 467, 468, 471, 420, 120-బీ ఆర్/డబ్ల్యూ 34 ఐపీసీ సెక్షన్ల ప్రకారం కేసు నమోదుకాగా, అందులో ప్రధాన నిందితుడైన కరీంనగర్ కమాన్ రోడ్ కి చెందిన షేక్. అబ్దుల్ అజిజ్(69), షేక్ అబ్దుల్లా ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచి, గౌరవ మేజిస్ట్రేట్ రిమాండ్ చేయగా కరీంనగర్ జైలుకు తరలించారు.

వణుకుతున్న ఉత్తరభారతం

- జమ్మూకశ్మీర్‌లో భారీగా హిమపాతం..
- రవాణా సర్వీసులకు అంతరాయం
- రహదారిపై నిలిచిపోయిన 2వేల వాహనాలు..

శ్రీనగర్-జమ్మూ జాతీయ రహదారి, మొఘల్ రోడ్డును మూసివేసినట్లు తెలిపారు. ప్రతికూల వాతావరణం కారణంగా శ్రీనగర్ విమానాశ్రయం నుంచి సర్వీసులు నిలిపివేశామన్నారు. రైల్వే ట్రాక్‌లపై భారీగా మంచు పేరుకుపోవడంతో బనిహాల్-బారాముల్లాల మధ్య పలు రైళ్లను రద్దు చేశామని పేర్కొన్నారు. విపరీతంగా కురుస్తున్న హిమపాతం వల్ల శ్రీనగర్-జమ్మూ జాతీయరహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడిరదని, దాదాపు 2,000 వాహనాలు నిలిచిపోయాయని అధికారులు తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సోషల్‌విరీడియా వేదికగా స్పందిస్తూ.. "నేను ఈరోజు జమ్మూ నుంచి శ్రీనగర్‌కి వెళ్లాను. బనిహాల్ నుంచి శ్రీనగర్ వరకు మంచు తెరిపివ్వకుండా కురుస్తూనే ఉంది. పరిస్థితులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఖాజిగుండ్ వద్ద దాదాపు 2,000 వాహనాలు మంచులో కూరుకుపోయాయి. ముందుగా భారీ వాహనాలను తరలించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు" అని పేర్కొన్నారు. ఈనేపథ్యంలో వాతావరణ పరిస్థితుల్లో విపరీతమైన మార్పు కారణంగా శ్రీనగర్‌కు వెళ్లే విమానాలను రద్దు చేసినట్లు ఇండిగో ఎయిర్‌లైన్స్ తెలిపింది. మరోవైపు కశ్మీర్ విశ్వవిద్యాలయం పరిధిలో శనివారం జరగాల్సిన అన్ని పరీక్షలను వాయిదా వేసినట్లు విద్యాశాఖాధికారులు పేర్కొన్నారు. శ్రీనగర్‌తో పాటు, గందర్‌బల్, అనంత్‌నాగ్, కుల్గాం, షోపియాన్, పుల్వామా జిల్లాల మైదానాల్లో కూడా ఈ సీజన్‌లో మొదటి హిమపాతం నమోద్కొంది. గుల్‌మార్గ్‌లోని ప్రసిద్ధ స్కీ రిసార్ట్, సోనామార్గ్, పహల్గామ్, గురేజ్, మొఘల్ రోడ్, బండిపోరా, బారాముల్లా, కుప్వారా జిల్లాల్లోని అనేక ప్రాంతాల్లో కూడా మంచు కురుస్తున్నట్లు అధికారులు తెలిపారు. కాగా హిమాచల్ ప్రదేశ్‌లోని మనాలిలో దట్టమైన మంచులో చిక్కుకున్న ఓ వాహనం అదుపుతప్పి లోయలోకి జారిపడిన దృశ్యాలు వైరల్‌గా మారాయి. స్థానిక ప్రజలు, పర్యటకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

కొత్తకొండ జాతరను దిగ్విజయంగా జరిపించాలి

ఏర్పాట్లను పర్యవేక్షించిన రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు

భీమదేవరపల్లి డిసెంబర్ 28(జనం సాక్షి) : భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో శనివారం దేవాదాయ ధర్మదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు వీరభద్ర స్వామి సమేత భద్రకాళి దేవి,ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కొత్తకొండ వీరభద్ర స్వామి జాతర ఏర్పాట్లు ను పర్యవేక్షించారు. తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి జ్ఞాపకార్థం ధాన్య మండప నిర్మాణాన్ని చూసి చాలా చక్కగా ఉందా అని కొనియాడారు. రీజినల్ జాయింట్ కమిషనర్ వెంట ఈవో కిషన్ రావు ఆలయ అర్చకులు సిబ్బంది ఉన్నారు.

రైలుకిందపడి యువకుడి ఆత్మహత్య

కడప, డిసెంబర్28 (జనంసాక్షి) : కడప జిల్లా ముద్దనూరులోని ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలోని రైలు పట్టాలపై శనివారం మూరబోయిన మనోజ్ కుమార్ (22) అనే యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై ఎర్రగుంట్ల రైల్వే ఎస్ఐ సునీల్ కుమార్ రెడ్డి స్పందించారు. కొండాపురం నుండి ఎర్రగుంట్ల వైపు వెళ్లే రైలు పట్టాలపై జయంతి ఎక్స్ ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. మృతుడు విశాఖపట్నంలో ప్రయివేటు ఉద్యోగం చేస్తున్నట్లు గుర్తించారు. ఇంట్లో గొడవ పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

తెలంగాణ నేతల సిఫార్సులకు నో

జరుగుతోన్న ప్రచారాన్ని ఆయన ఖండిరచారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను స్వీకరిస్తున్నట్లు వస్తున్న వార్తలు నిజం కాదని తెలిపారు. విరీడియాలో అలా ప్రచారం జరుగుతోందని.. కానీ తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖల స్వీకరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఈవో శ్యామల రావు వివరణ ఇచ్చారు. ప్రముఖ పుణ్యక్షేతం తిరుమలలో తెలంగాణ లీడర్ల సిఫారసు లేఖలు స్వీకరించకపోవడంపై రాష్ట్రానికి చెందిన ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ టీటీడీ తీరును బహిరంగంగానే తప్పుబట్టారు. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలు స్వీకరించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే తెలంగాణ లీడర్ల సిఫారసు లేఖలు స్వీకరించేందుకు టీటీడీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని.. వారంలో రెండు రోజులు సిఫారసు లేఖలపై దర్శనానికి అవకాశం కల్పించినట్లు విరీడియాలో పెద్ద ఎత్తున కథనాలు వెలువడ్డాయి. దీంతో అప్రమత్తమైన టీటీడీ ఈవో శ్యామల రావు.. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖల స్వీకరణపై క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ లీడర్ల లేఖలపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
29 డిసెంబర్ 2024

భూమిని కాపాడుకుందాం

భూమిని కాపాడుకుందాం. భూమిని పరిరక్షించుకుందాం. మొత్తం మానవజాతితో పాటు ప్రతీ జీవి భూమి మీదే జీవిస్తున్నాడు. అలాంటి భూమి ని మనిషి తన స్వార్థము కోసం సర్వ నాశనం చేస్తున్నాడు. విచ్చలవిడిగా అడవుల నరికివేత, పర్యావరణ వినాశనం వల్ల తుఫానులు, భూకంపాలు, వరదలు, కాలుష్యం, అంతా, అన్నీ అవాంతరాలు కూడా మనిషి కారణంగానే వస్తున్నాయి. భూమి మానవ శరీరం లాంటిది. శరీరంలోని ఏ అవయవానికి హాని కలిగినా మొత్తం శరీరంపై దాని ప్రభావం ఉంటుంది. చిటికెన వేలి బాధ ఆ వెలికే పరిమితం కాదు. జీవ వైవిధ్యం మానవ శరీరం అనుకుంటే అందులోని ఏ జాతి జీవులు నశించినా దాని ప్రభావం మానవజాతిపై పడక తప్పదు. ఈ నిజాన్ని పర్యావరణ శాస్త్రవేత్తలు గుర్తించినా ఎంతమాత్రం ఫలితం ఉండదు. ప్రపంచంలోని ప్రతి మనిషి గుర్తించాలి. అప్పుడే జీవ వైవిధ్యం మనుగడ సాగిస్తుంది.

ఈ విశ్వంలోని సకల ప్రాణులు ఒక జీవి మరొక జీవి పై ఆధారపడి ఉంది. అన్ని ప్రాణులకు ఆహారం లభించాలంటే జీవులన్నీ బతకాలి. వైవిధ్యం నిలవాలి. చిన్న చీమ నుండి పెద్ద ఏనుగు వరకు ఒక జీవి ఒక జీవి మనుగడకు ప్రత్యక్షంగాను సహకరిస్తుంది. మానవునితో పాటు సకల జీవుల మనుగడ జీవవైవిధ్యంపైనే ఆధారపడి ఉంది. అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని డిసెంబర్ 29గా ప్రకటించారు. బయోలేజికల్ డైవర్సిటీ కన్వెన్షన్ అమలులోకి వచ్చిన తేదీ డిసెంబర్ 29,1993 చివరిలో యూఎన్ జనరల్ అసెంబ్లీ రెండవ కమిటీ మొదటిసారి ఈ దినోత్సవం ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజల్లో అవగాహన కలిగించడానికి.. 1992 సంవత్సరంలో కెన్యా దేశంలోని నైరోబి నగరంలో ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. ప్రతి సం.వేర్వేరు సందేశాలతో కార్యక్రమాలు నిర్వహిస్తుంది. 2021 సం.లో "వి ఆర్ పార్ట్ ఆఫ్ ద సొల్యూషన్ ఫర్ నేచర్"అనే సందేశంతో అవగాహన కల్గిస్తుంది. జీవుల మధ్య బేధమే వైవిధ్యం. మే 22న కూడ ఈ దినోత్సవంను జరుపుకుంటారు.

భూమి మీద ఉన్న వివిధ జీవుల మధ్య గల భేదాన్నే 'జీవవైవిధ్యం' అంటాం. నేడు మన భూమిపై ఉన్న అనేక మిలియన్ల వివిధ జాతుల జీవ వైవిధ్యం సుమారు 3.5 బిలియన్ సంవత్సరాల పరిణామం. మన జీవనశైలితో పర్యావరణం కాలుష్యం చెందడంతో భూగోళం వేడెక్కిపోతుంది. దీంతో జీవవైవిధ్యం దెబ్బతింటోంది. ఎన్నో జీవ జాతులు అంతరించిపోతున్నాయి. ఇదివరకూ ప్రతి ఇంటిలో పిచ్చుకలు ఉండేవి. రాను రానూ అవి కనుమరుగైపోతున్నాయి.

200 కోట్ల సంవత్సరం నుంచి..

దాదాపు 200 కోట్ల సంవత్సరాల పూర్వం భూగోళం మండుతున్న అగ్ని గోళంలా ఉండేది. నేటికి దాదాపు వంద కోట్ల సంవత్సరాల క్రితం కాలక్రమేణ చల్లబడి ప్రాణకోటి ఆవిర్భవించింది. సూక్ష్మజీవి రూపంలో లితొలిజీవి ప్లాజిల్లేటలిఅనే ఏక కణ జీవి ప్రీ బయాటిక్ సూప్ అనే సముద్రం అడుగు భాగంలో పుట్టిందని శాస్త్రవేత్తలు నిర్ధారించారు.తొలుత వృక్షాలు ఆ తర్వాత జంతుజాలం అవతరించాయి క్రమక్రమంగా ఉబయచరలు, పక్షులు పుట్టాయి. నేడు భూమ్మీద సుమారు 80 లక్షలు వృక్ష జంతుజాలం మనుగడ సాగిస్తున్నాయి. ఆధునిక ఇందులో ఆధునిక మానవజాతి కూడా ఉంది. ఇప్పటివరకు 17 లక్షల జాతులను మాత్రమే గుర్తించగలిగారు. ప్రకృతి లోని అనంత జీవకోటిలో ప్రతి జీవి మనుగడకు ప్రత్యేక కారణం ఉంటుంది. జీవావరణం లోని ఏ జీవి కూడా నిరుపయోగమైనది కాదు. ఏ ఒక్క జీవి అంతరించిన మొత్తం జీవావరణంపై ప్రభావం చూపుతుంది.

ప్రపంచంలోని 12 మహా జీవవైవిధ్య ప్రాంతాలలో భారత దేశం ఒకటి. సుమారు 45 వేల వృక్ష జాతులు, దాదాపు 77 వేల జంతు జాతులు ఈ దేశంలో ఉన్నాయి. కానీ ఇదంతా గతం. నేడు ఆ విస్తారమైన జీవ సంపదలో 10 శాతానికిపైగా ప్రమాదంలో ఉంది. వాటిలో చాలా జాతులు అంతరించిపోయే దశలో ఉన్నాయి. గత కొన్ని దశాబ్దాలలో 50 శాతాని అరణ్యాలు, 70 శాతానికి పైగా నీటి వనరులు లుప్తమైపోయాయి. విస్తారంగా ఉన్న పచ్చిక బయళ్ళను మన జీవనశైలితో రూపుమాపేశాము. సముద్రతీరాలను అతలాకుతలం చేసేశాము. ఇవన్నీ చాలవన్నట్టు అరణ్యాలలోని వన్యప్రాణుల్ని వేటాడి అంతమొందిస్తున్నారు. వ్యవసాయంలో రసాయనిక ఎరువులకు, కీటక నాశనులకు ప్రాధాన్యత పెరిగింది. మందుల కంపెనీల లాభాపేక్ష వాటిని అధికంగా, విచక్షణారహితంగా వాడేలా చేసింది.

1.75 మిలయన్ జాతుల గుర్తింపు

దీంతో మన నేలను, ఇప్పటివరకు, సుమారు 1.75 మిలియన్ జాతులు గుర్తించబడ్డాయి. ఎక్కువగా కీటకాలు వంటి చిన్న జీవులు. వాస్తవానికి 13 మిలియన్ జాతులు ఉన్నాయని అంచనా.. తెలంగాణకు ఘన మైన జీవ వైవిధ్య సంపద గల చరిత్ర ఉంది.

అనేక రంగాలలో ఏంతో విశిష్టత గల మన తెలంగాణ జీవ వైవిధ్య సంరక్షణలో సైతం ఆదర్శంగా నిలుస్తోంది. అరుదైన పక్షి జాతులు, విభిన్నమైన చేపల రకాలు, సీతాకోకచిలుకల, ఇతర జంతు జాతులు.. ఇలా అనేక ప్రత్యేకతలను రాష్ట్రం సొంతం చేసుకుంది. రాష్ట్రంలోని పోచారం, మంజీరా, అనంతగిరి, జన్నారం, ఏటీఆర్, ఖమ్మం, వరంగల్, పాకాల తదితర ప్రాంతాల్లో అద్భుతమైన జీవ వైవిధ్యం అలరారుతోంది. తెలంగాణకే ప్రత్యేకమైన కొన్ని రకాల చేపలు, గుడ్లగూబలు, పావురాలు, 400 వరకు రకాల వివిధ పక్షులున్నాయి. జీవవైవిధ్యం పెంపుదలకు పులులు, చిరుత పులుల వంటివి కీలకమైనవిగా నిలుస్తున్నాయి. తెలంగాణలోని 500 నుంచి 600 రకాల ఔషధ మొక్కలూ కీలక భూమికను నిర్వహిస్తున్నాయి.

రాష్ట్రంలోని పక్షులు, వృక్షాలు, జంతుజాతులు

రాష్ట్రంలో 1,900 రకాల వృక్షాలు, మొక్కల జాతులు, 166 రకాల చేపలు, 376 రకాల పక్షులు, 155 సీతాకోక చిలుకలు, 13 రకాల రొయ్యలు, 4 రకాల ఎండ్రకాయలు (పీతలు), 28 రకాల తూనీగలు, 53 రకాల మోథ్స్, 46 రకాల సాలెపురుగులు, 12 రకాల తేళ్లు, 107 రకాల ఇన్వర్టెబ్రేట్స్, 41 రకాల నత్తలు, 17 రకాల కప్ప లు, 60 రకాల పాములున్నాయి. ఇక 376 రకాల పక్షి జాతుల్లో భాగంగా గుడ్లగూబలు, బాతులు, పావురాలు, కొంగలు, రామచిలుకలు, పిట్టలు, రాబందులు.. 70 రకాల జంతువుల్లో భాగంగా పులులు, చిరుతపులులు, వివిధ జాతుల కోతులు, జింకలు, ఎలుకలు, ముంగిసలు, నీల్గాయిలు, నక్కలు వంటివి ఉన్నాయి. రాష్ట్రంలో 8 వన్యప్రాణి అభయారణ్యాలున్నాయి. ప్రాణహిత, శివ్వారం, ఏటూరునాగారం, నాగార్జున సాగర్-శ్రీశైలం, పాకాల, కిన్నెరసాని, మంజీరా, పోచారం.. వీటిల్లో చిరుతలు, ఎలుగుబంట్లు, జింకలు, పులులు, నక్కలు, మొసళ్లు, కొండచిలువలు ఇతర జంతువులున్నాయి. ఆమ్రాబాద్ టైగర్ రిజర్వ్-2,166 చదరపు కి.మీ., కవ్వాల్ టైగర్ రిజర్వ్-892 చదరపు కి.మీ. మేర పులుల అభయారణ్యాలు విస్తరించి ఉన్నాయి. జాతీయపార్కులు.. కాసు బ్రహ్మానందరెడ్డి జాతీయ పార్కు, మృగవాణి నేషనల్ పార్కు, మహావీర్ హరిత వనస్థలి జాతీయపార్కు, హైదరాబాద్‌లో జవహర్‌లాల్ నెహ్రూ జూలాజికల్ పార్కు, వరంగల్‌లో వన విజ్ఞానకేంద్రం (మినీ జూ) ఉన్నాయి.

సంగారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న అమీన్‌పూర్‌చెరువు బయో డైవర్సిటీ హెరిటేజ్‌సైట్‌గా ఉంది. తెలంగాణకు ఘనమైన జీవవైవిధ్య వారసత్వ సంపద ఉంది. రకరకాల మొక్కలు, వృక్షాలు, జంతువుల జాతులతో వైవిధ్యమైన ప్రత్యేకతను సొంతం చేసుకుంది. వీటిని పరిరక్షించుకునే విషయంలో సాధారణ ప్రజల్లో అవగాహనను పెంచాలి. పర్యావరణం, ప్రకృతి, జీవవైవిధ్యం నుంచి మనం ఏమి పొందుతున్నాం.. వాటి వల్ల ప్రయోజనాలు కొనసాగాలంటే ఏవిధంగా వాటిని సురక్షితంగా ఉంచుకోవాలన్నది వారు తెలుసుకోగలగాలి. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి. స్థానికంగా పండించే వివిధ వ్యవసాయ ఉత్పత్తులు, పండ్లు వంటి వాటిని ప్రోత్సహించాలి. ఔషధ మొక్కల వల్ల ఆరోగ్య పరిరక్షణకు అవకాశం ఏర్పడుతోంది. వాటి ప్రాముఖ్యతను గుర్తించి సంరక్షణ చేస్తే భావితరాల మనుగడకు అమ్మలా ఆదుకుటుంది. రక్షణ సంబంధమైన నియంత్రణలను పాటించాలి. జన్యుమార్పిడివల్ల వచ్చే ప్రభావాలు స్వల్పకాలంలో, దీర్ఘకాలంలో ఎలా ఉంటాయో పూర్తి అధ్యయనం చేయకుండా వీటిని ఏ జీవజాతుల్లోనూ ప్రవేశ పెట్టకూడదు. తొందరపడితే ప్రస్తుతం మనుగడలోని జీవజాతికే ప్రమాదం వాటిల్లు తుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

జీవ వైవిధ్యాన్ని హానిచేసే మానవ జీవన శైలిని మార్చుకోవాలి. భూతాపాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలి. జంతువుల్ని మొక్కల్ని పరిరక్షించుకోవాలి. సేంద్రియ ఎరువుల వినియోగం పెంచి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు విరివిగా అవలంభించాలి. అంతరించే ప్రమాదం ఉన్న జాతులను ప్రతిష్ట చేసి రక్షించాలి. ప్రకృతిని మనం రక్షిస్తే ప్రకృతి మనల్ని రక్షిస్తుంది అప్పుడే జీవ వైవిధ్యం ఫలాలు రేపటి తరాలకు అందుతాయి.

మానవ మనుగడ కోసం..

మానవ మనుగడకు జీవ వైవిధ్యం ఆధారం కావున రక్షించవలసిన ఆవశ్యకత ప్రతి పౌరునిపైన ఉంది. వన నిర్మూలనకు అడ్డుకట్ట వేస్తూ నరికిన ప్రతి చెట్టుకు మరొక 2 చెట్లు పెంచాలి. జీవ వైవిధ్య పర్యావరణ చట్టాలను ఉల్లంఘించిన వారికి జరిమానాలు శిక్షలను మరింత కఠినతరం చేయాలి. అక్రమ వృక్ష, జంతు రవాన అది కట్టాలి.

వన్యప్రాణి చట్టం పటిష్టం చేసుకోవాలి

1972 వన్యప్రాణి సంరక్షణ చట్టాన్ని పటిష్టం చేయాలి. అటవీ వ్యవసాయ య తోటల పెంపకాన్ని అనుమతించ కూడదు దేశంలోని సుమారు 500అభయా రణ్యాలు 28 టైగర్ ప్రాజెక్ట్ పరిశోధనశాలను ప్రత్యేకంగా నిర్వహించాలి. పర్యావరణ దినం, భూగోళం సంరక్షణ దినం, జీవ వైవిధ్య దినోత్సవాల సందర్భంగా ప్రజల్లో, విద్యా సంస్థలలో ఆవాహన కలిగించాలి. జీవ వైవిధ్య సదస్సులో జరిగిన తీర్మానాలను చిత్తశుద్ధితో అమలు చేయాలి. మానవ జీవన శైలిని మార్చుకోవాలి. భూతాపాన్ని తగ్గించే చర్యలు వైపు దృష్టిని సారించాలి. జంతువుల్ని, పక్షులను మొక్కల్ని పరిరక్షించుకోవాలి. సేంద్రియ ఎరువుల వినియోగం పెంచి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అమలు చేసి,కొనసాగించాలి. మానవ మనుగడను, ఈ నేలను, ప్రకృతిని కాపాడుకోవాలి.

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

రైతుల పట్ల ఇంత వ్యతిరేకత ఎందుకు..?

బీజేపీ అగ్ర నేతల మాటలకు అర్థాలే వేరు.సార్వత్రిక ఎన్నికలకు ముందు "రైతు దేశానికి వెన్నుముక", "రైతు కోసమే తామ పార్టీ ఉంది". "తమ ప్రభుత్వం పని చేసే ప్రభుత్వం" అంటూ గొప్పలు చెప్పుకున్నారు. మొత్తానికి ఈ గారడీ మాటలతో ఓట్లు దండుకున్నారు.తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు భరోసా లేకుండా ప్రభుత్వ విధానాలను రూపొందిస్తున్నారు. "మాటల్లో ఊరేగించి, చేతల్లో ఉరి బిగించే " మోసకారి విధానాలతో అన్నదాతల ఉసురు పోసుకోవటం బీజేపీ పాలకులకు పరిపాటిగా మారింది. " రైతుల ఆదాయం రెండు రెట్లు పెంచుతాం" అంటూ వాగ్దానాలతో ఊదరగొట్టిన ప్రభుత్వం... ఇప్పుడు ఆ రైతుల వెన్నెముకను కర్కశంగా విరిచేసే చేతలకు తెగిస్తుంది. చేసిన శ్రమకు, పండించిన పంటలకు కనీసంలో కనీసంగా ఖరీదు కట్టటం అనేది ఒక సాధారణ న్యాయం. కానీ, ఈ సాధారణ న్యాయం గత దశాబ్ద కాలంలో రైతులకు అంద లేదు. పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలన్న అంశానికి చట్టబద్ధత కల్పించాలని ఎం.ఎస్. విశ్వనాథం కు భారత రత్న అవార్డు ఇచ్చి సత్కరించి చేతులు దులుపుకుంది. కానీ, ఆయన చెప్పిన సూచనలకు మాత్రం నిలువునా పాతర వేసింది.తాము అమలు చేస్తామని అనేకసార్లు బహిరంగ సభల్లో వల్లించిన బీజేపీ "కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించటంలో ఘోరంగా విఫలమైంది. రైతులు ఇతర 11 డిమాండ్లతో ఢిల్లీ సరిహద్దుల్లో మంచులో గడగడా వణుకుతూ, భయంకర పొల్యూషన్‌తో శ్వాస ఆడక ఉక్కిరి బిక్కిరి అవుతూ ఆందోళన చేస్తున్నారు. ఈ ఆందోళన నెలల తరబడి కొనసాగుతోంది. రైతు నాయకుడు జగ్జిత్ సింగ్ దల్లేవాల్ నవంబరు 26వ తేదీన నిరాహార దీక్ష చేపట్టి నెలరోజులు గడిచిపోయినా కేంద్రప్రభుత్వ పెద్దల్లో కనీసం చలనం లేకపోవటం శోచనీయం. ఎండనకా... వాననకా ఆరుగాలం చెమటోడ్చి కష్టించే అన్నదాతలకు బీజేపీ ప్రభుత్వం ఇచ్చే మర్యాద ఇదేనా! రైతులకు ప్రకృతి వైపరీత్యాలతో ఎదురయ్యే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. వాటికి అదనంగా దళారుల మోసాలు, మార్కెట్ ధరల పతనాలు, రవాణా భారాలూ చేరి, కష్టాలూ కన్నీళ్లే రైతులకు మిగిలాయి. నేడు అనేక కేటంధ్ర ప్రభుత్వ ఆంక్షలు రైతుల పాలిట గుదిబండలుగా మారాయి. వ్యవసాయ పెట్టుబడులు మోయలేని వ్యయభరితంగా ప్రభుత్వ విధానాలు మార్చేశాయి. ఈ దుర్భర స్థితిగతుల నుంచి రైతులను రక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వం...తమ నిర్లక్షంతో ఆ కష్టాలను మరింత పెంచుతున్నాయి తప్ప, భరోసాగా నిలవటం లేదు. దరిమిలా దేశంలో గత మూడు దశాబ్దాల్లో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఇటీవల సుప్రీంకోర్టు తనకందిన అధికారిక నివేదిక నుంచి పేర్కొంది. ఈ నివేదికలకెక్కని చావులను కూడా పరిగణనలోకి తీసుకుంటే ఈ ఆత్మహత్యల లెక్క ఏడు లక్షలకు పైబడే ఉంటుందని పరిశీలకుల అంచనా! మన దేశంలో సుమారు 65శాతం ప్రజలు వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా సాగుతున్న మన దేశంలో రైతుల పరిస్థితి ఇంత దుర్భరంగా ఉండడం చాలా బాధాకరం. అన్నం పెట్టే రైతును ఈ రీతిగ గోస పెట్టే బీజేపీ ప్రభుత్వం రైతుల కష్టాలను తీర్చకపోగా మీదు మిక్కిలి ఎరువుల ధరలను పెంచుతూ పోతుంది. సహకార వ్యవస్థలను నాశనం చేస్తుంది. మార్కెట్టు యార్డులను నిర్వీర్యపర్చి మరిన్ని ఇక్కట్లను జోడించింది. వ్యవసాయరంగం సంక్షోభం నుంచి బయట పడేయటానికి గతంలో స్వామినాథన్ కమిషన్ ఎన్నో సిఫార్సులు చేసింది.

పంటలకు మద్దతు ధర (సి2 ం 50 శాతం)ను ఇవ్వాలని, సింగిల్ యూనిట్ ప్రాతిపదికన పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని, రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని, మార్కెట్ సదుపాయాలు పెంచాలని సూచనలు చేసింది. దశాబ్దం క్రితం వరకూ అధికారంలోకి రాక ముందు బీజేపీ బలంగా వినిపించి, నినదించిన ఎన్నికల వాగ్దానాల్లో ఇవన్నీ ఉన్నావే. గద్దెనెక్కాక ఆ హామీలను ఆవలకు విసిరేసింది. రైతులకు పంగనామాలు పెట్టే పనికి సమాయత్తమైంది! గతంలో యూపీఏ ప్రభుత్వం ఇచ్చిన రాయితీలను కూడా నిర్దాక్షిణ్యంగా తీసేసి, మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చింది. కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే దుస్సాహసానికి బహిరంగంగా ఒడిగట్టింది. వాటిని వెనక్కి తిప్పి కొట్టటానికి లక్షలాదిమంది రైతులు నెలల తరబడి, ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక పోరాటం చేసిన చరిత్ర మనకే కాదు...ప్రపంచ ప్రజలకు తెలిసింది. ఆ సమయంలో రైతులపైకి బీజేపీ ప్రభుత్వం శతృదేశ సరిహద్దుల్లో కందకాలు తీసినట్లు రోడ్లపై కందకాలు తీసింది. రహదారుల పై సిమెంట్ దిమ్మెలు అడ్డంగా పైట్టింది. కాలి బాటల్లో ఇనుప ముళ్ళ కంచెలు నాటింది. సుమారు 750 మంది రైతుల ఉసురు తీసింది. వారిని నరకయాతన పెట్టిన విధానాలు యమధర్మరాజు బీజేపీ ప్రభుత్వం దెగ్గర పాఠాలు నేర్చుకోవలసిందే. రైతులను ఖలిస్థానీ తీవ్రవాదులు అని నిందించింది కూడా. శాంతి యుతంగా నినాదాలు చేసుకుంటూ బాటపై నడుస్తున్న రైతులపై బీజేపీ కేంద్ర మంత్రి కొడుకు ట్రక్కుతో వేగంగా వచ్చి వెనక నుండి బలంగా తొక్కించి 7గురిని అక్కడికక్కడే చంపేశాడు. అయినా ఆ మంత్రి.. మోదీ మంత్రి వర్గంలో స్థిరంగా కొనసాగాడు.రైతులు,ప్రజలు ఆందోళన చేసినా బీజేపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఉద్యమంలో మరణించిన 750 కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం నయాపైసా సహాయం చేయలేదు. రైతుల పట్ల ఇంత కఠినంగా,నిర్దయగా ప్రవర్తించిన ప్రభుత్వం మరొకటి లేదు. భారత దేశ చరిత్రలో నాగరికతా.. సంస్కృతీ చరిత్రలో రైతులపై బీజేపీ ప్రభుత్వం చేసిన ఈ అకృత్యాలు అన్నీ రికార్డు అయ్యాయి. రేపు మన దేశ భావిభారత పౌరులు ఈ చీకటి చరిత్రను చదవనున్నారు. తప్పని సరి పరిస్థితుల్లో భారత ప్రధాని మోడీ పార్లమెంటు నిండు సభలో రైతులకు క్షమాపణలు చెప్పారు. ఆ మూడు నల్ల చట్టాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. అయినప్పటికీ, ఆ తరువాత ఈ మూడేళ్లలో రైతులను ఉద్ధరించే చర్య ఒక్కటంటే ఒక్కటీ కూడా చేపట్టలేదు. ఏడాదికి మూడు విడతలుగా విదిల్చే రూ.6 వేల సహాయాన్నే గొప్ప ఘనకార్యంగా మోడీ పరివారం చెప్పుకుంటోంది. ఇలాంటి అరకొర విదిలింపులతో దేశ వ్యవసాయ రంగానికి ఒరిగేది ఏమీ ఉండదు. రైతు సమస్యలపై అధ్యయనం చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇటీవల విడుదల చేసిన నివేదిక కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తోంది. కనీస మద్దతు ధరకు గ్యారంటీ, రుణమాఫీ, పీఎం కిసాన్ నిధుల రెట్టింపు, బడ్జెట్లో వ్యవసాయరంగ వాటా పెంపు వంటి ప్రతిపాదనలు ఆ కమిటీ చేసింది. మోదీ ప్రభుత్వం తాను చెప్పుకుంటున్నట్టు రైతులకు ఇప్పటికే చాలా మేళు చేసివుంటే- కొత్తగా ఈ ప్రతిపాదనలు ఎందుకు? రైతాంగం పట్ల కత్తి కట్టినట్టు వ్యవహరించే ధోరణికి బీజేపీ ప్రభుత్వం ఇకనైనా స్వస్తి పలకాలి. రైతుల న్యాయమైన డిమాండ్లను తక్షణం నెరవేర్చాలి. భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే ఉదారవాద ఆర్థిక విధానాలను విడనాడాలి. రైతు నిశ్చింతగా ఉండటానికి, వ్యవసాయరంగం పచ్చగా నిలబడటానికి డాక్టర్.స్వామినాథన్ సిఫార్సులను వెంటనే అమలు చేయాలి

కేవలం డాక్టర్. స్వామినాథన్ కు అవార్డులు ఇవ్వడం,వ్యవసాయ విశ్వ విద్యాలయాలకు పేర్లు పెటిటడం, శిలా విగ్రహాలు పెట్టడం, జయంతులు, వర్ధంతులు జరపడం. ఆ రోజుల్లో ఆ శిలా విగ్రహాలకు పూలందండలు వేసి సరి పుచ్చితే లాభం లేదు. ఆ మహనీయులు ఏమి చెప్పారో.. వారి మాటలకు.. ఇచ్చిన సూచనలకు, సలహాలకు విలువను ఇవ్వాలి. వాటిని ఆచరణలో పెట్టాలి. లేక పోతే ఇవ్వన్నీ నాటకాలుగా,కంటి తుడుపు చర్యలుగా ప్రజలు భావిస్తారు. వారికి సమయం వచ్చినప్పుడు కర్రు కాల్చి వాత పెడతారు. మన నేతలు ఒంటెద్దు పోకడలు పోతే ప్రజల డిమాండ్లు గుర్తించకపోతే.. మన ఇరుగు ,పొరుగు నేతలకు ఏం జరిగిందో చరిత్రను కళ్ళారా చూసి కూడా గ్రహించి గుణపాఠాలు నేర్వకపోతే కాలమే పరిష్కారం చూపుతుంది.

డాక్టర్.కోలాహలం
రామ్ కిశోర్
9849328496

ఆర్థిక రంగానికి ఊతమిచ్చిన మన్మోహన్ సింగ్

ఇండో-అమెరికా అణు ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి మన్మోహన్ సింగ్ ఎంత 'బలహీనమైన' ఆశ్చర్యకరమైన స్థితిస్థాపకతను చూపించాడు. భారత్ గట్టెక్కించిన 'ఆర్థిక' బంధం ఏరికోరి మన్మోహను నియమించిన పీవీ నాడు దేశం దేవాలా అంచున ఉంది. ఆర్థిక పరిస్థితి పూర్తిగా కునారిల్లింది. రాజకీయంగానూ అస్థిరత, ఈ స్థితిలో జరిగిన లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అతి పెద్ద పార్టీగా అవతరించింది. పీవీ నరసింహారావు మైనారిటీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు. దేశాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించాలంటే, ఆర్థిక సంస్కరణలు అవసరం. వాటిని ముందుకు నడిపేందుకు పివి మన్మోహ స్సింగు ఆర్థిక మంత్రిగా నియమించుకు న్నారు. నాటి నుంచి ప్రారంభమైన బంధం, పీవీ మరణానంతరం వరకు కొనసాగింది. యాదృచ్ఛి కంగా ఆర్థిక మంత్రి అయిన మన్మోహన్ సింగ్, 2004లో అంతే యాదృచ్ఛి కంగా ప్రధాని అయ్యారు. నాడు పీవీ సంపూర్ణ మద్దతుతో ప్రారంభించిన సంస్కరణలను మరింత ముందుకు తీసుకెళ్లారు. పీవీతో తనది 'ఆర్థిక' బంధమని అంటుండేవారు. పార్లమెంటు ఉభయసభల్లో మన్మోహన్ సంస్కరణలను ఎవరు ఆక్షేపించినా పీవీ ఆయనకు ధన్నుగా నిలిచారు. 1990-91 లో పీవీ-మన్మోహన్ జోడీ వచ్చేనాటికి భారత విదేశీ మారకద్రవ్య నిల్వలు 600 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. ద్రవ్య లోటు నావాటికీ క్షీణిస్తుండడం, ద్రవ్యోల్బణం డబుల్ డిజిట్ కు చేరనం. విదేశీ రుణాలు పతాకస్థాయికి చేరడంతో ప్రభుత్వానికి, సామాన్యుడికి కూడా ఊపిరాడని పరిస్థితి ఈ సంక్లిష్ట పరిస్థితుల్లో మన్మోహన్ పీపీ రెండు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇవి అంతర్జాతీయ పోటీ మార్కెట్లో భారతీయ ఉత్పత్తులకు అవకాశం దక్కేంరుకు రూపాయి విలువ తగ్గింపు, విదేశీ మారక నిల్వలు పెంచుకోవడానికి బంగారం తాకట్టు పెట్టడం.. ఈ నిర్ణయాలను కాంగ్రెస్ నెట్లోనే ఉన్న అర్జున్సింగ్ గట్టిగా వ్యతిరేకించారు. అయితే బీజేపీ అగ్ర నేత, నాటి ప్రతిపక్ష నేత వాజపేయి మద్దతివ్వడంతో ఏవీ మన్మోహన్ ధైర్యంగా ముందుకి క్లారు 1996లో కాంగ్రెస్ ఓటమి తర్వాత పీనీ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని, అనంతరం లోక్సభలో ప్రతిపక్ష నేత పదవిని కోల్పోయినా వారి మధ్య సత్సంబందాలు కొన సాగాయి. పీవీ చేపట్టిన సంస్కరణల వల్లే కాంగ్రెస్ నాశనమైందని పార్టీ సీనియర్లు బహిరంగంగానే విమర్శలు చేసినా ఈయన మాత్రం పట్టించుకోలేదు. తర్వాత్తర్వాత రాజకీయంగా పివి ని కాంగ్రెస్ ఏకాకిని చేసింది. పలు కేసులు ఎదురొడ్డి జేఎంఎం ముదుపుల కేసులో అక్టోబరులో కోర్టు ఆయనకు మూడేళ్ల జైలు విధించినప్పుడు.. ఆయన కేబినెట్ లో చేసిన ఒక్క కాంగ్రెస్ నేత కూడా పరామరించలేదు. అయితే మన్మోహన్ ఒక్కరే. నేత మణిశంకర్ అయ్యర్ పీనీ కేబీ దివాలా స్థాయి నుంచి.. దేశాన్ని గట్టెక్కించిన ఆర్థికవేత్త ప్రధానిగా తనదైన శైలిలో పథకాలు ఆర్టీఐ, ఉపాధిహామీ, ఆహార భద్రతవంటి.. కీలకమైన చట్టాల అమలు. 2.అనిశ్చితితో అతలాకుతలమై, దివాలా అంచులకు చేరుకున్న భారత ఆర్థిక రంగానికి తన సంస్కరణలతో ఊతమిచ్చిన గొప్ప ఆర్థ కవేత్త మన్మోహన్ సింగ్! పరిశ్రమల స్థాపనలో గ్లైసి న్స్ రాజ్' సంస్కృతికి చరమగీతం పాడి పరశీకర లతో పెట్టుబడులకు దోహదపడ్డ ఆవర చాణక్యుడా

ద్రవ్య లోటు నావా టికీ క్షీణిస్తుండడం, ద్రవ్యోల్బణం డబుల్ డిజిట్ కు చేరనం. విదేశీ రుణాలు పతాకస్థాయికి చేరడంతో ప్రభుత్వానికి, సామాన్యుడికి కూడా ఊపిరాడని పరిస్థితి ఈ సంక్లిష్ట పరిస్థితుల్లో మన్మోహన్ పీపీ రెండు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇవి అంతర్జాతీయ పోటీ మార్కెట్లో భారతీయ ఉత్పత్తులకు అవకాశం దక్కేంరుకు రూపాయి విలువ తగ్గింపు, విదేశీ మారక నిల్వలు పెంచుకోవడానికి బంగారం తాకట్టు పెట్టడం...

జనంసాక్షి

యన : ప్రైవేటీకరణ, ప్రపంచీకరణలతో భారత ఆర్థిక వ్యవ నేను గాడిలో పెట్టిన మన్మోహన్ సేవలకు ప్రపంచ దేశాలు. ఇప్పటికి గుర్తిస్తాయి. ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ(ఎల్పీజీ) సంస్కరణలతో, భారతు ముందుకు తీసుకెళ్లిన మార్గదర్శకుడిగా ఆర్థికరంగంపై ఆయన చెరగని ముద్ర వేసుకున్నారు. అంతేనా.. ప్రధానిగా భారత స్థూల దేశీయోత్పత్తి(జీడీపీ) వృద్ధి రేటును ఉరకలు పెట్టించారు. ఆయన హయాంలో చాలా సందర్భాల్లో జీడిపీ 17. వృద్ధిని నమోదు చేసుకోవడం గమనార్హం.

1991 వరకు నెలకొన్న అతలాకుతల పరిస్థితులతో స్వతంత్ర భారతదేశంలో తీవ్ర సంక్షోభంతో అత్యంత గడ్డు కాలు ఎదురైంది. దేశవ్యాప్తంగా దిజర్వేషన్ల కోసం ఆందోళ నలు. అయోధ్య వివాదం, బాబ్రీ మసీదు కూల్చివేత, తదనం తన మతోన్మాద అల్లర్లు. కశ్మీర్ లోయ

పౌష్టికాహార లోపం లేకుండా చర్యలు చేపట్టాలి

- ఎస్సీ, ఎస్టీల సమస్యలు అధికారులు పరిష్కరించాలి
- కలెక్టర్ వల్లూరి క్రాంతి

సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 28 (జనంసాక్షి) : ఎస్సీ, ఎస్టీ ల సమస్యలు అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలోజిల్లా విజిలెన్స్ మానిటరీ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలో వివిధ కోర్టులలో పెండింగ్లో ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారం కోసం పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని కోర్టు కేసులు, రెవెన్యూ కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల పరిస్థితులు, సీనియర్ సిటిజన్ సమస్యలు వంటి పలు అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఎస్సీ ఎస్టీల కేసుల విచారణను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి నెలా ఆయా మండలాలలోని ఒక గ్రామంలో రెవెన్యూ, పోలీసు అధికారులు సివిల్ రైట్స్ డే, ను గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సీనియర్ సిటిజన్ల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులకు పారితోషకం వెంటనే అందించాలని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. లేబర్ యాక్ట్ అమలును పర్యవేక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వసతి గృహాలలో కొత్త మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నదో లేదో డివిజన్ జిల్లా స్థాయి అధికారులు నిరంతరం పరిశీలించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ హాస్టల్ వసతి గృహాలలో మౌలిక సదుపాయాలలో ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే ప్రతిపాదనలు పంపాలన్నారు. సంక్షేమ వసతి గృహాలు గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు మెరుగు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహార లోపం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. నూతన మెనూ ప్రకారం ప్రతిరోజు వంటలు వండి విద్యార్థులకు అందించాలన్నారు. హాస్టల్ వార్డెన్ ల కొరత రాకుండా, నియామకాలలో జిల్లాలోని అన్ని డివిజన్లకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. మహనీయుల విగ్రహాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పోలీసు రెవెన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు. అన్ని శాఖల అధికారులు తమ నెలసరి నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిడి సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా పోలీసుల పనితీరు భేష్

- మరింతంగా నేరాల నియంత్రణకు కృషి చేయాలి
- మల్టీ జోన్-2 ఐజి సత్యనారాయణ

సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 28 (జనంసాక్షి) : జిల్లా పోలీసుల పనితీరు బాగుందని మల్టీ జోన్-2ఐజి సత్యనారాయణ పోలీసులను అభినందించారు. వార్షిక తనిఖీలలో భాగంగా సంగారెడ్డి జిల్లా పోలిసు కార్యాలయాన్ని తనిఖీ చేశారు. సిబ్బందికి టర్న్ అవుట్ మరియు మాబ్రిల్ డ్రిల్, వెపన్ డ్రిల్, ఆర్మ్డ్ రిజర్వ్ కార్యాలయంలో ఆ విధంగా రికార్డులను, ఆయుధగారాన్ని పరిశీలించారు. మోటార్ వెహికల్ సెక్షన్ నందు ఇన్స్పెక్షన్ చేస్తూ ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ వెహికల్ కండిషన్, రికార్డు మెయింటెనెన్స్ తదితర అంశాల గురించి తనఖీ చేశారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోని అడ్మిన్ విభాగంలో వివిధ సెక్షన్లలో పనిచేసిన సిబ్బందితో ఐజి మాట్లాడుతూ.. సిబ్బంది బిల్స్ ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని, పోలీస్ సిబ్బంది 24గంటలు విధులలో బిజీగా ఉంటారని, వారికి రావాల్సిన ఇంక్రిమెంట్స్, సరెండర్ లీవ్స్, రివార్డులు, అవార్డులు, సర్వీస్ బుక్ మెయింటెనెన్స్ వంటి విషయాలను గుర్తు చేయాల్సిన బాధ్యత అడ్మిన్ విభాగము సిబ్బందిగా మీపై ఎంతగానో ఉందని పై విషయాలను అడ్మిన్ విభాగం అధికారి ఏవో ఇ. కళ్యాణి గారు మానిటర్ చేస్తూ సిబ్బంది యొక్క వెల్ఫేర్ చూడాలన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను పూర్తి నిబద్ధతతో నిర్వహించాలని ఏ రికార్డు కూడా పెండెన్సీ లేకుండా ప్రతి ఒక్క రికార్డును అప్డేట్ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా యస్.హెచ్.ఓ.లకు వివిధ క్రైమ్ లలో సలహాలు సూచనలు అందించాలని అన్నారు. ఎస్.బి, డి.సి.ఆర్.బి అనేవి జిల్లా పోలీస్ శాఖకు ప్రధాన మైనవని, వివిధ కేసులలో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేయాల్సిందిగా ఇన్వెస్టిగేషన్ అధికారులకు సలహాలు సూచనలు ఇవ్వాలని గుర్తు చేశారు. అదేవిధంగా ఎస్బి జిల్లాలో ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా క్షేత్ర స్థాయిలో నిఘా ఉంచాలన్నారు. జిల్లాలు వేరైనప్పటి నుండి సంగారెడ్డి జిల్లాలో సిబ్బంది కొరత ఉన్నప్పటికీ జిల్లా యంత్రాంగం అంతా క్రైమ్ డిటెక్షన్, లా అండ్ ఆర్డర్ విషయాలలో, మాదకద్రవ్యాల నిర్మూలన, ట్రాఫిక్ సమస్యను నియంత్రించడం వివిధ బందోబస్తులలో పూర్తిస్థాయిలో విధులు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి అడ్మిన్ ఎ. సంజీవ రావ్, డిటీసీ అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ. కళ్యాణి డీఎస్పీ లు సత్యయ్య గౌడ్, రవీందర్ రెడ్డి, రాంమోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి జిల్లా ఇన్స్పెక్టర్, ఆర్.ఐలు తదితరులు ఉన్నారు.

ఓటమిని విలువైన పాఠంగా చూడాలి

- కార్డియాలజిస్టు డాక్టర్ జీవాని

ఖైరతాబాద్, డిసెంబర్ 28 (జనంసాక్షి) : ఓటమిని విలువైన పాఠంగా చూడాలని కిమ్స్ హాస్పిటల్ సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ జీవాని అన్నారు. ఈ మేరకు శనివారం మహిళా దక్షత సమితి విద్యాసంస్థల ఆధ్వర్యంలో గంగా రాంలోని తమ ప్రాంగణంలో 'విజయం కోసం ప్రేరణ పొందండి' పేరుతో ఒక మోటివేషనల్ సెమినార్ నిర్వహించాయి. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా డా.జీవాని హాజరై మాట్లాడుతూ.. థామస్ ఆల్వా ఎడిసన్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వంటి దిగ్గజా ల నుంచి స్ఫూర్తి తీసుకోవాలన్నారు. ఓటమిని ఓటమిగా కాకుండా స్థితిస్థాపకత, సృజనాత్మకత లో విలువైన పాఠంగా చూడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. గౌరవ అతిథులుగా అసెంట్ కన్సల్టింగ్ అబ్రాడ్ స్టడీస్ ఫౌండర్, పార్టనర్ పూనం యార్లగడ్డ, సీనియర్ చార్టర్డ్ అకౌంటెంట్, ఫైనాన్షియ ల్ కన్సల్టెంట్ విఎస్.గణేష్, పారిశ్రామికవేత్త, దాత సతీష్ కుమార్ సంఘీ హాజరై ప్రసంగించిన ఈ కార్యక్రమంలో మహిళా దక్షత సమితి విద్యాసం స్థల అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్ ఈ కార్యక్రమానికి అతిథులకు సాదర స్వాగతం పలికారు.

విశ్వ వ్యర్థరహిత హైదరాబాద్ 2027 ప్రారంభం

అల్వాల్, డిసెంబర్ 28 (జనంసాక్షి) : హైదరాబాద్ నగరాన్ని వ్యర్థరహిత, హరిత పట్టణంగా మార్చే ఉద్దేశంతో "విశ్వ వ్యర్థరహిత హైదరాబాద్ 2027" కార్యక్రమం అల్వాల్ సర్కిల్ లోతుకుంట లోని ఇందిరానగర్ కమ్యూనిటీ హాల్లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించారు. "మన ప్రాంతాన్ని కాలుష్యరహిత, వ్యర్థరహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలి" అని ఆయన సూచించారు. ఈ సందర్భంగా, విశ్వ స్వచ్ఛంద సంస్థ పర్యావరణ పరిరక్షణ కోసం అనేక కార్యక్రమాలను చేపడుతోంది. వ్యర్థ ఉత్పత్తులను ఉత్పత్తి స్థలంలోనే నిర్మూలించి, వాటి భూమికి చేరే ప్రక్రియను నిరోధించాలని వారు పిలుపునిచ్చారు. అలాగే, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం విశ్వ సస్టైనబుల్ ఫౌండేషన్ కృషి చేస్తున్న యువకుడు వినయ్ మరియు అతని సహచరులను ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో, ఇందిరానగర్ కాలనీ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, పెద్ది రమేష్, అరుణ్ కుమార్, వెంకటనారాయణ, విశ్వ సస్టైనబుల్ ఫౌండేషన్ నిర్వాహకులు సూర్యనారాయణ, వినయ్, మంచాల బ్రహ్మచారి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులకు సీఎం కప్ ఓ సువర్ణావకాశం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 28 (జనంసాక్షి) : గ్రామీణ క్రీడాకారులకు సీఎం కప్ ఓ సువర్ణ అవకాశమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియంలో జరుగుతున్న సీఎం కప్ రెండో రోజైనా శనివారం కార్యక్రమానికి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు క్రీడాకారులను పరిచయం చేసుకుని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ సీఎం కప్ 2024 కు మహబూబ్ నగర్ వేదిక కావడం సంతోషంగా ఉందని,33 జిల్లాలకు చెందిన బాలికలు, బాలుర జుట్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఆయన చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి బడ్జెట్ పెంచడం, మినీ స్టేడియాలను నిర్మాణం చేపట్టుచున్నట్లు ఆయన తెలిపారు. స్పోర్ట్స్ యునివర్సిటీ ఏర్పాటు చేసి ప్రతి జిల్లా కేంద్రంలోని స్పోర్ట్స్ అథారిటీలను అనుసంధానం చేసి గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసి ఒలింపిక్ క్రీడలలో మన రాష్ట్రం ప్రాతినిధ్యం వహించే విధంగా మేము అడుగులు వేస్తున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డివైఎస్ఓ శ్రీనివాస్, కురుమూర్తి, బుద్దారం సుధాకర్ రెడ్డి, ఏర్పుల నాగరాజు, రమేష్ ముకుందం తదితరులు పాల్గొన్నారు.

ఖైరతాబాద్ చౌరస్తాలో ఘనంగా పిజెఆర్ వర్ధంతి

ఖైరతాబాద్, డిసెంబర్ 28 (జనంసాక్షి) : మాజీ మంత్రి, మాజీ సీఎల్పీ నాయకులు కీ.శే పి.జనార్దన్ రెడ్డి(పిజెఆర్) 17వ వర్ధంతిని పురస్కరించుకొని ఖైరతాబాద్ చౌరస్తాలో పి విజయ రెడ్డితో కలిసి పీజేఆర్ విగ్రహానికి పుల మాలలు వేసి టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు లు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు అంజన్ కుమార్ యా దవ్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, కంటెస్టెడ్ ఎమ్మెల్యేలు బండి రమేష్, జగదీశ్వర్ గౌడ్ లు ఘనంగా నివాళు లర్పించారు. వీరితో పాటు పలు వురు ముఖ్య నాయకులు, ట్రెడ్ యూనియన్ నాయకులు, పిజేఆర్ అభిమానులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకు లు, మహిళాలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలి

వనపర్తి బ్యూరో, డిసెంబర్ 28 (జనంసాక్షి) : ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుల సర్వే నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని, అనధికారిక సెలవుల్లో ఉంటున్న పంచాయతీ సిబ్బందిపై సస్పెన్షన్ వేటు వేయాలని ఎంపీడీఓ లను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం పానగల్ మండల పరిధిలోని అన్నారం తండా, కేతపల్లి, విపనగండ్ల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వేను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విధుల్లో పాల్గొనకుండా అనధికారిక సెలవుల్లో ఉంటున్న పంచాయతి కార్యదర్శులపై, ఇతర సిబ్బందిపై సస్పెన్షన్ వేటు వేయాలని ఆదేశించారు. ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ప్రతిరోజు పర్యవేక్షించాలని చెప్పారు. సర్వే చేస్తున్న సిబ్బంది వద్ద తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు సంబంధించిన ఇండ్ల జాబితా ఉండాలని, దాని ప్రకారమే సర్వే చేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వహించే వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారికి కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగంగా పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతిరోజు సర్వే సిబ్బంది తమకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.పానగల్ మండల ఎమ్మార్వో సత్యనారాయణరెడ్డి, ఎంపీడీవో గోవిందరావు, వీపనగండ్ల ఎంపీడీవో శ్రీనివాస్, ఎమ్మార్వో, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

ఆడ, మగ అనేవి భౌతికపరమైన అంశాలు కావు

- రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28 (జనంసాక్షి) : ఆడ, మగ అనేవి భౌతిక పరమైన అంశాలు కావని, లింగం అనేది మనసుకు సంబంధించినదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి అన్నారు. శనివారం ట్రాన్స్ జెండర్ల సమస్యలు – హక్కులు అనే అంశంపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ జిల్లా కోర్టులో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో లింగ వివక్ష ఇప్పటివరకూ మహిళలపైనే కొనసాగిందని, ఇప్పుడూ ట్రాన్స్ జెండర్లు కూడా ఈ జాబితాలో చేరిపోయారన్నారు. వివక్షను చట్టాలెప్పుడూ సమర్థించవన్నారు. ట్రాన్స్ జెండర్ల హక్కుల పరిరక్షణకు ట్రాన్స్ జెండర్ ప్రొటెక్షన్ యాక్టు ఏర్పాటయిందన్నారు.మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి పట్టాభి రామారావు ట్రాన్స్ జెండర్ ప్రొటెక్షన్ యాక్టు వివరించారు. క్యూ టీ సెంటర్ నిర్వాహకులు ఆదిత్య మాట్లాడుతూ జెండర్ అనేది క్రోమోజోములు, హార్మోనల్ ఇంబాల్యన్స్ కి కూడా సంబంధించినది కాదన్నారు. రచన, వైజయంతి మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లకు కర్ణాటకలో మాదిరిగా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ప్రత్యేక హౌసింగ్ కాలనీలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పొన్న శ్రీదేవి,అదనపు జిల్లా న్యాయమూర్తులు, సీనియర్ సివిల్ జడ్జిలు, జూనియర్ సివిల్ జడ్జిలు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యదర్శి, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పటిష్ట ప్రణాళిక

- వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి సమీక్ష

మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 28 (జనంసాక్షి) : మెదక్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పటిష్ట ప్రణాళిక నడుమ చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి పేర్కొన్నారు. మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ నియోజకవర్గ అభివృద్ధిపై శనివారం అదనపు కలెక్టర్ నగేష్, ముఖ్య ప్రణాళిక అధికారి , బద్రీనాథ్, ఈ.ఈ పి ఆర్ నరసింహులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్సీ నియోజకవర్గ అభివృద్ధి నిధులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు ఎమ్మెల్సీ నియోజకవర్గ అభివృద్ధి నిధులతో పటిష్ట ప్రణాళికలతో అహర్నిశలు కృషి చేస్తున్నామని ఇందుకుగాను 2021- 22, 2022- 23 సంవత్సరము గాను 5 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో 94 పనులు చేపట్టడం జరిగిందని ఇందులో సిసి రోడ్లు, భవన నిర్మాణాలు ఉన్నట్లుగా చెప్పారు. ఇప్పటివరకు 55 పనులు కంప్లీట్ చేయడం జరిగిందని, 24 పనులు వివిధ దశలో పురోగతిలో ఉన్నాయని వివరించారు. పెండింగ్ పనుల్లో వేగం పెంచాలని, వివిధ దశలలో పురోగతిలో ఉన్న పనులను వచ్చే జనవరి 2025 నెలాఖరు వరకు పూర్తి చేసే దిశగా లక్ష్యాని కనుగుణంగా పనిచేయాలి అన్నారు. 2023-24 సంవత్సరమునకు మూడు కోట్లు మంజూరైనట్లు ప్రభుత్వ మార్గదర్శకాలు వచ్చిన వెంటనే ప్రతిపాదన సిద్ధం చేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో గ్రీన్ ఫండ్ కింద 62 లక్షల నిధులు మంజూరయ్యాయని మెదక్ పట్టణంలో గాని, కొల్చారం మండలంలో నవగ్రహ వనం, నక్షత్రవనం కార్యక్రమం అమలు చేయాలని ఆలోచనతో ముందుకు పోతున్నామన్నారు. నవగ్రహ వనం అనగా 9 గ్రహాలకు సంబంధించి వివిధ చెట్లు నాటేందుకు ప్రణాళికలు రూపొందించాలని, 21 నక్షత్రాలకు గాను చెట్లు నాటి వాటి పేర్లు బోర్డులతో సహా ఏర్పాటు చేయాలని వైకుంఠ రథాలు మంజూరు చేసేందుకు కూడా పునరాలోచన చేస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

అనధికార సెలవులో అధికారులు ఉంటే వేటు తప్పదు

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వీపనగండ్ల, డిసెంబర్ 28 (జనంసాక్షి) : వీపనగండ్ల మండల కేంద్రంలో శనివారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ రవి సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యుల హాజరు పట్టికను పరిశీలించి మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు.పలు రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారులు అధికారికంగా సెలవులు పెట్టకుండా అనధికారిక సెలవుల్లో ఉంటే వెయిట్ తప్పదని వారు హెచ్చరించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని వైద్యులు సమయపాలన పాటించి ప్రజలకు వైద్య సేవలు అందించడానికి అందుబాటులో ఉండాలని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కలెక్టర్ దృష్టికి కొన్ని సమస్యలు తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతుల వెంకటరెడ్డి, ముత్యాలు, సుబ్రహ్మణ్యం తదితర నాయకులు ఉన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పర్యవేక్షించిన కలెక్టర్

మఖ్తల్, డిసెంబర్ 28 (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శనివారం ఆమె మఖ్తల్ మండలంలోని సోమేశ్వర బండ, లింగంపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న ఇళ్ళ సర్వేను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. సర్వేకు సర్వర్ సమస్య ఉంటుందని సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకురాగ, ఆఫ్ లైన్ లో దరఖాస్తుదారుల వివరాలను నమోదు చేసుకొని తర్వాత ఆన్ లైన్ చేసుకోవాలని ఆమె సూచించారు. మిగతా జిల్లాలతో పోలిస్తే మన జిల్లాలో సర్వే మందకొడిగా సాగుతుందని, సర్వే ను వేగవంతం చేసి నెలాఖరులోపు సర్వే లక్ష్యాన్ని పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
29 డిసెంబర్ 2024

బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరు కృషి చేయాలి

వనపర్తి క్రైమ్, డిసెంబరు 28 (జనంసాక్షి) : సైబర్ క్రైమ్, బాలల చట్టాలు, చైల్డ్ లేబర్, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్ సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారిక కేంద్రం ఆధ్వర్యంలో మిషన్ శక్తి లో భాగంగా శనివారం కొత్తకోట మండలం అమడబాకుల కస్తూరిబా గాంధీ పాఠశాలలో అదే విధంగా సంకిరెడ్డిపల్లి గ్రామంలోని మైనార్టీ గురుకుల ఇంటర్మీడియట్ విద్యార్థులకు భేటీ బచావో భేటీ పడావో, మహిళా చట్టాలు, టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ అవగాహన కార్యక్రమానికి జిల్లా మహిళా సాధికారిక కేంద్రం సిబ్బంది హాజరై మాట్లాడారు. విద్యార్థులకు బాల్యవివాహాలు, బాల కార్మికులు, బాలలపై జరిగే లైంగిక వేధింపులు, చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. సోషల్ మీడియాలో వాట్సాప్ ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్ ద్వారా చాలామంది సైబర్ నేరగాళ్లు ఫోన్లకు వివిధ లింకులు పంపించి అకౌంట్లో ఉన్నటువంటి డబ్బులను కాజేస్తారని తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇలాంటి సమయంలోనే విద్యార్థులు సంఘటన జరిగిన వెంబడి 1930 నెంబర్ కి కాల్ చేయడం వల్ల సైబర్ నేరాలు నుండి రక్షించబడుతుందని అన్నారు. పోక్సో చట్టం పైన విద్యార్థులు అమ్మాయిలకు ఇబ్బందుల గురి చేసినట్లయితే చట్టం ప్రకారం కఠినమైన శిక్షలు ఉంటాయని చెప్పారు. అలాగే టోల్ ఫ్రీ నెంబర్స్ 1098, 100, 181, 14567, 1930 తదితర టోల్ ఫ్రీ నెంబర్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిట్రసి సుమ, జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి, మిషన్ పరివర్తన కోఆర్డినేటర్ సాయి లీల,కొత్తకోట ఎంఈఓ కృష్ణయ్య, కేజీబీవీ టీచర్, విద్యార్థులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూమిలో అక్రమ నిర్మాణాలు

- పట్టించుకోని రెవెన్యూ అధికారులు

కీసర, డిసెంబర్ 28 (జనంసాక్షి) : దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అహ్మద్ గూడ సర్వే నంబర్ 74 అసైన్డ్ భూమిలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్న పట్టించుకోని రెవెన్యూ అధికారులు. ఈ అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు పట్టించుకునే పాపాన పోవట్లేదు. ప్రజా ప్రతినిదుల సహకారంతోనే భారీగా అక్రమ నిర్మాణాలు చురుకుగా కొనసాగుతున్నప్పటికీ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన చలనం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకుంటున్న అక్రమ నిర్మాణదారులకు అదికారులు సంపూర్ణ సహకారాలు అందిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రెవెన్యూ అధికారులు స్పందించాలి

సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించి దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో అసైన్డ్ భూమిలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలుపుదల చేసి, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఘరానా దొంగ పట్టివేత

- డీఎస్పీ నల్లపు లింగయ్య

నారాయణపేట జిల్లా బ్యూరో, డిసెంబర్ 28 (జనంసాక్షి) : నారాయణపేట జిల్లా పరిధిలో అర్ధరాత్రి సమయంలో తాళాలు వేసి ఉన్న ఇండ్లనే టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పి నల్లపు లింగయ్య తెలిపారు.నారాయణపేట జిల్లా పరిధిలో గత కొంతకాలంగా మరికల్, నారాయణపేట దామరగిద్ద, నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్, మక్తల్, కోస్గి తది తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనా లకు పాల్పడిన నేరస్తునికి సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శనివారం విలేకర్ల సమావేశంలో డి.ఎస్.పి నల్లపు లింగయ్య పోలీస్ అధికారులతో కలిసి వెల్లడించారు. నిందితుడు చాపలి భాస్కర్(35) ఉట్కూర్ గ్రామం, మండలం, నారాయణపేట జిల్లా, ప్రస్తుతం చంపాపేట, హైదరాబాద్ లో ఉంటు న్నాడని తెలిపారు. నిందితుని వద్ద నుంచి 248 గ్రాముల బంగారం (పడదొమ్మిది లక్షల నలభై వేలు), వెండి దాదాపు 1400 గ్రాములు విలువ దాదాపు (లక్ష యాభై వేల రూపాయలు),ఒక ఐరన్ రాడ్ ఒక క్యారీ బ్యాగ్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఊట్కూరు మండల కేంద్రానికి చెందిన చాపల భాస్కర్ పాత నేరస్థుదని ఇతను గతంలో మక్తల్, ఊట్కూరు, మద్దూరు తదితర ప్రాంతాల్లో రాత్రిపూట ఇంటి తాళాలు పలగగొట్టి సొమ్ము దొంగి లించిన దొంగతనం కేసులలో అరెస్ట్ కాబడి జైలుకు వెళ్ళినాడనీ తెలిపారు.అదే క్రమంలో ఇతను గతంలో తన గొంతు కోసుకొని ఆత్మహత్య ప్రయత్నం కూడా చేసినాడనీ తెలిపారు. మహబూబ్నగర్ జైల్లో ఉండగా వైద్యం నిమి త్తం ఇతని పోలీస్ ఎస్కార్ట్ మహబూబ్నగర్ జనరల్ హాస్పిటల్ కి తీసుకెళ్లగా ఇతను మహబూబ్నగర్ జనరల్ హాస్పిటల్ నుండి 2018 ఆగస్టు 10వ తారీఖున పోలీస్ ఎస్కార్ట్ నుంచి తప్పిం చుకున్నాడు. ఆ తర్వాత కొంతకాలం బెంగళూరులో ఉండి తిరిగి హైదరాబాద్కు వచ్చి అక్కడ కాటేదాన్ ఏరియాలో కొంతకాలం కూలీ పని చేసి అక్కడి నుండి హైదరాబాదులోని చంపాపేట్ ఏరియాలో గల సరస్వతి నగర్ లో నివాసం ఉంటున్నాడనీ తెలిపారు. ప్రస్తుతం అక్కడే నివసిస్తు న్నాడు.అతను తన ఖర్చుల కి డబ్బులు సరిపోకపోవ డంతో తిరిగి గత రెండు సంవ త్సరాలుగా దొంగతనాలు చేయడం మొదలుపెట్టి నారాయణపేట, మరికల్, మక్తల్, వికారాబాద్ జిల్లాలో ని కొడంగల్, బొమ్రాస్పేట్, పరిగి ఏరియాలలో చాలా దొంగతనాలకు పాల్పడినాడనీ వివరించారు. అదే క్రమంలో ఈరోజు తెల్లవా రుజామున మరికల్లో దొంగత నం చేయడానికి రాగా వాహనాల తనిఖీల్లో అనుమానా స్పదంగా కనిపిస్తే పట్టుకొని విచారించగా ఇతను నారా యణపేట, మరికల్, మక్తల్, కోస్గి కి సంబంధించిన దాదా పు 13 కేసులు రాత్రిపూట ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనాలు చేయడం జరిగిందనీ అట్టి దొంగతనాలకు సంబంధించి నిందితుని వద్ద నుండి మొత్తం సుమారు 284 గ్రాముల బంగారం, 1400 గ్రాముల వెండి అతని దొంగతనం చేయడానికి ఉపయోగించే ఒక ఐరన్ రాడ్ అతని బ్యాగును స్వాధీనం చేసుకొని నేరస్తుని రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి తెలిపారు.ఈ కేసులు చేదించడంలో బాగా పనిచేసిన మరికల్ సిఐకే. రాజేందర్ రెడ్డి, నారాయణపేట సిఐ, శివ శంకర్, మరికల్ ఎస్సై, రాములు, నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు, అలాగే మరికల్, నారాయణపేట క్రైమ్ సిబ్బందిని అయిన ఎస్. రవీందర్ నాథ్, తిరుపతి రెడ్డి, లింగమూర్తి, అంజనేయులు, రాములు లను డీఎస్పీ అభినందించి క్యాష్ రివార్డ్ ఇచ్చారు.

వెంచర్ల నిర్వాహకులపై చర్యలు తీసుకోండి

జోగిపేట, డిసెంబర్ 28 (జనంసాక్షి) : రైతులకు ఇబ్బంది కలిగించేలా విచ్చలవిడిగా వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారని వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని రైతు కడాల రాములు సంగారెడ్డి ఇరిగేషన్ సూపరిడెంట్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ ఆందోల్ నియోజకవర్గంలోని జోగిపేట మున్సిపల్ పరిధిలో గల కొత్తచెరువు తూమ్ కాలువలను మూసివేసి వాటిపై వెంచర్లు వేయడం జరుగుతుందన్నారు. దీంతో రైతుల రాకపోకల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. నీటిపారుదల విస్తీర్ణ దాదాపు(250) ఎకరాలు సాగు చేయడం జరుగుతుందని వెంచర్లు వేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. 530 సర్వే నంబర్ నుండి 62 వరకు నీటి పారకంఉంటుందని తెలిపారు. వెంటనే రైతులకు ఇబ్బంది కలిగించే నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

19వ రోజుకు సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మె

గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 28 (జనంసాక్షి) : సమ్మెలో భాగంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెలో భాగంగా శనివారము స్మృతి వనం దగ్గర 19వ రోజు తమ యొక్క సమ్మెను కొనసాగిస్తూ తమ డిమాండ్స్ నెరవేరాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని వారు కోరారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లాలో ఉన్న జడ్.పి.హెచ్.ఎస్ కోడుమూరు నుండి స్కూల్ అసిస్టెంట్ బి. నాగ శేషన్న,జోగులాంబ గద్వాల జిల్లాలోని ఉన్నత పాఠశాలలో జడ్పీహెచ్ఎస్ ఎల్కూరు, జడ్.పి.హెచ్.ఎస్ హరిజనవాడ అలంపూర్, యుపిఎస్ గుందిమల్ల ఉపాధ్యాయులు, ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు మా సమ్మెకు మద్దతు తెలిపారు.

పాలమూరు యూనివర్సిటీ బంద్ ప్రశాంతం

మహబూబ్నగర్ బ్యూరో, డిసెంబర్ 28 (జనంసాక్షి) : పాలమూరు యూనివర్సిటీ హాస్టల్ సమస్యల పై యాజమాన్య వైఖరిని ఎండగడుతూ పాలమూరు యూనివర్సిటీ ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో శనివారం యూనివర్సిటీ బంద్ ప్రశాంతంగా జరిగింది. బంద్ సందర్భంగా యూనివర్సిటీలో విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. అధికారులు విద్యార్థుల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేష్ తేజ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విద్యార్థుల సమస్యల కోసం ఏబీవీపీ నిరంతరం పోరాడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ యూనివర్సిటీ కో-కన్వీనర్ కృష్ణ కుమార్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వేణుగోపాల్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సంగీత, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ సౌమ్య, శివకుమార్, కళ్యాణి, సింధు మాధురి, విష్ణువర్ధన్, సాయి కృష్ణ, ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గచ్చిబౌలిలో 4, 5 తేదీల్లో మాస్టర్స్ అథ్లెట్ పోటీలు..

శేరిలింగంపల్లి, డిసెంబర్ 28 (జనంసాక్షి) : గచ్చిబౌలి స్టేడియంలో జాతీయ మాస్టర్స్ అథ్లెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర మాస్టర్స్ క్రీడ పోటీలు జనవరి 4,5 తేదీన నిర్వహించనున్నట్లు మాస్టర్స్ అధ్యక్షుడు మర్రి లక్ష్మణ్ రెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి కొండ విజయ్ కుమార్లు తెలిపారు. శనివారం గచ్చిబౌలిలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో నిర్వాహకులు మాట్లాడుతూ మాస్టర్స్ అథ్లెట్ పోటీలతో సీనియర్ సిటిజన్స్ 30 సంవత్సరాలు నుండి 100 సంవత్సరాల వయస్సు గల వారు క్రీడల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించే అవకాశం వుంటుందని లక్ష్మణ్ రెడ్డి, కొండ విజయ్ లు తెలిపారు. క్రీడ టోర్నమెంట్ సుమారు 1000 మంది క్రీడాకారులు పాల్గొననున్నట్లు తెలిపారు. రెండు రోజుల నిర్వహించే పోటీల్లో పాల్గొనేవారికి నిర్వాహకులు సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. రన్నింగ్, త్రో, వాకింగ్, జంపింగ్స్ ఇతర క్రీడలు నిర్వహించనున్నారు. రాష్ట్ర పోటీల్లో ప్రతిభ చూపి మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారు జనవరి చివరివారం లో కేరళ రాష్ట్రంలో నిర్వహించే జాతీయ పోటీల్లో రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాస్టర్స్ అసోసియేషన్ ప్రతినీదులు పద్మ దేవేందర్ రెడ్డి, ప్రభు, రంగా రెడ్డి జిల్లా ప్రతినిధులు నూనె సురేందర్, స్వాతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సఫాయి కార్మికులకు ఈటల దుప్పట్లు పంపిణీ

శామీర్పేట్, డిసెంబర్ 28 (జనంసాక్షి) : చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ఎంపీపీల ఫోరమ్ వ్యవస్థాపకులు బొల్లెబోయిన చంద్ర శేఖర్ యాదవ్ 80 మంది మున్సిపాలిటీ సఫాయి కార్మికులకు ఎంపీ ఈటెల చేతుల మీదుగా దుప్పట్లు పంపిణి చేశారు.శనివారం తుంకుంట మున్సిపాలిటీలో మాజీ ఎంపీపీల ఫోరమ్ వ్యవ స్థాపక అధ్యక్షులు బొల్లెబోయిన చంద్రశేఖర్ యాదవ్ గత కొద్దిరోజులుగా చలి అధికం కావడం తో తూంకుంట మున్సిపాలిటీ లోని 80 మంది సపాయి కార్మికులకు దుప్పట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ చేతుల మీదగా దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, మేడ్చల్ అర్బన్ జిల్లా ఇంచార్జ్ మల్లారెడ్డి, తూంకుంట కౌన్సిలర్లు రాజు యాదవ్, పాండు, ప్రధ్యుమ్న యాదవ్, మహేష్ యాదవ్, గుండ్ల పోచంపల్లి కౌన్సిలర్ మల్లికార్జున్, మాణిక్ రెడ్డి, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభానికి చర్యలు

- వైద్య సేవల నిలిచిపోవడం పట్ల ఆవేదన
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రితో చర్చకు ఎంపీ ఈటల హామీ

అల్వాల్, డిసెంబర్ 28 (జనంసాక్షి) : మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ శనివారం అల్వాల్ ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి, ప్రారంభం ఆలస్యంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్మాణం పూర్తయి ఏడెనిమిది నెలలు గడిచినా ఆసుపత్రి ప్రారంభం కాకపోవడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికులతో మాట్లాడిన ఈటల, ఈరోజే వైద్య ఆరోగ్యశాఖ మంత్రితో చర్చించి ఆసుపత్రిని త్వరలో ప్రారంభించే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు."ఇప్పటివరకు కాంట్రాక్టర్ బిల్లులు చెల్లించకపోవడం, రాజకీయ పట్టింపుల వల్ల పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందడం నిలిచిపోయింది. అయితే దీన్ని త్వరలోనే సరిచేస్తాం. స్టాఫ్ నియామకంతో పాటు పరికరాలు కూడా అందుబాటులోకి తెచ్చి ఆసుపత్రిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు.

తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వాలని దాడులు

- పలువురికి తీవ్ర గాయాలు

మల్దకల్, డిసెంబర్ 28 (జనంసాక్షి) : తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వాలని ఇరువురు కుటుంబాల మధ్య వాగ్వివాదంతో దాడులకు దారీ తీసింది.డబ్బులు ఇవ్వకపోవడంతో కట్టెలతో దాడులకు పాల్పడగా పలువురికి గాయాలయ్యాయి. ఈ దాడులో ఓ మహిళకు తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వివరాల్లోకెళ్లితే మల్దకల్ మండలం పావనంపల్లి గ్రామానికి చెందిన పరుశరాముడు అన్న తెలుగు తిమ్మప్ప తన సమీప బంధువైన రాజప్పతో కొన్నేండ్ల క్రితం రూ.30వేలు బదులుగా తీసుకున్నాడు.మూడేండ్ల క్రితం తెలుగు తిమ్మప్ప మృతి చెందాడు.తిమ్మప్ప తీసుకున్న డబ్బులు తిరిగి చెల్లించాలని రాజప్ప కుటుంబ సభ్యులు తరుచు పరుశరాముడు కుటుంబ సభ్యులతో గొడవ పడేవారు.ఈ క్రమంలో శుక్రవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో పరుశరాముడు కుటుంబ సభ్యులపై రాజప్ప, అతని కుటుంబ సభ్యులు కట్టెలతో దాడికి పాల్పడారు. ఈ దాడుల్లో పరుశరాముడుతో పాటు తల్లి సరోజమ్మలకు తీవ్రగాయాలయ్యాయి. పరుశరాముడు కుటుంబ సభ్యులైన పుణ్యవతి, సరస్వతి, రాఘవేంద్రలు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని వైద్యం కోసం గద్వాల ఆసుపత్రికి తరలించారు. సరోజమ్మ పరిస్థితి విషమంగా ఉండటంతో కర్నూల్ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బాధితుడు పరుశరాముడు మల్దకల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో మల్దకల్ పోలీసులు రాజప్ప, బీసన్న, వారి కుటుంబ సభ్యులు ఆంజనేయులు, శివకృష్ణ, రేణమ్మ, జయలక్ష్మి, మహేశ్వరిలపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నందీకర్ తెలిపారు.

త్వరలో బీసీల రాజకీయ పార్టీ

- మేధోమధనం సమావేశంలో తీర్మానం

తాండూరు, డిసెంబర్ 28 (జనంసాక్షి) : హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జాతీయ సామాజిక న్యాయవేదిక మరియు బిసి రాజకీయ ఫ్రంట్ సంయుక్తంగా తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్ రావు అధ్యక్షతన నిర్వహించిన బీసీల మేధోమధనం సమావేశానికి తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి వివిధ యూనివర్సిటీల నుంచి ప్రొఫెసర్ విద్యావేత్తలు సంఘసంస్కర్తలు కుల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు బీసీ యువ నేతలు ప్రజా నాయకులు తదితరులు పాల్గొని రాబోయే రోజుల్లో బీసీకు ప్రాధాన్యత దక్కాలంటే బీసీలకు రాజకీయ పార్టీ అవసరమని త్వరలోనే ఒక రాజకీయ పార్టీ ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఈ సమావేశంలో తాండూర్ నియోజకవర్గ బీసీ సంఘం కన్వీనర్ మరియు జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ పాల్గొని రాబోయే రోజుల్లో బీసీ రాజకీయ పెద్దలు ఎలాంటి నిర్ణయం తీసుకున్న మా వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, బీసీలకు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా ఎదిగేందుకు గ్రామస్థాయి నుంచి మేధోమధనం లాంటి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ బీసీ నాయకులు గడ్డం వెంకటేష్ ,గిరిజాపురం రమేష్ ,శ్రీధర్, సయ్యద్ వివేక్ తదితరులు పాల్గొన్నారు.

నో సండే నో హాలిడే

పేట మున్సిపాలిటీలో సర్వే తీరుపై కలెక్టర్ అసహనం

నెలాఖరు లోపు ఇళ్ల సర్వేను నెలాఖరులోపు పూర్తి చేయాలి

నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి)

: నారాయణపేట మున్సిపాలిటిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే పట్ల జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ నెల 29 సండే నో హాలిడే అని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సర్వే సిబ్బంది కి తేల్చి చెప్పారు. నారాయణపేట జిల్లా కేంద్ర మున్సిపా లిటీ పరిధిలోని 7,8 వార్డు లలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను శనివారం కలెక్టర్ పర్యవేక్షించారు.ముందుగా 8 వ వార్డు అశోక్ నగర్ లో పరిశీలనకు వెళ్లిన కలెక్టర్ సర్వే ఎందుకు వేగంగా చేయడం లేదని వార్డు ఆఫీసర్ ను ప్రశ్నించా రు. సర్వర్ రావడంలేదని వార్డ్ ఆఫీసర్ చెప్పడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశా రు. జిల్లా సరిహద్దులో గల కృష్ణ, మాగనూరు లాంటి ప్రాంతాలలో సర్వే సమస్య లేదని, జిల్లా కేంద్రంలోనే సర్వ ర్ ఎందుకు రావడం లేదన్నా రు. కారణాలు చెప్పకుండా సర్వేను వేగంగా చేపట్టాలని ఆదేశించారు. వలస వెళ్లిన వారికి ఫోన్ ద్వారా సమాచా రం ఇచ్చి వారిని ఇక్కడికి రప్పించి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. మారుమూల ప్రాంతాలలో సర్వేను ఉదయం 7 గంట లకు ప్రారంభిస్తే, మున్సిపా లిటీలో వార్డు ఆఫీసర్లు ఉదయం 10 గంటల తరవా తే సర్వేకు వెళ్తున్నారని, ఎవరెవరు ఎప్పుడు సర్వేకు వెళ్తున్నారో తాను ఆన్ లైన్ లో చూస్తూనే ఉన్నానని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ ప్రాంతాలలో ఉదయం 6 గంటల నుంచే సర్వే ప్రారం భించాలని, ఆ సమయంలో దరఖాస్తుదారులు అందు బాటులో ఉంటారని సర్వర్ సమస్య కూడా ఉండదని కలెక్టర్ తెలిపారు. వార్డుల వారీగా సర్వే రిపోర్ట్ ను చూసిన కలెక్టర్ పట్టణంలోని వార్డులలో సర్వే
ఇంత నెమ్మ దిగా జరుగుతుంటే మీరేం చేస్తున్నారని మున్సిపల్ కమిషనర్ సునీత పై అసహ నం వ్యక్తం చేశారు. లోయెస్ట్ పర్ఫామెన్స్ ఉన్న వార్డు అధి కారులకు మెమోలు జారీ చేయాలని కమిషనర్ ను ఆదేశించారు. అనంతరం 7 వ వార్డు పరిధిలోని భీమండి కాలనీలో కొనసాగుతున్న సర్వేన పరిశీలించిన కలెక్టర్ ఆ వార్డు సర్వే కేవలం 20 శాతం ఉండటంపై కమిషనర్, వార్డ్ ఆఫీసర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా మున్సిపాలిటీల కంటే జిల్లా కేంద్రంలోని మున్సిపాలి టీలోనే నెమ్మదిగా సాగుతుం దని, వేగం పెంచాలన్నారు. ఈనెల 29 సండే అయినా నో హాలిడే అని రెండు రోజుల్లో సర్వే వంద శాతం పూర్తయ్యేలా చూడాలని కమిషనర్, సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.

సీఎంఆర్ బియ్యం డెలివెరీలో వేగం పెంచాలి

రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 28 (జనం సాక్షి):

సిఎంఆర్ బియ్యం డెలివెరి వేగం పెంచాలని అదనపు కలెక్టర్ నగేష్ రైస్ మిల్లర్స్ ను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం సిఎంఆర్ బియ్యం డెలివెరి పురోగతి పై జిల్లాలోని రైస్ మిల్లర్స్ తో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మిల్లర్లు వానాకాలం 2023-24 బియ్యం డెలివెరిని ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపల 100% పూర్తి చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. యాసంగి 2023-24 సీజన్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి 2,52,013 మెట్రిక్ టన్నుల ధాన్యం జిల్లాలోని 67 రైస్ మిల్లులకు కేటాయించటం జరిగిందని, ఇందుకు గాను 1,70,856 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రభుత్వానికి అందజేయాల్సి ఉంది అని తెలిపారు. ఇందులో ఈ రోజు నాటికి 99,339 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రభుత్వానికి మిల్లర్లు అందజేశారని, ఇప్పటికే 58% టార్గెట్ పూర్తి చేశారని, మిగిలిన 42% టార్గెట్ పూర్తి చేయటానికి 71,517 మెట్రిక్ టన్నుల బియ్యం గడువులోపల ప్రభుత్వానికి అందజేయాలని రైస్ మిల్లర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు గాను ప్రభుత్వం 25 జనవరి, 2025 నాటికి 100% టార్గెట్ పూర్తి చేయాలని, అందుకు తగిన చర్యలు
తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశం లో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ చంద్రపాల్ జిల్లా మేనేజర్, పౌర సరఫరాల హరికృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి సురేశ్ రెడ్డి, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు చంద్రపాల్, జిల్లా రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

పాడి రైతుల అభివృద్ధికి కృషి

రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు మల్లేశ్వరి

నర్సాపూర్,డిసెంబర్28(జనం సాక్షి)

అధిక పాల ఉత్పత్తితో పాడి రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు తెలంగాణ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ ఇంచార్జి ముఖ్య కార్య నిర్వహణ అధికారి మల్లేశ్వరి అన్నారు. శనివారం నర్సాపూర్ మండలంలోని రాంచెర్రాపూర్ లో జిల్లా పశు గణాభివృది సంస్థ, పశుసంవర్ధక శాఖ ల ఆధ్వర్యంలో ఉచిత పరిశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రానికి రూ 2 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. ఇట్టి నిధులతో తెలంగాణలోని 33 జిల్లాలలో మేలు జాతి ఆడదూడల సంతానాన్ని పెంచేందుకు ఉచిత పశువైద్య శిబిరాల ద్వారా ఎదకు వచ్చిన ఆడ దూడలకు కృతిమ గర్భాధరణ చేసి మేలు జాతి ఆడదూడల సంతానాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. పాడి రైతులకు అవగాహన కల్పించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం ద్వారా మేలు జాతి ఆవుదూడల సంతానాన్ని పెంపొందించేందుకు తెలంగాణ వ్యాప్తంగా ప్రతి మండల ప్రాథమిక పశు వైద్య కేంద్రాలు,
ఉప కేంద్రాలు, గోపాల మిత్రులకు లింగనిర్ధారిత వీర్య నాలికలను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.పాడి రైతులు ఎదకు వచ్చిన తమ పశువులను 12 నుండి 24 గంటల లోపు సమీపంలోని పశు వైద్యశాలలు, ఉప కేంద్రాలు, గోపాల మిత్రులను కలిసి కృత్తిమ గర్భాదరణ చేయించుకోవాలని రైతులకు సూచించారు. ప్రతి పాడి రైతు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని మేలు జాతి ఆడదూడలను పొంది అధిక పాల ఉత్పత్తితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఉచిత పశు వైద్య శిబిరంలో మేలు జాతి ఆడ దూడల ప్రదర్శన రైతులను ఆకట్టుకుంది. పశువులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి వెంకటయ్య, ఉమ్మడి జిల్లా పశుసంవర్ధక శాఖ ఈఓ రాంజీ, నర్సాపూర్ ఏడి డాక్టర్ జనార్ధన్, పశు వైద్యులు సౌమిత్, స్వప్న, ప్రియాంక, గోపాలమిత్ర సూపర్వైజర్లు సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, గోపాల మిత్రులు రఘువీర్ శ్యాం, రామకృష్ణ, ప్రకాష్, లక్ష్మీ నరసయ్య, వెంకట్, విఠల్, వీరేష్ పాల్గొన్నారు.

10 మందికి సీఎం సహాయనిధి అందజేత

న్యాల్ కల్, డిసెంబర్ 28, (జనం సాక్షి)

: అనారోగ్యంతో పలు ప్రైవేట్ ఆస్పత్రులు చికిత్సలు పొందిన అర్హులైన పలువురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధిని అందజేశారు. శనివారం జహీరాబాద్ పట్టణంలోని మాజీ మంత్రివర్యులు, జహీరాబాద్ అధికార పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చంద్రశేఖర్ చొరవతో లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నియోజకవర్గంలోని జహీరాబాద్, న్యాల్ కల్, ఝరాసంఘం, కోహీర్, మొగుడంపల్లి మండలాల్లోని తొమ్మిది గురు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ:60 వేలు, మరో ఓ లబ్ధిదారుడికి రూ:49 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆర్థిక సాయం అందజేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో న్యాల్ కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి.శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, న్యాల్ కల్ మండలానికి చెందిన పార్టీ శ్రేణులు శ్రీనివాస్ రెడ్డి, శామెల్, బలరాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుల సర్వే నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలి

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

వీపనగండ్ల డిసెంబర్ 29 జనం సాక్షి

వీపనగండ్ల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వేను కలెక్టర్ ఆదర్శ సురభి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విధుల్లో పాల్గొనకుండా అనధికారిక సెలవుల్లో ఉంటున్న పంచాయతి కార్యదర్శులపై, ఇతర సిబ్బందిపై సస్పెన్షన్ వేటు వేయాలని ఆదేశించారు. ఎంపీడీవోలు,ఎమ్మార్వోలు ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ప్రతిరోజు పర్యవేక్షించాలని చెప్పారు. సర్వే చేస్తున్న సిబ్బంది వద్ద తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు సంబంధించిన ఇండ్ల జాబితా ఉండాలి జాబితా ప్రకారమే సర్వే చేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వహించే వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారికి కలెక్టర్ సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగంగా పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని చెప్పారు.ప్రతిరోజు సర్వే సిబ్బంది తమకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.శ్రీనివాసులు, తహసిల్దార్ సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి టోల్గేట్ వాహనదారుల నెత్తిన యమపాశం

కాటారం డిసెంబర్28 (జనంసాక్షి)

కాటారం భూపాలపల్లి నేషనల్ హైవే 353(సీ) రహదారి మేడిపల్లి వద్ద ఏర్పాటుచేసిన టోల్ గేట్ సమస్యలకు నిలయంగా మారింది. నేషనల్ హైవేపై ఉన్న టోల్గేట్ ఇరుకుగా ఉండడంతో భారీ వాహనాలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ టోల్గేట్ ప్రారంభం నుండి నిత్యం సమస్యలకు నిలయంగా మారింది. అంతర్రాష్ట్ర రహదారి కావడంతో వందల సంఖ్యలో భారీ వాహనాలు ఎత్తైన లోడులతో వస్తుండడంతో టోల్గేట్ ఇరుకుగా ఉండడంతో లారీ ల క్యాబిన్ లు ధ్వంసం అవుతున్నట్లు డ్రైవర్లు పేర్కొంటున్నారు. నేషనల్ హైవే అయినప్పటికీ రహదారి మొత్తం గుంతలతో పాటు, ఎడ్ల బండి వెళ్లే రహదారి ఉండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. టోల్గేట్ యజమాన్యం సరైన వసతులు కల్పించకుండానే శర వేగంగా టోల్గేట్ ప్రారంభించి అధిక రేరెట్లు వసూలు చేస్తున్నారు. ఈ రహదారి వెంబడి నిత్యం బొగ్గు టిప్పర్లు, భారీ ఇసుక లారీలు, కంకర, ఐరన్, మిషనరీ తో వెళ్లే వాహనాలు ఇరుకుగా రహదారి ఉండడంతో క్యాబిన్ లతోపాటు టైర్లు పగులుతున్నాయని డ్రైవర్లు పేర్కొంటున్నారు. శనివారం టోల్గేట్ ద్వారా తాడిచర్ల ఓపెన్ కాస్ట్ నుండి బొగ్గు లోడుతో వెళుతున్న లారీ టైర్లు పలగడంతో డ్రైవర్ అనేక ఇబ్బందులకు గురైనాడు. నేషనల్ హైవే అధికారులు స్పందించి వసతులు ఏర్పాటుతోపాటు భారీ వాహనాలకు ఇబ్బంది కలగకుండా చూడాలని లారీ డ్రైవర్లు పేర్కొంటున్నారు

టోల్ గేట్ వద్ద ఇరుకుగా రహదారి

భారీ వాహనాలకు తప్పని తిప్పలు

ఇరుకు దారితో బ్లాస్ట్ అవుతున్న లారీ టైర్లు

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించాలి

నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం త్వరగా అందించేందుకు సీ సెక్షన్,పోలీసు శాఖ అధికారులు సమన్వయంతో కృషి చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ఎస్సీ ఎస్టీ కేసులను పోలీసు అధికారులు సీరియస్ గా తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించి బాధితులకు నష్టపరిహారం అందించడంలో ఆలస్యం ఎందుకు జరుగుతుందని సి సెక్షన్ సిబ్బందిని కలెక్టర్ ప్రశ్నించారు.బడ్జెట్ రాలేదని, ప్రతిపాదనలు పంపించడం జరిగిందని సి సెక్షన్ అధికారి తెలిపారు. బడ్జెట్ వచ్చిన వెంటనే రెండు వారాలకోసారి నష్టపరిహారం చెల్లింపు సిబ్బంది దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. డి.ఎస్.పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ.. జిల్లాలోని పోలీస్ స్టేషన్ ల వారీగా నమోదైన ఎస్సీ ఎస్టీ కేసుల నమోదు, వివిధ స్థాయిల్లో ఉన్న కేసుల వివరాలను వెల్లడించారు.2022 లో 7 పెండింగ్ కేసులు ఉన్నాయని, 2023 లో 8 పెండింగ్ కేసులకు సంబంధించి నష్టపరిహారం అందలేదని డిఎస్పి తెలపగా, కేసు నమోదు అయిన వెంటనే బాధితుల అకౌంటు డీటెయిల్స్ ఇవ్వాలని సి సెక్షన్ అధికారిని డిఎస్పీ కోరారు. ఇక 2024 లో మొత్తం 30 కేసులు ఎఫైర్ అయ్యాయని, వివిధ దశలలో ఉన్నాయని డీఎస్పీ వివరించారు. సమావేశంలో దళిత సంఘం నాయకుడు మాట్లాడుతూ..1994లో జిల్లా కేంద్రం సమీపంలోని ఎర్రగుట్ట వద్ద దళితులకు ఇచ్చిన భూమి పట్టాలలో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. ఈ విషయం గత సమావేశంలో కూడా దృష్టికి తీసుకు వచ్చారని వాటి వివరాలు సేకరించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డిఓ, తహసిల్దార్ కు సూచించారు. మరో దళిత సంఘం నాయకుడు కిష్ట్యా నాయక్ మాట్లాడుతూ నారాయణపేట మండలంలోని పలు గిరిజన తండాలకు కలిపి ఓకే మిషన్ భగీరథ ట్యాంకు ద్వారా నీటి సరఫరా చేయడం వల్ల తండాలలో నీటి సమస్య తలెత్తిందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ మిషన్ భగీరథ ఈ ఈ కి తెలిపి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలో సేవాలాల్ భవన నిర్మాణం చేపట్టని కారణంగా నిధులు వెనక్కి వెళ్ళిపోయాయని కిష్ట్యా నాయక్ తెలపడంతో, పరిశీలించాలని ట్రైబల్ వెల్ఫేర్ అధికారికి కలెక్టర్ సూచించారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని గిరిజన తండాలలో బాల్యవివాహాలు జరుగుతున్నాయని కిష్ట్యా నాయక్ కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో స్పందించిన కలెక్టర్ తండాలలో బాల్యవివాహాలను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని బి డబ్ల్యు ఓ జయను ఆదేశించారు. విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని దళిత సంఘం నాయకులు సమావేశంలో కలెక్టర్ ను కోరారు. ఈ సమావేశంలో రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ బేన్ షాలం, ఆర్డీవో రామచంద్రనాయక్, సాంఘిక సంక్షేమ అధికారి ఉమాపతి, జిల్లా వైద్యాధిక శాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, డిపిఆర్ఓ ఎంఏ రషీద్, తదితరులు పాల్గొన్నారు.

నేడు హద్నూర్ లో జమీయాతే హింద్ మహాసభ

హాజరుకానున్న హజ్రత్ మౌలానా సయ్యద్ అజహర్ మదని

న్యాల్ కల్, డిసెంబర్ 28, (జనం సాక్షి) :

సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, హద్దునూర్ గ్రామంలో జరుగనున్న "జమాతే ఉల్మ్ హింద్" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజ్రత్ మౌలానా సయ్యద్ అజహర్ మదని హాజరు కానుండడంతో నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేశారు. నెల 29, ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగే కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించనున్నారు. మహమ్మద్ ప్రవక్త బోధనలు, ఖురాన్ విశిష్టతను భక్తులకు మార్గదర్శనం చేయనున్నారు. కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రవక్త భక్తులతో పాటు జహీరాబాద్ నియోజకవర్గంలోని మహమ్మద్ ప్రవక్త భక్తులు హాజరుకానున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పలువురు నిర్వాహక భక్తులు తెలిపారు.

తిరుగులేని నేతగా జనసేనాని

అమరావతి:డిసెంబర్ 28, (జనం సాక్షి) :

ఈ యేడాది ఎన్నికల్లో అసలుసిసలు హీరోగా పవన్ కళ్యాణ్ అవతరించయారు. గత ఎన్నికల్లో ఒక్కటంటే ఒక్కసీటు గెలిచిన జనసేన..ఈ యేడాది సార్వత్రిక ఎన్నికల్లో విజృంభించింది. దీంతో పవన్ కళ్యాణ్ తిరుగులేని నేతగా ఎదిగారు. ఓ రకంగా చెప్పాలంటే ఎపిలో బలమైన నేతగా పవన్ అవతరించారు. అలాగే ఆయన డిప్యూటి సిఎంగా ప్రజాసమస్యలపై స్పందిస్తూనే, పరిష్కిరం కోసం చేస్తున్న కృషి ప్రజల్లో నిజమైన నేతగా నిలుపుతోంది. తిరుమల లడ్డూ వ్యవహారంతో హిందువుల్లో బలమైన ప్రశ్నించే నేతగా ఎదిగారు. దీంతో దేశ ప్రజల దృష్టిని కూడా పవన్ కళ్యాణ్ ఆకర్షించారు. పవన్ కళ్యాణ్ మాత్రం సనాతన ధర్మాన్ని రక్షించుకోవల్సిన అవసరం ఉందని, తమ పార్టీ సనాతన ధర్మ పరిరక్షణకు కృషిచేస్తుందని బహిరంగంగా ప్రకటించడంతో పాటు తిరుపతిలో ఓ సభ ఏర్పాటుచేసి డిక్లరేషన్ ప్రకటించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
29 డిసెంబర్ 2024

భారతదేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులది ముఖ్య భూమిక

- తెలంగాణ శాసన మండలి గుత్తా సుఖేందర్ రెడ్డి చైర్మన్

నల్గొండ బ్యూరో, డిసెంబర్ 28 (జనంసాక్షి) : దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ముఖ్యభూమికను పోషిస్తున్నారని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. అదేవిధంగా విద్యా వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంలో, రాష్ట్రాల అభివృద్ధి చెందడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు.నల్గొండ పట్టణంలోని లక్ష్మి గార్డెన్స్ లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) రాష్ట్ర మహాసభలు జరిగాయి.ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ పేదరికనిర్మూలన ఒక్క విద్యాభివృద్ధి ద్వారనే సాధ్యమవుతుందన్నారు. కుటుంబంలో ఒక వ్యక్తి మంచిగా చదువుకుంటే,ఆ కుటుంబంలోని మిగతా వాళ్ళందరూ కూడా ఆ వైపు ప్రయాణం చేసేటటువంటి సందర్భము ఉంటుందని వివరించారు.తెలంగాణలో దాదాపు 26 వేల పాఠశాలలు ఉన్నాయని,దాదాపు ఒక లక్ష ఇరవై అయిదు వేలకు పైగా ఉపాధ్యాయులు ఉన్నరని కానిసంవత్సరానికి,సంవత్సరానికి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివేవారి సంఖ్య గణనీయంగా తగ్గుతుందని,ఇది చాలా సిరియస్ గా తీసుకొవాల్సిన విషయని ఆయన ప్రభుత్వానికి సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఎందుకు విద్యార్థుల సంఖ్య తగ్గుతుందనే అంశంపై మనమందరం ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అది ప్రభుత్వ లోపమా లేక నిర్వహణ లోపమా,అని ప్రశ్నించారు.జిల్లా విద్యాశాఖ అధికారుల కొరత కావచ్చు, మండల విద్యాధికారుల కొరత కావచ్చు,ఉన్నవారు సరియైన బాధ్యతలు నిర్వహించకపోవడం కావచ్చు.ప్రభుత్వం సరైన విధంగా శ్రద్ధ చూపకపోవడం కావచ్చు.రకరకాల కారణాల వల్ల డ్రాప్ అవుట్స్ సంఖ్యా రోజురోజుకు పెరుగుతుందని దిన్ని ఏ విధంగా తగ్గించగలుగుతామనే అంశంపై చర్చించవలసిన అవసరం ఉందన్నారు.ఈ సంవత్సరం ప్రభుత్వం డీఎస్సీ ద్వారా 10వేల పైచిలుకు ఉపాధ్యాయుల నియామకం చేసిందని అదే విధంగా మోడల్ స్కూల్స్‌లో కూడా మరో 10 వేల మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని, అలాగే చాలా కాలంగా పెండింగ్లో ఉన్న ప్రమోషన్లు ఇచ్చి,స్పౌస్ కోటాలొ బదిలిలను కూడా చేయడం జరిదిందన్నారు.ఇవే కాకుండా ఇంకా పలు ఉపాధ్యాయుల సమస్యలు సర్కార్ దృష్టికి తీసుకురావడం జరిగిందని వాటన్నింటిని పరిష్కరించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.ఉపాధ్యాయులు కూడా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని ప్రభుత్వానికి సహకరించి విద్యార్థుల,రాష్ట్ర భవిష్యత్తు కోసం మరింత బాధ్యతాయుతంగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కొరారు. గత ఏడాది కాలంలో ఈ ప్రభుత్వం ఉపాధ్యాయుల కోసం చేయవలసిన కార్యక్రమాలను అన్నింటిని దాదాపుగా పూర్తిచేసిందన్నారు.డి ఎ,లు,పి ఆర్ సి ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు.ఈ సంవత్సరం ప్రభుత్వం పేద విద్యార్థులకు కోసం డైట్ చార్జీలను,కాస్మోటిక్ చార్జీలను గతంలో ఎన్నడు లేని విధంగా 40 శాతం వరకు పెంచడం జరిగిందని ఇలా ప్రభుత్వం చేయగలిగినంతగా చేస్తుందని,అయినా ఇంక చాలా సమస్యలు వ్యవస్థలో కనిపిస్తున్నాయని వీటన్నింటినీ అంచలంచలుగా పరిష్కరించవలసిన అవసరం, బాధ్యత ప్రభుత్వం పైన ఉందని అందుకోసం ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నరని వివరించారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ప్రభుత్వాన్ని నిందిచడం కరెక్టు కాదన్నారు. విధులు నిర్వహించే సిబ్బంది కారణంగా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దృశ్య శ్రవణ విద్య లాంటి పథకాల కోసం టీవీలను, టేప్ రికార్డులు లాంటి వాటిని పంపిణీ చేస్తే,కొంతకాలం తర్వాత అవి కనిపించే పరిస్థితి లేదు,అంటే భద్రత,బాధ్యత లేకుండా పోయిందనే విషయం ఉదహరణగా వివరించారు.ఉద్యమాల జిల్లాగా పేరు పొందిన నల్లగొండ జిల్లాలో అక్షరాస్యత శాతం కేవలం 66.6 శాతం మాత్రమే ఉందనే విషయాన్ని గుర్తు చేస్తు,నేరేడు గొమ్ము,డిండి లాంటి ప్రాంతాలలో అక్షరాశ్యత మరీ తక్కువగా 44 శాతం మాత్రమే ఉండడం శోచనీయమన్నారు.మారు మూల ప్రాంతలకు వెళ్లి పనిచేయాడానికి నేటి ఉద్యోగులు అసక్తిని చూపడంలేదన్నారు.తాను ఎంపీగా ఉన్న సమయంలో దేవరకొండ మండల పరిషత్ సభలకు హాజరైతే 228 పోస్టులకు,148 పోస్టులు ఖాళీలుగా ఉన్నాయని విద్యాశాఖ అధికారులు చెబుతునే ఉండెవారని చెప్పారు.యూ టిఎఫ్ ఉపాధ్యాయ సంస్థలో ఉన్న ఉపాధ్యాయులు క్రమశిక్షణతో పని చేస్తారని నమ్మకం ఉందని,విద్యా వ్యవస్థ భవిష్యత్తుతో పాటు మన విద్యార్థుల భవిష్యత్తు మనపైనే ఆధారపడి ఉందని మనం గుర్తించాలని సూచించారు.ఎమ్మెల్సీ నర్సి రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని విద్యా వ్యవస్థ మీద ఒక పుస్తకం రచించి శాసనమండలిలో సభ్యులందరికీ, ప్రభుత్వానికి కూడా అందించారని,అలాగే సమస్యల పరిష్కారానికి ఏ విధంగా ప్రభుత్వం ముందడుగు వేయాలని సూచనలు సైతం ఆయన ఆ పుస్తకంలో సూచించారని త్వరలోనే ఆ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకం ఉందన్నారు.రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యల పైన నర్సిరెడ్డి గణాంకాలతో సహా సభలో ప్రస్తావిస్తారని ఆయన్ని అభినందించారు.అలుగుబెల్లి నర్సిరెడ్డి లాంటివారని చట్టసభలకు ఎన్నుకొవాడం చాలా అవసరమని తెలిపారు.ఏ పార్టీలతో సంబంధం లేని పదవిలో ఉన్నందున ఈ విషయంలో ప్రస్తావిస్తున్నానని స్పష్టతను ఇచ్చారు.రాష్ట్రంలో దాదాపు 5000 నుండి 6 వేల పాఠశాలలు మూతపడుతున్నాయని అలా జరగకుండా చూడల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు.యుటిఎఫ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ప్లాట్ ఫారంపై 12కిలోల గంజాయి

- రూ. 2 లక్షల విలువ గల గంజాయి, మద్యం స్వాదీనం
- జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి

తాండూరు, డిసెంబర్ 28 (జనంసాక్షి) : పట్టణంలోని రైల్వే స్టేషన్ రెండో ప్లాట్ ఫారం పై 12 కిలో గంజాయి బస్తాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం తాండూరు పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి పట్టుబడిన రెండు ఘటనలకు సంబంధించిన వివరాలను జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. డిసెంబర్ 31, నూతన సంవత్సరం వేడుకల నేపథ్యంలో రైళ్ల మార్గంలో అక్రమ మద్యం, డ్రగ్స్, గంజాయి రవాణా జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. పక్కా సమాచారంతో శుక్రవారం రాత్రి వికారాబాద్ రైల్వే స్టేషన్‌లో గోవా నుంచి వస్తున్న వాస్కోడిగామ ఎక్స్ప్రెస్ రైళ్లో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ తనిఖీల్లో నాన్ డ్యూటీ పేయిడ్ ఉన్న 95 గోవా మద్యం బాటిళ్లను స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా శనివారం తాండూరు పట్టణంలోని రైల్వే స్టేసన్‌లో భువనేశ్వర్ నుంచి ముంబయి వెళుతున్న కోణార్క్ ఎక్స్ప్రెస్ రైళ్లో తనిఖీలు చేయడం జరిగిందని, ఈ తనిఖీల్లో ఏమి లభించలేదన్నారు. కాని, 2వ నెంబర్ ప్లాట్ ఫారమ్ పై గుర్తు తెలియని వ్యక్తులు వదిలేసిన గంజాయి బస్తాలను గుర్తించడం జరిగిందన్నారు. 2 కిలోల బ్యాగులతో ఆరు బ్యాగుల్లో మొత్తం 12 కిలోల బస్తాలను గుర్తించి స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ తనిఖీల్లో పట్టుబడిన గోవా మద్యం బాటిళ్ల విలువ రూ.లక్ష, గంజాయి బస్తాల విలువ రూ. 1లక్ష మొత్తం రూ.2లక్షల వస్తువులను స్వాదీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితులు ఎవరు పట్టుబడలేదని, ఈ మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ సీఐ శ్రీనివాస్, తాండూర్ ఎక్సైజ్ బాలగంగాధర్, వికారాబాద్ ఎస్ఐ వీరాంజనేయలు, సిబ్బంది పాల్గొన్నారు.

రామయ్యకు రూ.40 లక్షల విలువైన రత్నాంగి కవచాలు వితరణ

భద్రాచలం, డిసెంబర్ 28 (జనంసాక్షి) : భద్రాద్రి రామయ్యకు రూ.40 లక్షల విలువైన,51 వేల రత్నాలు పొదిగిన రత్నాంగి కవచాలను హైదరాబాద్‌కి చెందిన పిన్నమనేని బాలమురళీకృష్ణ, శాంతి దంపతులు సమర్పించారు. శనివారం యాగశాలలో సంప్రోక్షణ కార్యక్రమాలను పూర్తి చేసి, అధికారికంగా ఆలయ ఈవో ఎల్ రమాదేవికి రత్నాంగి కవచాలను సమర్పించారు. ఆదివారం స్వామివారి అభిషేకం అనంతరం భక్తులందరూ రత్నాంగి కవచాలతో అలంకరించిన సీతారాములను దర్శించుకునేందుకు ఆలయ ఈవో రమాదేవి ఏర్పాట్లు చేస్తున్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- దళారులు డబ్బులు అడిగితే ఇవ్వొద్దు
- రాష్ట్ర హౌసింగ్ ఎండీ గౌతమ్

బూర్గంపహాడ్, డిసెంబర్ 28 (జనంసాక్షి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరుగుతుందని రాష్ట్ర హౌసింగ్ ఎండీ వీపీ గౌతమ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చేపలగడ్డలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆయన పరిశీలించారు. యాప్ ద్వారా సర్వే చేస్తున్న తీరును అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు పారదర్శకంగా సర్వే జరగాలన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల వివరాలను మొబైల్లో ఇంటింటి సర్వే చేపట్టడం జరుగుతుందని, ఈ సర్వేలో లబ్దిదారుల వివరాలు పూర్తిగా నమోదు చేయాలన్నారు. సర్వే సమయంలో క్షేత్రస్థాయిలో భూమి విస్తీర్ణం సైతం ఖచ్చితంగా అంచనా వేయాలని సర్వే సిబ్బందికి సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తామని ఎవరైనా దళారులు ప్రజలను డబ్బులు అడిగితే ఎవరూ ఇవ్వొద్దన్నారు. ప్రభుత్వం అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తుందన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాహుల్, హౌసింగ్ శాఖ పీడీ శంకర్. అదనపు కలెక్టర్ వేణుగోపాలరావు, ఎంపీడీవో జమలారెడ్డి, తహశీల్దార్ ముజాహిద్, పంచాయతీ కార్యదర్శి బిందూష, ఆరఐ నర్సింహారావు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భద్రాద్రిలో నేటి నుంచి నెహ్రూ కప్ సంబురాలు

భద్రాచలం, డిసెంబర్ 28 (జనంసాక్షి) : భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో 29వ క్రికెట్ పోటీలను ఆదివారం నుండి ప్రారంభించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తాళ్లూరి పంచాక్షరయ్య ట్రస్ట్, ఐటిసి పి.ఎస్.పి.డి. బత్తినేని ప్రకాష్, డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల, పాకాల దుర్గాప్రసాద్ ల సౌజన్యంతో పట్టణ ప్రముఖుల సహకారంతో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, వాతాడి దుర్గా అశోక్ లు తెలిపారు. 1994లో నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించగా నాటి నుంచి నేటి వరకు నిరాటంకంగా కొనసాగుతూ 29వ సంవత్సరం కూడా నెహ్రూ కప్ క్రికెట్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. పట్టణంలోని క్రీడామైదానంలో ప్రత్యేకంగా పిచ్ నిర్మాణం చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల నుంచి మొత్తం 21 జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొననున్నాయి. స్థానికుల సహాయ సహకారాలతో ఈ టోర్నమెంటును నిర్వహిస్తున్నారు. నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ వేడుకకు భద్రాచలం ఎమ్మెల్యేడాక్టర్ తెల్లం వెంకట్రావు, తాళ్లూరి పంచాక్షరయ్య ట్రస్ట్ సభ్యులు, ఐటీసీ అధికారులు, పట్టణ ప్రముఖులు హాజరవుతారని వారు తెలిపారు. ఈ సమావేశంలో నిర్వాహకులు ఎస్.కే అజీమ్, శ్రీధర్, దాట్ల శ్రీనివాసరాజు, ఎస్ కే సలీం, కుంచాల సదానందం, గుమ్ములూరు శ్రీనివాస్, ఎం నాగార్జున, సభ్యులు పూనెం ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయస్థాయి పవర్ లిఫ్టర్ వంశీని అభినందించిన ప్రముఖులు

భద్రాచలం, డిసెంబర్ 28 (జనంసాక్షి) : ఇటీవల ఢిల్లీలో 16 నుండి 20 వరకు జరిగిన పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కప్ లో తెలంగాణ రాష్ట్రం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి పోటీ చేసిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ గిరిజన క్రీడాకారుడు మోడెం వంశీ, 66 కేజీల విభాగంలో, బంగారు పతకాలు తో పాటుగా స్ట్రాంగ్ మెన్ టైటిల్ని కూడా సొంతం చేసు కున్నాడు. స్క్వాట్స్ విభాగంలో 315 కేజీలు, బెంచ్ ప్రెస్ విభాగంలో 150 కేజీలు, డెడ్ లిఫ్ట్ విభాగంలో 252.5 కేజీలు బరువెత్తి, మూడు బంగారు పతకాలు తో పాటుగా మొత్తంగా 717.5 కేజీల బరువును మోసి స్ట్రాంగ్ మెన్ టైటిల్ సొంతం చేసుకోవడంతో పాటుగా ఓవరాల్ గోల్డ్ మెడల్ కూడా సాధించాడు. గిరిజన క్రీడాకారుడు మోడెం వంశీ, గతంలో కూడా మాల్టలో, సౌత్ ఆఫ్రికాలో జరిగిన అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకాలు సాధించాడు. శనివారం అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ గిరిజన క్రీడాకారుడు మోడెం వంశీని సిటీ స్టైల్ జిమ్ నందు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు, భద్రాచలం డాక్టర్లు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, మిమ్స్ ఆర్థోపెడిక్ డాక్టర్ గురు తేజ, డాక్టర్ భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ ఎండి వీపీ గౌతమ్

భద్రాచలం, డిసెంబర్ 28 (జనంసాక్షి) : ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ ఎండి వీపీ గౌతమ్ అన్నారు. శనివారం దుమ్ముగూడెం మండలంలోని డి.కొత్తగూడెం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ పిఓ బి రాహుల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న గ్రామస్తులు తమ దగ్గర ఉన్న డాక్యుమెంట్లు సర్వే అధికారులకు అందించాలని అన్నారు. సర్వే అధికారులు అవసరమైతే అదనపు లాగిన్లు రూపొందించుకోవాలని అన్నారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితిగతులు పూర్తిస్థాయిలో తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. దరఖాస్తుదారులకు డాక్యుమెంటేషన్ చేసిన వివరాలు తెలపాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్ కుమార్, ఎంపీఓ రామకృష్ణ, హౌసింగ్ పీడీ శంకర్, ఆర్ఐ వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ సెక్రటరీ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సీఎం కప్ ఆటల పోటీలకు విద్యార్థుల ఎంపిక

బొంరాస్‌పేట, డిసెంబర్ 28 (జనంసాక్షి) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి రమేష్ కుమార్ 400 మీటర్ల పరుగు పందెంలో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందని పిడి గోపాల్ తెలిపారు. పదవ తరగతికి చెందిన మరో విద్యార్థిని మస్రత్ బేగం జిల్లాస్థాయి 100 మీటర్ల పరుగు పందెంలో మూడవ స్థానంలో నిలిచింది. శనివారం ఏంతవో హరిలాల్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. అనంతరం పిడి గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు.

రామయ్య సేవలో తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ ఎండి వీపీ గౌతమ్

భద్రాచలం, డిసెంబర్ 28 (జనంసాక్షి) : భద్రాచలం సీతారామచంద్ర స్వామివారిని తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ ఎండి విపి గౌతమ్ శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా ధ్వజస్తంభం వద్ద నమస్కరించుకొని అంతరాలయంలోని మూలమూర్తుల వద్ద ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అర్చకులు వారికి లక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.

జాతీయ రహదారులపై సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలి

- మున్సిపాలిటీలలో రోడ్ల ప్యాచ్ పనులు పూర్తి చేయాలి
- జాతీయ రహదారులపై బ్లాక్ స్పాట్ లు గుర్తించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట ప్రతినిధి, డిసెంబర్ 28 (జనంసాక్షి) : జిల్లా గుండా వెళ్లే అన్ని హైవేలపై సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శనివారం వెబెక్స్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రోడ్ల భద్రతపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ ప్రమాదాలను నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గత నెలలో జరిగిన సమావేశంలో జిల్లాలోని అన్ని జాతీయ రహదారులపై గుర్తించిన బ్లాక్ స్పాట్స్ పై తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవ్ మాట్లాడుతూ పిల్లలమర్రి నుండి ఈనాడు ఆఫీస్ వరకు బ్లాక్ స్పాట్స్ గుర్తించటం జరిగిందని,అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రమాదాలు అధికంగా జరిగే 22 లొకేషన్ లలో సైన్ బోర్డ్ లు, డంబెల్ స్ట్రిక్స్ ఏర్పాటు చేయాల్సి ఉంది కానీ 4 లొకేషన్స్‌లలో మాత్రమే ఏర్పాటు చేసారని, మిగిలిన లొకేషన్ లలో త్వరగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఖమ్మం బైపాస్ సర్వీస్ రోడ్లలో స్పీడ్ బ్రేకర్స్, ర్యాంప్ లు ఏర్పాటు చేయాలని ఖమ్మం జాతీయ రహదారి అధికారులకు ఆదేశించారు. ఖమ్మం నుండి సూర్యాపేట ఎన్ హెచ్ 365బీ పై అన్ని భద్రత చర్యలు ఒక నెల రోజులలో పూర్తి చేస్తామని డిఈ రాహుల్ తెలిపారు. అన్ని జాతీయ రహదారులపై తీసుకున్న భద్రత చర్యలకి సంబందించిన వివరాలను సమర్పించాలని సూచించారు. జనగాం క్రాస్ రోడ్డులో జరుగుతున్న పనుల వల్ల ప్రజలకి ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని సూచించారు.కోదాడ జాతీయ రహదారి 67 వద్ద గల అప్రోచ్ రోడ్డు మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకి సూచించారు.కోదాడ మిర్యాలగూడ రోడ్డులో గోవిందాపురం వద్ద, మరికొన్ని మలుపుల వద్ద సైన్ బోర్డులు, లైటింగ్‌లు ఏర్పాటు చేయాలని తెలిపారు.జిల్లాలో ఉన్న అంతర్గత రోడ్ల మరమ్మతుల పనులన్ని త్వరగా పూర్తి చేయాలని, మున్సిపల్ కమిషనర్ల పరిధిలో గల రోడ్ల మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.చేపట్టిన పనులపై నివేదిక అందజేయాలని ఆర్అండ్‌బి ఈఈ సీతరామయ్యకు సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస రాజు, అధికారులు పాల్గొన్నారు.

కొత్త పన్ను విధానంలోనూ టాక్స్ తగ్గింపులు

పన్ను చెల్లింపుదారులు ఐటీ రిటర్న్స్ దాఖలు చేసే ముందు అన్ని విషయాలు తెలుసుకోవాలి. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసిన తర్వాత ఐటీఆర్ ఫైల్ చేయాల్సి ఉంటుంది. అందుకోసం పన్ను తగ్గింపులు, మినహాయింపులు పొందొచ్చు. పాత పన్ను విధానంలో పన్ను తగ్గించుకునేందుకు ఎక్కువ వెసులుబాటు ఉండగా.. కొత్త పన్ను విధానంలో కూడా కొన్ని మినహాయింపులు పొందొచ్చు. అవేంటో తెలుసుకుందాం.

టాక్స్‌పేయర్లకు ప్రస్తుతం రెండు పన్ను విధానాలు అందుబాటులో ఉన్నాయి. పాత పన్ను విధానంలో మాత్రం పెద్దగా మార్పులు చేయట్లేదు. గత రెండు సార్లు బడ్జెట్ సందర్భంగా.. కొత్త పన్ను విధానంలోనే కీలక మార్పులు చేసింది. కేంద్ర బడ్జెట్ - 2023 సమయంలోనే డిఫాల్ట్‌గా కొత్త పన్ను విధానం ఉంటుందని కేంద్రం స్పష్టం చేసింది. కావాలనుకుంటే.. పాత పన్ను విధానంలోకి కూడా మారేందుకు వెసులుబాటు ఉంటుంది. అయితే.. ఐటీ రిటర్న్స్ డెడ్‌లైన్ ముగిసిన తర్వాత.. బిలేటెడ్ రిటర్న్స్ సమయంలో మాత్రం కొత్త పన్ను విధానంలో ఐటీ రిటర్న్స్ దాఖలు చేయాల్సి ఉంటుంది. కొత్త పన్ను విధానంలో ప్రాథమిక పన్ను మినహాయింపు పరిమితి సహా ఇతర రాయితీల్ని పెంచడంతో పన్ను చెల్లింపుదారులకు మరింత ఆకర్షణీయంగా దీనిని మార్చింది. పాత పన్ను విధానంలోనే ఎక్కువగా టాక్స్ బెనిఫిట్స్ ఉండగా.. కొత్త పన్ను విధానంలోనూ కొన్ని మినహాయింపుల్ని క్లెయిమ్ చేసుకునేందుకు వీలుంది. అవేంటో ఇప్పుడు మనం చూద్దాం.అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభుత్వ పథకాలైనటువంటి పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, ఈఎల్ఎస్ఎస్, కిసాన్ వికాస్ పత్ర, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ వంటి వాటిల్లో పన్ను తగ్గించుకునేందుకు కొత్త పన్ను విధానంలో ఛాన్స్ లేదు. అయితే ఇక్కడ బెనిఫిట్స్ మాత్రం పొందొచ్చు.

స్టాండర్డ్ డిడక్షన్ జీతం ద్వారా ఆదాయం అందుకుంటున్న ఉద్యోగులు, పెన్షనర్లు.. కొత్త పన్ను విధానంలో రూ. 75 వేల వరకు ప్రామాణిక తగ్గింపు పొందొచ్చు. నేరుగా ఈ మినహాయింపును క్లెయిమ్ చేసుకోవచ్చు. ఈ ప్రామాణిక తగ్గింపును ఆటోమేటిక్‌గా పరిగణనలోకి తీసుకుంటాయి. దీని కోసం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాల్సిన పని లేదు.ఉద్యోగులు.. నేషనల్ పెన్షన్ స్కీమ్ అకౌంట్‌కు.. సంస్థ యజమాని అందించే సహకారంపై కొత్త పన్ను విధానంలో మినహాయింపు పొందొచ్చు. ఈ మినహాయింపు సెక్షన్ 80 (2) కిందికి వస్తుంది. ప్రైవేట్ రంగ ఉద్యోగులు.. అతను లేదా ఆమె జీతంలో (బేసిక్ పే ప్లస్ డీఏ) గరిష్టంగా 10 శాతానికి సమానమైన మొత్తం క్లెయిమ్ చేసుకోవచ్చు. సాధారణంగా కాంట్రిబ్యూషన్లపై సెక్షన్ 80 కింద రూ. 1.50 లక్షలు, సెక్షన్ 80 (1) కింద రూ. 50 వేల వరకు మినహాయింపు లభిస్తుంది. ఇది కొత్త పన్ను విధానానికి అందుబాటులో లేవు.

అగ్నివీర్ అగ్నిపథ్ స్కీమ్ 2022 కింద నమోదు చేసుకున్న వ్యక్తులు.. అగ్నివీర్ కార్పస్ ఫండ్‌లో జమ చేసిన మొత్తంపై సెక్షన్ 10 కింద పన్ను మినహాయింపు ఉంటుంది. ఇందుకోసం సెక్షన్ 80 ప్రతిపాదించారు. ఆదాయపు పన్ను శాఖ ప్రకారం.. అగ్నివీర్ కార్పస్ ఫండ్‌కు చేసిన విరాళాలకు సమానంగా తగ్గింపు పొందొచ్చు. ఇది పాత, కొత్త పన్ను విధానాల్లో అందుబాటులో ఉంటుంది. వ్యాపార సంస్థలు.. బోర్డులోకి కొత్త ఉద్యోగుల్ని తీసుకున్నప్పుడు.. పన్ను తగ్గింపులకు ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ అనుమతిస్తుంది.

సీనియర్ సిటిజెన్స్- పాత పన్ను విధానంలో సీనియర్ సిటిజెన్స్‌కు కనీస ఆదాయ మినహాయింపు పరిమితి రూ. 3 లక్షలు కాగా.. సూపర్ సీనియర్ సిటిజెన్స్‌కు రూ. 5 లక్షలు పరిమితిగా ఉంది. ఇక కొత్త పన్ను విధానంలో ఇది రూ. 7 లక్షలుగా ఉంది.

ఇన్వెస్టర్లను ముంచేసిన 4 టాటా స్టాక్స్..

భారతదేశంలో మార్కెట్ విలువ పరంగా అతిపెద్ద సంస్థల్లో టాటా గ్రూప్ ముందువరుసలో ఉంటుంది. టాటా గ్రూప్ కింద డజనుకుపైగా కంపెనీలు స్టాక్ మార్కెట్లో లిస్టయి ఉన్నాయి. ఆ తర్వాత రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ గ్రూప్ వంటివి ఉంటాయని చెప్పొచ్చు. అయితే.. కొన్నేళ్లుగా మల్టీబ్యాగర్ రిటర్న్స్ అందిస్తున్న టాటా గ్రూప్ స్టాక్స్.. ఈ ఏడాదిలో అంతలా రాణించలేదు. పైగా 4 స్టాక్స్ ఇన్వెస్టర్లకు నష్టాల్ని మిగిల్చాయి.

టాటా గ్రూప్ స్టాక్స్.. కొన్నాళ్లుగా ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రిటర్న్స్ అందించాయి. టాటా గ్రూప్ మార్కెట్ విలువ రూ. 34 లక్షల కోట్లకుపైగా ఉంది. భారత్‌లో మార్కెట్ క్యాపిటలైజేషన్ పరంగా అతిపెద్ద సంస్థ ఇదే. కంపెనీల పరంగా చూస్తే రిలయన్స్ ఇండస్ట్రీస్ అగ్రస్థానంలో ఉంది. టాటా గ్రూపులో చాలా కంపెనీలు ఇటీవలి కాలంలోనే ఎక్కువగా రాణించాయని చెప్పొచ్చు. అయితే 2024లో మల్లీ కొన్ని స్టాక్స్ నష్టాల్నే అందించాయి. టాటా గ్రూప్ నుంచి 4 స్టాక్స్..2024లో కనీసం 15 శాతం నష్టపోయాయి. అత్యధికంగా నష్టపోయిన స్టాక్, ఇన్వెస్టర్లకు నష్టాల్ని మిగిల్చిన స్టాక్ టాటా టెక్నాలజీస్. తర్వాత ఇదే లిస్టులో టాటా కన్జూమర్ ప్రొడక్ట్స్, టాటా ఎల్‌క్సీ, టాటా టెలీసర్వీసెస్ (మహారాష్ట్ర) వంటివి ఉన్నాయి.టాటా టెక్నాలజీస్ 2023లోనే స్టాక్ మార్కెట్లలో లిస్టయింది. ఇది లిస్టింగ్‌తోనే మల్టీబ్యాగర్ రిటర్న్స్ ఇచ్చింది. 140 శాతానికిపైగా ప్రీమియం నమోదు చేయగా.. మల్లీ అప్పర్ సర్క్యూట్లు కొట్టి లిస్టింగ్ రోజే ఆల్ టైమ్ గరిష్టాల్ని తాకింది. అక్కడి నుంచి మల్లీ పడిపోతూ వచ్చింది. ఈ క్రమంలోనే 2024లో ఈ స్టాక్ 23 శాతం తగ్గింది. ఈ స్టాక్ గరిష్ట విలువ అయిన రూ. 1217.95 కు 26 శాతం దూరంలో ఉంది. ఈ షేరు ధర ఇప్పుడు రూ. 899.95 గా ఉంది.

టాటా గ్రూప్ నుంచి టాటా టెక్ తర్వాత ఇన్వెస్టర్లకు ఎక్కువ నష్టాల్ని మిగిల్చింది టాటా ఎల్‌క్సీ. ఇది 2024 సంవత్సరంలో 22 శాతం తగ్గింది. 52 వారాల గరిష్ట ధర నుంచి 24 శాతం దూరంలో ఉంది. ఇది రూ. 6870 గా ఉంది. టాటా కన్జూమర్ ప్రొడక్ట్స్ షేరు ధర కూడా ఈ సంవత్సరంలో 15 శాతం పతనమైంది. ఈ స్టాక్ కూడా 52 వారాల గరిష్ట ధర నుంచి చూస్తే 32 శాతం దూరంలో ఉండటం గమనార్హం. 2014-19 మధ్యలో టాప్ 100 వెల్త్ క్రియేటర్స్ లిస్టులో టాటా కన్జూమర్ కూడా ఉండటం విశేషం. ఈ స్టాక్ ధర రూ. 906.90 వద్ద ఉంది. టాటా టెలీసర్వీసెస్ స్టాక్ కూడా ఇదే విధంగా 15.5 శాతం తగ్గింది. ఈ షేరు ధర రూ. 76.70 గా ఉంది.

ఎప్పుడెప్పుడు విత్ డ్రా చేయొచ్చు?

సంఘటిత రంగంలో పనిచేసే ఉద్యోగులకు పీఎఫ్ అకౌంట్ ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఈపీఎఫ్ ఫండ్స్ అనేది రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఉద్దేశించిందే అయినప్పటికీ.. మధ్యలో కొన్ని అవసరాలకు కొంత మొత్తంలో డబ్బు విత్‌డ్రా చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. విద్య, వైద్యం, వివాహం, ఇల్లు నిర్మాణం వంటి సందర్భాల్లో పాక్షికంగా క్యాష్ విత్‌డ్రా చేసుకోవచ్చు. ఎప్పుడెప్పుడు.. ఎంత తీసుకోవచ్చనేది ఇప్పుడు చూద్దాం.

ఎప్పుడెప్పుడు డబ్బులు తీసుకోవచ్చు.. ఎంతొస్తాయి. ఇలా క్లారిటీ ఉందా.? పీఎఫ్ గురించి అన్ని వివరాలు తెలుసుకోవాలి. అన్నింటిపై అవగాహన పెంచుకోవాలి. సంఘటిత రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు పీఎఫ్ ఖాతా ఉంటుంది. దీనిని ఈపీఎఫ్ఓ నిర్వహిస్తుంటుంది. కంపెనీ ప్రతి నెలా మీ జీతంలో నుంచి 12 శాతం పీఎఫ్ అకౌంట్లో వేస్తుంది. కంపెనీ కూడా ఇంతే మొత్తం యాడ్ చేయాలి. ఇందులో పీఎఫ్ అకౌంట్లోకి 3 శాతానికిపైగా వెళ్తుంది. మరో 8 శాతానికిపైగా ఈపీఎస్ అకౌంట్లో యాడ్ అవుతుంది. ఇక ప్రతి ఆర్థిక సంవత్సరం చివర్లో.. పీఎఫ్ నిధులపై కేంద్రం వడ్డీ అందిస్తుంది. ప్రస్తుతం 8.25 శాతం వడ్డీ వస్తుంది.ఈపీఎఫ్‌లో జమవుతున్న నగదు మొత్తం.. రిటైర్మెంట్ కోసం ఉద్దేశించిందే అయినప్పటికీ చందాదారులు కొన్ని సందర్భాల్లో పూర్తిగా లేదా పాక్షికంగా నగదు విత్‌డ్రా చేసుకునే అవకాశం కల్పిస్తోంది. వైద్య చికిత్సలు, ఇంటి రెనోవేషన్, వివాహం, చదువులు వంటి సందర్భాల్లో ఈ నిధుల నుంచి డబ్బులు తీసుకోవచ్చు. దీని గురించి చూద్దాం. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా పీఎఫ్ విత్‌డ్రా చేసుకోవచ్చు.

ఆన్‌లైన్ విత్‌డ్రా కోసం మీ దగ్గర యూఏఎన్ నంబర్, పాస్‌వర్డ్ ఉండాలి. ఇది యాక్టివేషన్లో ఉండాలి. కేవైసీ పూర్తి చేసి ఉండాలి. ఇ- నామినేషన్ ఫైల్ చేసి ఉండాలి. మొబైల్ నంబర్ కూడా అప్డేట్‌లో ఉండాలి. ఆధార్ సీడింగ్ పూర్తి చేసి ఉండాలి. ఇవన్నీ కచ్చితంగా ఉంటేనే.. విత్‌డ్రా కుదురుతుంది. ఆఫ్‌లైన్‌లో అయితే నేరుగా ఈపీఎఫ్ఓ కార్యాలయానికి వెళ్లి ఫారం నింపి.. రిలేటెడ్ డాక్యుమెంట్స్ సమర్పించి సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.

ఉద్యోగం నుంచి రిటైర్ అయినప్పుడు.. రెండు నెలలు లేదా అంతకంటే ఎక్కువ కాలం నిరుద్యోగిగా ఉన్నప్పుడు పూర్తి మొత్తం విత్‌డ్రా చేసుకోవచ్చు. రిటైర్మెంట్ కంటే ముందే ఉద్యోగి మరణిస్తే.. కుటుంబసభ్యులు పీఎఫ్ విత్‌డ్రా చేసుకోవచ్చు.

మళ్లీ షాకిస్తున్న బంగారం ధరలు..

భారతీయులకు బంగారం అంటే ఎంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ముఖ్యంగా భారతీయ మహిళలు.. పెళ్లిళ్లు, పండగలు, ఇతర వేడుకల సమయాల్లో బంగారు ఆభరణాలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఈ క్రమంలో డిమాండ్ కూడా ఉంటుంది. అయితే బంగారం ధరలే తరచుగా మారుతుంటాయి. ఇది అంతర్జాతీయ విపణికి అనుగుణంగా ట్రేడవుతుంటుందని చెప్పొచ్చు. అక్కడ పెరిగితే ఇక్కడా పెరుగుతుంది. అక్కడ తగ్గితే ఇక్కడా తగ్గుతుంది. అంతర్జాతీయ మార్కెట్లో, అదే విధంగా బంగారం, వెండి రేట్లు ఇప్పుడు తీవ్ర హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. ఇటీవల యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వరుసగా మూడో సారి వడ్డీ రేట్లను తగ్గించినప్పటి నుంచి.. గోల్డ్ రేట్లు అంతలా తగ్గట్లేదు. ఈ క్రమంలోనే ఇప్పుడు వరుసగా 3 రోజుల్లో స్వల్పంగా పెరుగుకుంటూ వచ్చాయి.ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో చూస్తే పసిడి ధర ఒక్కరోజు రూ. 250 పెరిగి 22 క్యారెట్లపై తులం రూ. 71,500 వద్ద కొనసాగుతోంది. అంతకుముందు కూడా వరుసగా రెండు రోజుల్లో రూ. 250, రూ. 100 చొప్పున పెరిగింది. ఇక 24 క్యారెట్ల బంగారం ధర విషయానికి వస్తే.. రూ. 270 పెరగడంతో ప్రస్తుతం 10 గ్రాములకు రూ. 78 వేలు పలుకుతోంది. ఇక్కడ దీనికి ముందు రెండు రోజులు రూ. 280, రూ. 100 చొప్పున పెరిగాయి. ఇదే సమయంలో దేశ రాజధాని ఢిల్లీ నగరంలో కూడా గోల్డ్ రేట్లు పెరిగాయి. ఒక్కరోజే రూ. 250 పెరగడంతో ప్రస్తుతం 22 క్యారెట్ల పసిడి ధర తులం రూ. 71,650 కి చేరింది. 24 క్యారెట్ల పుత్తడి ధర 10 గ్రాములు రూ. 78,150 వద్ద ఉంది.

మస్క్, ట్రంప్ మద్దతుదారుల మధ్య చిచ్చు..!

నవంబరులో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించారు. తొలిసారి ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు కంటే ఇప్పుడు వారి పట్ల సానుకూలత ప్రదర్శిస్తున్నట్టు అవగతమవుతోంది. చట్టబద్ధమైన వలసలకు మస్క్ మద్దతు ఇస్తుంటే.. రిపబ్లికన్ పార్టీలోని ట్రంప్ మద్దతుదారులు దీన్ని వ్యతిరేకిస్తున్నారు.

ఇమ్మిగ్రేషన్ అంశం అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ పార్టీ... ఎలాన్ మస్క్ మధ్య చిచ్చు రేపుతోంది. చట్టబద్ధమైన వలసలకు మస్క్ మద్దతు ఇస్తుంటే.. రిపబ్లికన్ పార్టీలోని ట్రంప్ మద్దతుదారులు అమెరికా ఫస్ట్ అనే నినాదానికి కట్టుబడి ఉన్నారు. దాంతో వివాదం మొదలైంది. ఈక్రమంలో ఎలాన్ మస్క్ ఎక్స్ (ట్విట్టర్)లో పెట్టి పోస్ట్ మరింత అగ్గి రాజేసింది. ధిక్కరించే మూరు?లను రిపబ్లికన్ పార్టీ నుంచి తొలగించాలని ఘాటుగా ట్వీట్ చేశారు. అమెరికాకు 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న ప్రమాణస్వీకారం చేయనున్నారు.

ఈ క్రమంలో తన కార్యవర్గంలోకి పలువుర్ని తీసుకుంటున్నారు. వీరిలో భారతీయ అమెరికన్లు సైతం ఉన్నారు. ఇప్పటివరకు ఐదుగురు భారతీయులను తన యంత్రాంగంలో నియమించారు. అయితే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై శ్వేతసౌధం సీనియర్ పాలసీ సలహాదారుగా శ్రీరామ్ కృష్ణన్‌ను ఎంపిక చేయడం విమర్శలకు దారితీసింది. నైపుణ్యం కలిగిన విదేశీ వృతినిపుణుల కోసం గ్రీన్‌కార్డుల విషయంలో ఉన్న పరిమితులను ఎత్తివేయాలని గతంలో శ్రీరామ్ డిమాండ్ చేశారు. దీంతో శ్రీరామ్ నియామకాన్ని ట్రంప్ మద్దతుదారుల తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది.

దక్షిణాఫ్రికా పౌరుడైన ఎలాన్ మస్క్.. అమెరికాకు హెచ్-1బీ వీసాపై వలస వచ్చారు. ప్రతిభ ఎక్కడున్నా దానిని అందిపుచ్చుకోవాలని ఎప్పుడూ అంటూ ఉంటారు. "మీ టీమ్ విజయం సాధించాలంటే.. అద్భుతమైన ప్రతిభావంతులు ఎక్కడున్నా మన టీమ్‌లో చేర్చుకోవాలి" అని ఓ సందర్భంలో అన్నారు. భారతీయ అమెరికన్ వివేక్ రామస్వామి సైతం మస్క్ వాదనను సమర్థిస్తారు. భారత్ నుంచి వలసవచ్చిన కుటుంబంలో జన్మించిన ఆయన... అమెరికా సంస్కృతిలో ఉన్న లోపాలను ఎత్తి చూపారు. లోటుపాట్లు ఉన్న ఈ కల్చర్ అత్యుత్తమ ఇంజనీర్లను తయారుచేయడం లేదని.. అందు కారణంగా దిగ్గజ సంస్థలన్నీ విదేశాల నుంచి నైపుణ్యం కలిగిన వ్యక్తులను నియమించ కుంటున్నాయనే అర్థంలో విమర్శలు చేశారు. అయితే, రిపబ్లికన్ పార్టీకి చెందిన సౌత్ కరోలినా మాజీ గవర్నర్ నిక్కీ హేలీ భిన్నంగా స్పందించారు. 'నేను సౌత్ కరోలినా గవర్నర్‌గా ఉన్నప్పుడు నిరుద్యోగిత రేటు 11 నుంచి 4 శాతానికి తగ్గిపోయింది.. విదేశీ ఉద్యోగులకు బదులు పెట్టుబడులను మాత్రమే ఆహ్వానించాం కాబట్టే అది సాధ్యమైంది... కొత్త ఉద్యోగాల కోసం నైపుణ్య శిక్షణ ఇవ్వడం వల్ల ఇప్పుడు విమానాలు, ఆటోమొబైల్ రంగాల్లో రాణిస్తున్నారు. సాంకేతికంగా బలోపేతం చేయాలని అనుకుంటే ముందు విద్యా రంగంపై దృష్టిపెట్టాలి.. అంతేగానీ అమెరికన్లను తక్కువ అంచనా వేయొద్దు' అని రామస్వామి వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఎలాన్ మస్క్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. కాగా, ఇమ్మిగ్రేషన్‌పై ట్రంప్ అస్థిరమైన వైఖరి గందరగోళానికి గురిచేస్తోంది. మొదటిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు హెచ్-1బీ వీసాలపై కఠిన ఆంక్షలు విధించారు. అయితే, ఇటీవల ఆయన ప్రకటనలు చూస్తే వలసదారుల విషయం ఆయన సానుకూల వైఖరి ప్రదర్శిస్తున్నట్టు అర్థమవుతోంది. ఈ ఏడాది ఆరంభంలో పోడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో.. అమెరికా యూనివర్సిటీలు విదేశీ గ్రాడ్యుయేట్‌లకు గ్రీన్ కార్డ్‌లను మంజూరు చేయడానికి మద్దతు ఇచ్చారు. దీంతో ఇమ్మిగ్రేషన్ విధానంలో అనిశ్చిత నెలకుంది.

డ్రెస్ కోడ్ లేదని ఊడిన యువతి జాబ్..

ఆమెకు రూ.32 లక్షలు చెల్లించాలని కంపెనీకి ఆదేశాలు

డ్రెస్ కోడ్ పాటించకపోవడం ఆ యువతి ఉద్యోగానికే ఎసరు తెచ్చింది. స్పోర్ట్ షూ వేసుకెళ్లినందుకు గాను ఆ యువతిని ఆ కంపెనీ ఉద్యోగం నుంచి తొలగించింది. అయితే అందరిలా ఆ యువతి ఆ ఉద్యోగం వదిలేసి.. మరో జాబ్ చూసుకోలేదు. తనను ఉద్యోగం నుంచి అన్యాయంగా తొలగించారని.. న్యాయపోరాటం చేసింది. చివరికి అందులో విజయం సాధించడంతో.. ఆ కంపెనీకి షాక్ తగిలింది. ఆ యువతికి పరిహారం కింద రూ.32 లక్షలు చెల్లించాలని ఉద్యోగ ట్రిబ్యునల్ ఆదేశాలు జారీ చేసింది.

ప్రైవేటు ఉద్యోగాలు అంటే ఎప్పుడు ఉంటాయో ఎప్పుడు పోతాయో తెలియదు. మనకు నచ్చకపోయినా, కంపెనీకి నచ్చకపోయినా.. ఉద్యోగం పోయేది మనదే. ఇది అందరు ప్రైవేటు ఉద్యోగులకు తెలిసిందే. అయితే కొన్ని కంపెనీల్లో ఉండే రూల్స్ అండ్ కండీషన్స్ చాలా కఠినంగా ఉంటాయి. వాటిని తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. అలా కాదని ఎవరైనా గీత దాటితే మాత్రం వేటు తప్పదు. ఇక ఒక యువతికి మాత్రం ఊహించని అనుభవం ఎదురైంది. ఉద్యోగంలో చేరిన కొత్తలోనే ఆ యువతి నిబంధనలు పాటించడం లేదంటూ సదరు కంపెనీ ఆమె ఉద్యోగాన్ని ఊడగొట్టింది. దీంతో షాక్ అయిన ఆ యువతి.. ఉద్యోగ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా.. ఆమెకు అక్కడ న్యాయం దొరికింది. ఆమెను ఉద్యోగం నుంచి అకారణంగా తీసేశారని గుర్తించిన ఉద్యోగ ట్రిబ్యునల్ ఆ యువతికి పరిహారం అందించాలని కంపెనీని ఆదేశించింది.

లండన్‌లో జరిగిన ఈ సంఘటన ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆఫీస్‌లో డ్రెస్ కోడ్ పాటించలేదని ఓ మహిళను ఉద్యోగం నుంచి తొలగించిన ఘటనలో ఓ కంపెనీకే పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఉద్యోగం నుంచి ఆమెను అవసరంగా తొలగించాలని గుర్తించిన ఉద్యోగ ట్రిబ్యునల్.. ఆమెకు పరిహారంగా 30 వేల పౌండ్లు అంటే మన భారత కరెన్సీలో ఏకంగా రూ.32.20 లక్షలు చెల్లించాలని ఆదేశించింది. ఎలిజబెత్ బెనాస్సీ అనే 18 ఏళ్ల యువతి 2022లో లండన్‌లోని మ్యాక్సిమస్ యూకే సర్వీసెస్‌లో ఒక ఉద్యోగానికి ఎంపికైంది.

అయితే ఆమె ఉద్యోగంలో చేరిన కొన్ని రోజులకే ఆమె డ్రెస్ కోడ్ పాటించకుండా.. ఆఫీస్‌కు స్పోర్ట్స్ షూ వేసుకు వచ్చిందని గుర్తించిన యాజమాన్యం.. ఆమెను ఉద్యోగం నుంచి తొలగించింది. దీంతో ఆమె ఉద్యోగ ట్రిబ్యునల్‌కు వెళ్లి తన గోడును వెళ్లబోసుకుంది. అయితే ఆ కంపెనీకి డ్రెస్ కోడ్ ఉందని తనకు సమాచారం తెలియదని సదరు యువతి పేర్కొంది. అంతేకాకుండా తెలియకుండా తాను స్పోర్ట్స్ షూ వేసుకుని ఆఫీస్‌కు వెళ్లినందుకు అందులోని ఓ మేనేజర్ తనను తీవ్రంగా అవమానించారని తెలిపింది.

అయితే ఎలిజబెత్ బెనాస్సీ చేసిన ఆరోపణలను సదరు కంపెనీ తీవ్రంగా వ్యతిరేకించింది. తాము నిబంధనలను అతిక్రమించి ఎలాంటి తప్పు చేయలేదని ఆ కంపెనీ పేర్కొంది. ఇరువైపులా వాదనలు విన్న ఉద్యోగ ట్రైబ్యునల్ ఎలిజబెత్ బెనాస్సీకే మద్దతుగా తీర్పును వెలువరించింది.

ఈ క్రమంలోనే అకారణంగా ఉద్యోగం తొలగించినందుకు.. ఆమెకు రూ.32 లక్షలు పరిహారం ఇవ్వాలని తెలిపింది. అయితే ఆ యువతి ఉద్యోగానికి కొత్త అని.. డ్రెస్ కోడ్ గురించి ఆమెకు పూర్తిగా తెలియకపోవచ్చని పేర్కొంది. అది పొరపాటుగా భావించి.. ఆమెకు మరో అవకాశం ఇవ్వకుండా అన్యాయంగా ఉద్యోగం నుంచి తీసేయడం తప్పు అని ఉద్యోగ ట్రైబ్యునల్ వెల్లడించింది.

30 సెకన్లలోనే షాపింగ్ మాల్‌ను ఖాళీ చేసిన కస్టమర్లు..

షాపింగ్ మాల్స్‌లో ఏమైనా ఆఫర్లు ఉన్నాయని తెలిస్తే చాలు అంతా ఎగబడుతుంటారు. ఉదయం నుంచే అక్కడ పడిగాపులు కాస్తూ అందరికంటే ముందు అన్నీ కొనేయాలనుకుంటారు. అలాగే అనుకున్నారు అక్కడి యువత. స్థానికంగా ఉన్న ఓ షాపింగ్ మాల్‌లో భారీ ఆఫర్ ప్రకటించగా.. ఒక్కసారిగా వందలాది మంది షాపులోకి చొరబడ్డారు. కేవలం 30 సెకన్లలోనే షాపు మొత్తాన్ని ఖాళీ చేశారు. అయితే ఆ సమయంలో తొక్కిసలాట కూడా జరిగింది కానీ అదృష్టవశాత్తు ఎవరికీ ఏమీ జరగలేదు.

పండుగలు, పబ్బాలు వస్తున్నాయంటే చాలు అనేక షాపింగ్ మాల్స్ అదిరిపోయే ఆఫర్లు పెడుతూ కస్టమర్లను ఆకర్షిస్తుంటారు. వాటిని అందిపుచ్చుకోవడానికి ప్రజలు కూడా పెద్ద ఎత్తున తరలి వెళ్తూ.. రచ్చ రచ్చ చేస్తుంటారు. ఎంత మంది ఉన్నా సరే తోసుకుంటూ వెళ్లి మరీ నచ్చినవి కొనుక్కుంటారు. అంత మందిలో తమకు ఏమైనా అవుతుందన్న భయం కంటే కూడా.. ఆఫర్ ఎక్కడ మిస్ అయిపోతామేనని ఎక్కువగా జంకుతుంటారు. సేమ్ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది ఆస్ట్రేలియాలో. కాకపోతే గంటల తరబడి వేచి చూడకుండా అర నిమిషంలోనే ఆ షాపును మొత్తం ఖాళీ చేసేశారు.

ఆస్ట్రేలియా పెర్త్‌లోని "స్ట్రీట్ ఎక్స్" షాపు యజమాని డేనియల్ బ్రాడ్ షా.. ప్రతీ పండుగకు అదిరిపోయే ఆఫర్ ప్రకటిస్తూ.. వినియోగదారులను ఆకర్షిస్తూ ఉంటారు. ముఖ్యంగా ఆయన పెట్టే ఆఫర్లు చాలా ప్రత్యేకంగా ఉంటాయి. అందుకే ఆ షాపింగ్ మాల్‌లో ఎప్పుడు, ఎలాంటి ఆఫర్ పెట్టిన అక్కడి ప్రజలు అస్సలే మిస్ చేసుకోరు. అయితే క్రిస్మస్,

బాక్సింగ్ డే సందర్భంగా డిసెంబర్ 26వ తేదీ రోజు డేనియల్ బ్రాడ్ షా.. ఓ అద్భుతమైన ఆఫర్ ప్రకటించారు.

ఆఫర్ అనగానే తక్కువ ధరకే వస్తువులున్నీ ఇస్తున్నారేమో అనుకుంటున్నారమో అంతకు మించిన ఆఫర్ ఇది. ఎవరికి నచ్చిన వస్తువులు వాళ్లు తీసుకుని డబ్బులు కట్టకుండానే ఇంటికి వెళ్లిపోవచ్చు. డేనియల్ బ్రాడ్ షా ప్రకటించిన ఈ ఆఫర్ తెలుసుకున్న ప్రజలు ఉదయమే ఆ షాపింగ్ మాల్ వద్దకు వచ్చారు. వారందరినీ వీధి చివరన నిలబెట్టిన డేనియల్ బ్రాడ్ షా.. షాపింగ్ మాల్ ఓపెన్ చేయగానే వెళ్లమన్నారు. దీంతో వాళ్లంతా ఒక్కసారిగా పరుగులు పెట్టారు. ఈక్రమంలోనే తొక్కిసలాట కూడా జరిగింది. అనేక మంది కింద పడిపోయారు. అయినా అదేం పట్టించుకోకుండా వెంటనే లేచి షాపులోకి పరుగులు పెట్టారు.

కేవలం అర నిమిషంలోనే అక్కడి ప్రజలంతా ఆ బట్టల దుకాణాన్ని ఖాళీ చేశారు. అనేక రకాల బట్టలతో పాటు మరెన్నో

ఆస్ట్రేలియా పెర్త్‌లోని "స్ట్రీట్ ఎక్స్" షాపు యజమాని డేనియల్ బ్రాడ్ షా.. ప్రతీ పండుగకు అదిరిపోయే ఆఫర్ ప్రకటిస్తూ.. వినియోగదారులను ఆకర్షిస్తూ ఉంటారు. ముఖ్యంగా ఆయన పెట్టే ఆఫర్లు చాలా ప్రత్యేకంగా ఉంటాయి. అందుకే ఆ షాపింగ్ మాల్‌లో ఎప్పుడు, ఎలాంటి ఆఫర్ పెట్టిన అక్కడి ప్రజలు అస్సలే మిస్ చేసుకోరు. అయితే క్రిస్మస్, బాక్సింగ్ డే సందర్భంగా డిసెంబర్ 26వ తేదీ రోజు డేనియల్ బ్రాడ్ షా.. ఓ అద్భుతమైన ఆఫర్ ప్రకటించారు.

వందల వస్తువులను దోచేశారు. కేవలం 30 సెకన్లలోనే షాపు ఖాళీ అవ్వడం చూసి యజమాని డేనియల్ బ్రాడ్ షా కూడా షాక్ అయ్యారు. ఇదిలా ఉండగా.. అంతమంది ప్రజలు షాపు ముందు ఉండడం చూసిన పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. ఏమైందని ప్రశ్నించగా.. డేనియల్ ప్రకటించిన ఆఫర్ గురించి తెలుసుకున్నారు. తొక్కిసలాట జరిగిందని గుర్తించి.. డేనియల్‌ను విచారించారు. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని చెప్పగా పోలీసులు వెనుదిరిగారు.

ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుండగా.. నెటిజెన్లు షాక్ అవుతున్నారు. రేయ్ ఎవర్రా మీరంతా అని కొందరు, ఆస్ట్రేలియాలో కరువ్ బ్యాచ్ అంటూ మరికొందరు తమ మనసులోని భావాలను కామెంట్ల రూపంలో వెల్లడిస్తున్నారు. ఓ నెటిజెన్ అయితే.. ఆఫర్ అంటే చాలు ఇండియా అయినా ఇంకేదేశమైనా ఇలాగే మారిపోతుందంటూ రాసుకొచ్చారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
29 డిసెంబర్ 2024

ముందస్తు చర్యలతో నేరాల అదుపు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

2024 క్రైమ్ రౌండప్ పై మీడియా సమావేశం

వరంగల్ బ్యూరో, డిసెంబర్ 28 (జనం సాక్షి)

నేరాల నియంత్రణలో భాగంగా పోలీసులు తీసుకున్న ముందస్తూ చర్యలతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది నేరాలు అదుపులో వుండటంతో పాటు తగ్గు ముఖం పట్టినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ మీడియా సమావేశంలో తెలియజేసారు. పోలీస్ కమికషనర్ వరంగల్ పోలీస్ కమిషనరేట్ 2024 సంబంధించి క్రైమ్ రౌండప్ మీడియా సమావేశాన్ని శనివారం కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. వరంగల్ కమిషనరేట్ పోలీసులు ముందస్తూ ప్రణాళికలు, సమాచారంతో నేరాలను పూర్తి స్థాయిలో నియంత్రించడం జరిగిందని. ముఖ్యంగా పోలీసులు నేరాలను కట్టడి చేయడంతో పాటు, నేరస్తులను పట్టుకోవడంలో సాంకేతిక పరిజ్ఞానం కీలకంగా మారిందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గత ఏడాదితో పాటు ప్రస్తుత ఏడాది జరిగిన నేరాలకు వ్యత్యాసాలను పోలీస్ కమిషనర్ మీడియా ప్రతినిధులకు వివరించారు. ఇందులో ప్రధానంగా ప్రస్తు త సంవత్సరం 14,406 కేసులు నమోదు కాగా గత ఏడాది కన్న 3.21 శాతం కేసులు తక్కువగా నమోదు కాబడ్డాయని. అదే విధంగా గత సంవత్సరణ గణాంకాల ఆధారంగా చేసుకోని ప్రస్తుత సంవత్సరంలో హత్య లు 16.67 శాతం తగ్గాయని, అలాగే ఆస్తినేరాలకు సంబంధించి స్వల్పంగా 2.23 శాతం తగ్గడంతో పాటు 11 కోట్ల81 లక్షల రూపాయల విలువ గల చోరీ సోత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు వరంగల్ కమిషనరేట్ పోలీసులు వివిధ రాష్ట్రాలకు చెందిన 18 అంతరాష్ట్ర దొంగలను అరెస్టు చేయడం జరిగిందని. మహిళలపై నేరాలకు సంబంధించి 11 శాతం, మోసాలు 16 శాతం, అపరహణ 7.45 శాతం చోప్పున గత సంవత్సరం కన్నా తక్కువ కేసులు నమోదయినాయి. అలాగే పోలీసులు తీసుకున్న ప్రత్యేక చోరవ వలన ఏడాది రొడ్డు ప్రమాదాలను నివారించడంలో కమిషనరేట్ పోలీసులు విజయం సాధించారు. ఇందులో గతే ఏడాది 1558 రోడ్డు ప్రమాదాలు జరగగా, ప్రస్తుత సంవత్సరంలో 1434 రోడ్డు ప్రమాదాల కేసులు నమోదయినాయని, అలాగే ఈ రోడ్డు ప్రమాదాల్లో గత సంవత్సరం 499 మంది మరణించగా, ఈ ఏడాది 417 మంది మరణించారు. గత సంవత్సరం కన్నా 12.30 శాతం తక్కువగా రోడ్డు ప్రమాదాల కారణంగా సంభవించే మరణాలు తగ్గించబడ్డాయని. సైబర్ నేరాలకు సంబంధించి 772 కేసులు నమోదు కావడంతో పాటు సైబర్ నేరాగాళ్ళ నుండి సుమారు ఒక కోటి 30 లక్షల రూపాయలను తిరిగి స్వాధీనం చేసుకోబడిరదని. మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా పోలీసులు తీసుకున్న చర్యల్లో భాగంగా 147 కేసుల్లో సుమారు 2కోట్ల 63లక్షల రూపాయల విలువ గల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకోవడంతో పాటు 321మంది నేరస్తులు అరెస్టు కాబడ్డారు. నేరాలకు సంబంధించి పోలీసులు న్పెపుణ్యంతో కూడిన దర్యాప్తు చేయడంతో పాటు తగిన సాక్ష్యాధారాలు కోర్టుకు సమర్పించడంతో 2462 మందిపై నేరాలు నిరూపణ కావడంతో శిక్షలు విధించబడ్డాయి. ఇది గతే ఏడాది కంటే 42 శాతం ఎక్కువగా నమోదయిందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సమావేశంలో ఈస్ట్‌జోన్ డిసిపి రవీందర్, ఎ.ఎస్పీ మనాన్ భత్, అదనపు డిసిపి రవి, ఎసిపిలు జితేందర్ రెడ్డి, డేవిడ్‌రాజు, ఇన్స్‌స్పెక్టర్లు శ్రీనివాస్, కరుణాకర్ పాల్గొన్నారు.

శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలి.

ముందస్తూ ప్రణాళికా, చర్యలతోనే నేరాల అదుపు

పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలి

జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్

జగిత్యాల బ్యూరో ,డిసెంబర్ 29,(జనం సాక్షి)

శని వారం నాడు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో అన్ని పోలీస్ స్టేషన్లు పనితీరుపై, నమోదైన కేసుల పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ ఎస్పి పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో నమోద్కైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రొడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కైన అంశాలపై పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ గడిచిన 12 నెలల్లో పోలీస్ స్టేషన్ల యొక్క పనితీరును, కేసుల చెదనలో సాధించిన పురోగతిని అంచనా వేసుకుంటూ రానున్న సంవత్సరంలో మరింత దృఢ నిశ్చయతో పనిచేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. డిఎస్పి లు, సి. ఐ లు తమ పరిధిలో ఉండే పోలీస్ స్టేషన్ లలో నమోదైన వివిధ రకాల కేసులు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్.ఐలకు కేసుల దర్యాప్తు కు సంభందించి సూచనలు ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే దిశగా కృషి చేసి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో పటిష్ట బందోబస్తు, పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా చూడాలని సూచించారు. సమర్థవంతంగా విధులు నిర్వహించి జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేసిన జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బందికి కృషి అభినందనీయమని ఇదే స్ఫూర్తితో రానున్న సంవత్సరంలో కూడా మరింత రెట్టింపు ఉత్సాహంతో విధులు నిర్వహిస్తూ శాంతిభద్రతల పరిరక్షణ నేర నివారణ నేరచేదినే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగ 2024 సంవత్సరం లో విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, శాంతి భద్రతల పరిరక్షణ విషయం లో మరియు జిల్లాలో జరిగిన కొన్ని సంఘటనలో త్వరితగతిన కేసులను ఛేదించి నిందితులను అరెస్ట్ చేసినందుకు గా ను అధికారులకు మరియు సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ యొక్క సమావేశంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు ,డిఎస్పి లు రవీంద్ర కుమార్, రాములు , రంగా రెడ్డి మ డిసిఆర్ బి, ఎస్బి ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరిఫ్ అలీ ఖాన్, మరియు సి.ఐ లు వేణుగోపాల్,రామ్ నరసింహారెడ్డి,రవి,సురేష్ ,నిరంజన్ రెడ్డి, ఆర్ ఐ కిరణ్ కుమార్, ఎస్.ఐ లు, డి సి ఆర్ బి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏసీబీ వలలో అవినీతి చేప

శంకరపట్నం డిసెంబర్ 28 జనం సాక్షి:

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గా పనిచేస్తున్న ఈ.మల్లేశం ఓ రైతు వద్ద రూ.6వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. మండలంలోని ఎరడపల్లికి చెందిన నవీన్ రావు అనే రైతు తన కుండబడినటువంటి వ్యవసాయ భూమిలోని 2.25 గుంటల భూమిలో వ్యవసాయేయతర నిర్మాణానికి అనుమతి కోరగా నాలా కన్వర్షన్ చేయడానికి డిప్యూటీ తాసిల్దార్ రూ.6వేల లంచం ఇవ్వాలని డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించాడు. దీంతో పథకం ప్రకారం వలపన్నిన అనీశా అధికారులు శనివారం డిప్యూటీ తాసిల్దార్ మల్లేశం 6 వేలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ పట్టుకొని విచారించారు. ఈ అవినీతి అధికారిని కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి పేర్కొన్నారు.

ఆర్.ఎం.పి డాక్టర్ నిర్లక్ష్యం.. ఒక మహిళ మృతి..

గంభీరావుపేట డిసెంబర్ 28 (జనం సాక్షి):

గంభీరావుపేట మండలంలోని సముద్రా లింగాపూర్ గ్రామం కు సంబంధించిన, తుర్క కాశి, గ్రామం లో ఆర్ఎంపి డాక్టర్ నిర్లక్ష్యం వలన, మహిళ, మృతి చెందింది. పోలీసుల వివరాలు ప్రకారం ఫిర్యాది అయిన మహమ్మద్ అజీమ్, తండ్రి కరీం, వయసు 32 సంవత్సరాలు, కులం తుర్క కాసి, గ్రామం తుర్క కాసి కాలనీ, సముద్ర లింగాపూర్ అనునతడు పోలీస్ స్టేషన్కు వచ్చి ఇచ్చిన దరఖాస్తు ఏమనగా తన భార్య మహమ్మద్ ఖాసింబి, వయసు 30 సంవత్సరాలు అనునామెకు గురువారం రోజున జ్వరం రాగా ఫిర్యాది తన భార్యను తీసుకొని తిమ్మాపూర్ గ్రామంలోని ఆర్ఎంపీ డాక్టర్ అయిన జజ్జరి దేవేందర్ వద్దకు సాయంత్రం నాలుగున్నర గంటలకు తీసుకుని వెళ్లగా దేవేందర్ పిర్యాది భార్యను పరిశీలించి తుటికి ఇరువైపులా ఇంజక్షన్లు ఇచ్చి మందులు రాసి పంపగా, మరునాడు జ్వరం తగ్గకపోయేసరికి మళ్ళీ తేదీ శు క్రవారం రోజున సాయంత్రం ఐదు గంటలకు ఫిర్యాది తన భార్యను దేవేందర్ వద్దకు తీసుకొని వెళ్లగా పరిశీలించి ఫిర్యాది భార్యకు మొదటి చిన్న సైజు గ్లూకోజ్ ఎడమ చేయికి పెట్టి దానిలో ఇంజక్షన్ వేసి పూర్తిగా ఎక్కించిన తరువాత మరలా పెద్ద సైజు గ్లూకోజ్ పెట్టి దానిలో ఇంజక్షన్ వేసి ఎక్కిస్తూ ఉండగా ఒక్కసారి చలి ఎక్కువ అయి గ్లూకోజ్ పెట్టిన ఎడమ చేయికి మంట వచ్చి స్పృహ కోల్పోగా వెంటనే ఫిర్యాది బంధువులు ఎల్లారెడ్డిపేట లోని అశ్విని, హాస్పిటల్ కి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ శనివారంరోజున రాత్రి 00:42 గంటలకు మరణించినదని డాక్టర్లు తెలిపినారు.ఫిర్యాది భార్య జ్వరంతో బాధపడుతున్న విషయం తెలిసి కూడా ఇంజక్షన్ వేస్తే ప్రాణం పోతుందని తెలిసికూడా జజ్జరి దేవేందర్, స్వతహాగా ఇంజక్షన్ మరియు గ్లూకోజ్ పెట్టే అర్హత లేకున్నా గ్లూకోజ్ ద్వారా ఇంజక్షన్ ఇచ్చి ఫిర్యాది భార్య మరణానికి కారణం అయినాడని దరఖాస్తుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎల్లారెడ్డిపేట ఎస్సై రమాకాంత్ తెలిపినారు.

కామారెడ్డి పట్టణంలో తీరనున్న కరెంటు కష్టాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28 (జనం సాక్షి)

33/11కేవీ సబ్ స్టేషన్ ను ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ మంజూరు చేయించారు దీనికి కామారెడ్డి పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో ఉన్న సబ్ స్టేషన్ లపై లోడ్ ఎక్కువ పడటం వలన మరియు చుట్టుపక్కల గ్రామాల్లో ఏదైనా సమస్య ఏర్పడినప్పుడు కామారెడ్డి సబ్ స్టేషన్ నుండి కరెంటు ఇవ్వడం ద్వారా కామారెడ్డి పట్టణానికి కరెంట్ సమస్యలు ఉత్పన్నము అవుతున్నాయని విద్యుత్ శాఖ అధికారులు తన దృష్టికి తీసుకువచ్చారని, ఈ విషయమై ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో మరియు సి అండ్ ఎండి ఆఫ్ ఎన్పీడీసీఎల్ వరంగల్ కర్నాటి వరుణ్ రెడ్డి తో మాట్లాడి కామారెడ్డి పట్టణానికి నూతనంగా 3311 కె.వి సబ్ స్టేషన్ కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో మంజూరు చేయించానన్నారు.

దీనివలన కామారెడ్డి పట్టణానికి రాబోయే 25 సంవత్సరాల వరకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా

ఇ సబ్ స్టేషన్ ఉపయోగ పడుతుందన్నారు.33/11 కె.వి. విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించారు.త్వరలో పనులు ప్రారంభిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. రెండు.మూడు నెలల లోపు సబ్ స్టేషన్ అందుబాటులోకి వస్తుందన్నారు.

ఆటోలకు టాప్ నంబర్లు వేయించుకోవాలి

బెల్లంపల్లి, డిసెంబర్ 28, (జనంసాక్షి)

బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆటోలకు ఆటోల యజమానులు టాప్ నంబర్లు వేయించాలని బెల్లంపల్లి ఆటో యూనియన్ అధ్యక్షుడు కట్ట రామ్ కుమార్ పిలుపునిచ్చారు. బెల్లంపల్లి పట్టణానికి విచ్చేస్తున్న ఆటో డ్రైవర్లు టాప్ నంబర్లు లేకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటో టాప్ నంబర్స్ వేసుకోవాలని, లేనట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చాలా రోజుల నుండి ఆటోలకు టాప్ నంబర్లు వేసుకోవాలని చెప్పుకుంటూ వస్తున్నామని, అయినప్పటికీ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్యాసింజర్లు లగేజ్ లు మర్చిపోతున్నారని, ఏ ఆటోలలో ప్యాసింజర్లు వస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఎవరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటో టాప్ నంబర్లు వారు వేసుకోవాలన్నారు. బెల్లంపల్లి పట్టణ వన్ టౌన్, టూ టౌన్ పరిధిలోని ఆటోలు టాప్ నెంబర్ల కోసం ఆటో యూనియన్ ని సంప్రదించాలని అన్నారు. బెల్లంపల్లి తాళ్ల గురజాల, కన్నెపల్లి, భీమిని, నెన్నెల, వేమనపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటోలు ఆయా పోలీస్ స్టేషన్లలో టాప్ నంబర్లు వేసుకోవాలన్నారు. జనవరి 5వ తేదీ వరకు టాప్ నంబర్లు వేసుకోవడానికి సమయం ఇస్తున్నామని అన్నారు. మంచిర్యాల నుంచి బెల్లంపల్లి నడుస్తున్న ఆటో డ్రైవర్లు జనవరి 5 నుంచి మంచిర్యాల ఆటో పాయింట్ కావాలంటే ఖాకి యూనిఫాం, డ్రైవింగ్ లైసెన్స్, ఆటోటాప్ నంబర్ ఉండాలని, అవి ఉన్న వారికే ఆటో పాయింట్ ఉంటుందని అన్నారు. ఈవిషయాన్ని నియోజకవర్గ పరిధిలోని ఆటో యజమానులు, డ్రైవర్లు గమనించాలన్నారు.

టి ఎన్జీఓ సంఘం కరీంనగర్ టౌన్, చొప్పదండి

యూనిట్ల ఎన్నికలు ఏకగ్రీవం

టి ఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి.

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 28 (జనం సాక్షి) :

శనివారం రోజు స్థానిక టీఎన్జీఓ సంఘ భవనంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం ఎన్జీవోల సంఘం కార్యదర్శి సంగేం లక్ష్మణరావు ఎన్నికల అధికారిగా కరీంనగర్ హేడ్ కోటర్ టౌన్ యూనిట్, చొప్పదండి తాలుకా ఎన్నికలను నిర్వహించారు. ప్రతి పదవికి సింగిల్ నామినేషన్ రావడంతో ఎన్నికలను మొత్తము ఏకగ్రీవమైనట్టు కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి ఫలితాలు ప్రకటించారు. ఈ సందర్భంగా టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఎసి చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...శనివారం రోజు ఎన్నికైన ప్రతి యూనిట్ సభ్యునికి శుభాకాంక్షలు తెలియాచేస్తూ ఎన్నికైన సభ్యునికి శాలువ, పూలమాలతో సత్కరించడం జరిగింది. రాబోయే రోజుల్లో వారు సంఘానికి సంఘ కార్యక్రమాలకు కట్టుబడి సంగటితంగా ఉండి ఉద్యోగుల సమస్యలపై పోరాడుతూ సంఘానికి, సంఘ సభ్యులకు చేయూతను అందిస్తూ క్రమశిక్షణతో ఉండి అటు ఉద్యోగానికి ఇటు సంఘానికి జవాబుదారీగా పనిచేయాలని కోరడం జరిగింది. ఇది సర్వీస్ యూనియన్ అని ఎలాంటి లాభాబీక్ష లేకుండా సేవ చేసే వారి నాయకులవుతారని నాయకుడి కోసం ఎదురు చూడవలసిన అవసరం లేదని బాధ్యత తీసుకొని పని చేస్తే మనమే నాయకులవుతామని అన్నారు. కరీంనగర్ టౌన్ యూనిట్ అధ్యక్షుడుగా మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శిగా వెలిచాల సుమంత్ రావు, అసోసియేట్ అధ్యక్షులుగా పత్తేం శ్రీనివాస్, కోశాధికారిగా సల్వాజి తిరుమలరావు, ఎన్నికవ్వడం జరిగింది. చొప్పదండి తాలూకా అధ్యక్షులుగా కామ సతీష్ , కార్యదర్శిగా గిరిధర్ రావు, అసోసియేట్ అధ్యక్షులుగా సత్యం, కోశాధికారిగా తిరుపతి లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీవో నాయకులు కాళిఛరణ్, అరవింద్ రెడ్డి, టిఎన్జీవోల నాయకులు నరసింహ స్వామి, రవీందర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, హర్మీందర్ సింగ్, బిక్షపతి రాజేశ్వరరావు, శంకర్, పోలు కిషన్, కొండయ్య, శైలజ, రాధిక, లత, శారద, రఘు, శ్రీనివాసరావు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు,

సంస్కారహీనంగా మాట్లాడుతున్న పుట్ట మధు..!

విలేకరుల సమావేశంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్

రామగిరి, (జనంసాక్షి) :

ఇంటికి ఎవరైనా అతిథులు వస్తే వారిని గౌరవించడం సాంప్రదా యమని, తన తల్లిదండ్రులు ఇదే నేర్పారని.. తనకున్న సానిహిత్యంతో తన ఇంటికి అతిథులుగా వచ్చిన పోలీసు అధికారులకు శాలువాలు కప్పి సన్మానిస్తే.. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఇందులో సైతం రాజకీయ కోణం చూడడం తన సంస్కారహీనత్వానికి నిదర్శనమని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం నాగపల్లి క్రాస్ రోడ్డు లోని మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనను వార్డు మెంబర్ గా గెలవని వ్యక్తి అని పుట్ట మధు మాట్లాడం పై తిరుపతి యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని తాను వార్డు మెంబర్ గా పోటీ చేయలేదని జెడ్పిటిసి గా పోటీ చేసినట్లు తెలిపారు. దుద్దిళ్ళ కుటుంబం అండతో రాజకీయంగా ఎదిగి వెన్నుపోటు పొడిచిన చరిత్ర నీదని ఆగ్రహం వ్యక్తం చేశారు. లాయర్ దంపతులు గట్టు వామన్ రావు నాగమణి హత్య, తదనంతరం విచారణ సమయంలో పుట్ట మధు ఎక్కడికి వెళ్లి తల దాచుకున్నాడో, ఎవరు అతనికి షెల్టర్ ఇచ్చారో అంతా తనకు తెలుసునని సమయం వచ్చినప్పుడు అన్ని బయటపెడతా అని హెచ్చరించారు. తప్పు చేసిన వారిపై పోలీసులు చట్టప రంగా కేసులు నమోదు చేస్తుంటే కాంగ్రెస్ నాయకులు కేసులు పెట్టిస్తున్నారని ఆరోపించడం సరికాదన్నారు. రాజకీయాల్లో సహేతు కమైన విమర్శలు చేయాలే తప్ప.. వ్యక్తిగత విమర్శలు సబబు కాదన్నారు. పుట్ట మధు ఇకనైనా తన పద్ధతిని మార్చుకోవాలని లేకుంటే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తగిన బుద్ధి చెప్పి తీరుతారని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో అధిక సంఖ్యలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి బండి సమక్షంలో కమలం గూటికి చేరిన మల్కాపూర్ మాజీ గ్రామ సర్పంచ్ , ప్రజా ప్రతినిధులు

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 28 (జనంసాక్షి) :

28 వ డివిజన్ అశోక్ నగర్ క్యాలెండర్ ఆవిష్కరించిన బండి సంజయ్

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ సమక్షంలో మల్కాపూర్ తాజామాజీ గ్రామ సర్పంచి గొట్టే పోశయ్య జ్యోతి, గ్రామ ప్రజాప్రతినిధులు శనివారం రోజున కమలం గూటికి చేరారు. మల్కాపూర్ వార్డ్ మెంబర్స్ జాడి అశోక్, కటకం రాజు, సుధగోని రాజేశం గౌడ్, ఆటో యూనియన్ అధ్యక్షుడు, మాజీ వార్డ్ మెంబర్ గంట మోహన్ లతో పాటు కాంగ్రెస్ బీఆర్ఎస్ కు చెందిన 40 మంది కార్యకర్తలు కాషాయతీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు కదార్ల రతన్ , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ నగర పాలక సంస్థ 28వ డివిజన్ అశోక్ నగర్ బిజెపి నేత గొట్టిముక్కల ఉమరాణి – వెంకటరమణ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సర నూతన క్యాలెండర్ ను కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం రోజున పార్లమెంట్ కార్యాలయంలో ఆవిష్కరించారు.

పీజేఆర్ అంటే పేరు కాదు బ్రాండ్...!

మంథని, (జనంసాక్షి) :

ప్రజల గుండెల్లో ఆయన ఎప్పటికీ చిరంజీవే చివరి శ్వాస వరకు పేదలు, కార్మికుల కోసమే పరితపించారు ప్రభుత్వం తరపున నివాకులు అర్పించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

పీజేఆర్(పి.జనార్ధన్ రెడ్డి) అంటే పేరు కాదు.. ఒక బ్రాండ్ అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. శనివారం పీజేఆర్ 17వ వర్ధంతి సందర్భంగా ఖైరతాబాద్ కూడలి లోని ఆయన విగ్రహానికి ప్రభుత్వం తరపున రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పేదలు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పీజేఆర్ చేసిన సేవలను ఆయన గుర్తు చేసుకు న్నారు. కొంత మంది రాజకీయ నాయకులే ప్రజల గుండెల్లో చిరం జీవిగా ఉంటారు.. ఆ జాబితాలో పీజేఆర్ ముందు వరుసలో ఉంటార న్నారు. పేదలు, కార్మికుల పక్షపాతి గా చివరి శ్వాస వరకు వారి కోసమే తపించారు' అని కొనియాడారు. చివరి వరకు వరకు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమే శ్వాసగా బ్రతికారని, సీఎల్పీ నాయకుడిగా రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రం లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలపై గలమెత్తి. నా ప్రాంతం... నా ప్రజలే ముఖ్యం అంటూ సొంత పార్టీ సీఎం పైనే ధిక్కార స్వరం వినిపించిన నేత అని పేర్కొన్నారు. ఎంతో మందికి రాజకీయాల్లో ఓనమాలు నేర్పించి, పెద్ద పెద్ద నాయకులుగా తయారు చేసిన చరిత్ర పీజేఆర్ ది అని గుర్తు చేసుకున్నారు. పీజేఆర్ స్ఫూర్తితోనే 'ప్రజా ప్రభుత్వం' ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని పేదలు, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి, సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, పీజేఆర్ కుమార్తె విజయా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లాలో 2,38,682 దరఖాస్తులు

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులు వేగవంతంగా నిర్వహించాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28 (జనం సాక్షి)

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులు వేగవంతంగా, నాణ్యతతో, పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పారిశుధ్యం, త్రాగు నీరు, ఇంటి పన్ను వసూళ్లు, సి.సి. చార్జీలు, ట్రాక్టర్ నెలవారీ వాయిదాల చెల్లింపులు, కంపోస్టు ఎరువుల తయారు, భవన నిర్మాణాల అనుమతులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే, వనమహోత్సవం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, మహిళా శక్తి, అంశాలపై ఎంపిడిఒ లు, ఎంపీఒ లు, మిషన్ భగీరథ ఇంజనీర్లు, గ్రామీణాభివృద్ధి అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొనసాగుతున్నదని, జనవరి 3 లోగా సర్వే పూర్తిచేయాలని అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సర్వే తీరును పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో 2,38,682 మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, ఇప్పటివరకు 1,39,194 సర్వే జరిగిందని, 62 శాతం మేర సర్వే పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగించాలని తెలిపారు. మురికి కాల్వల్లో చెత్తతో నీరు రోడ్లపైకి రాకుండా శుభ్ర పరచాలని తెలిపారు. దోమల వ్యాప్తి నివారణకై పిచికారి చేయాలనీ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వచ్చే వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. గత సంవత్సరంలోని అనుభవాలను దృష్టిలో ఉంచుకొని త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. మిషన్ భగీరథ నీటి సరఫరా, ఏమైనా లీకేజి ఉంటే ముందుగా శరచేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటిపన్ను వసూళ్లు చేయాలని వచ్చే జనవరి లోగా 100 శాతం పన్నులు వసూళ్లు చేయాలని తెలిపారు. సి.సి.చార్జీలు, ట్రాక్టర్ నెలవారీ బ్యాంకు కిస్తీలు చెల్లించాలని అన్నారు. ఇంటింటి చెత్త సేకరణ ద్వారా కంపోస్టు ఎరువును తయారు చేయాలని, అట్టి ఎరువును అవసరం మేరకు వినియోగించుకొని, మిగతాది విక్రయించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో భవన నిర్మాణాలకు, లే అవుట్ అనుమతులు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇవ్వాలని, 45 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని, వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. వణమహోత్సవం కార్యక్రమం క్రింద పనులు పూర్తిచేసి, విత్తనాలు నాటాలని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద జాబ్ కార్డు కలిగిన ప్రతీ ఒక్కరికీ పనులు కల్పించాలని, లేబర్ మొబైలైజేషన్ చేయాలని అన్నారు. వంద రోజుల పనిదినాలు కల్పించాలని తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమం క్రింద బ్యాంక్ లింకేజీ, స్త్రీ నిధి క్రింద ఋణాలు మంజూరు చేయడం, తీసుకున్న రుణాలను వసూళ్లు చేయాలని తెలిపారు. మహిళా శక్తి క్యాంటీన్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతివనాలను పరిశీలించి మొక్కల ఎదుగుదలకు వాటరింగ్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, మిషన్ భగీరథ, గృహ నిర్మాణం, ఎంపిడిఒ లు, ఎంపీఒ లు, గ్రామీణాభివృద్ధి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పులి జాడ కోసం ఫారెస్ట్ అధికారుల గాలింపు

నల్లబెల్లి, డిసెంబర్ 28 (జనంసాక్షి):

మండలంలోని రుద్రగూడెం గ్రామ శివారులో గత రెండు రోజులుగా పెద్ద పులి సంచారంతో చుట్టుపక్కల గ్రామా ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. చుట్టుపక్క గ్రామాల పంట పొలాల్లో పులి తిరుగుతుండడంతో ఫారెస్ట్ అధికారులు, పోలీసులు పులి కోసం శనివారం గాలింపు చర్యలు చేపట్టారు. రుద్రగూడెం పెద్ద తండ గ్రామస్తులకు శనివారం ఉదయం పులి కనబడినట్లు చెప్తున్నారు. రుద్రగూడెం శివారులో పులి సంచరించిన ప్రదేశాన్ని నర్సంపేట ఏసిపి కిరణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ రుద్రగూడెం గ్రామ శివారులో పులి సంచరిస్తుండడంతో చుట్టుపక్క గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ రవి కిరణ్, ఎస్సై గోవర్ధన్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28 (జనంసాక్షి)

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని అసెంబ్లీలో మాట్లాడాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి పి ఏ కు శనివారం మున్సిపల్ కార్మికులు సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా స్థానిక ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర కమిటీ సూచన మేరకు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి పి ఏ కు వినతి పత్రం ఇవ్వడానికి మున్సిపల్ యూనియన్ నాయకత్వం వెళ్లడం జరిగింది వారు అందుబాటులో లేకపోవడం వలన వారితో ఫోన్లో మాట్లాడడం జరిగింది వారు సానుకూలంగా స్పందిస్తూ మున్సిపల్ కార్మికుల పర్మనెంట్ కనిస వేతనం 26,000 వేల రూపాయలు తదితర న్యాయమైన డిమాండ్ల కోసం అసెంబ్లీలో మాట్లాడుతానని మా పిఏ కు ఇవ్వాలని తెలుపగా వారి సూచన మేరకు పిఏ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు రాజనర్సు, జిల్లా కార్యదర్శి ఎండి మహబూబ్ అలీ, జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్, కాట్రియాల ప్రభు, దీపక్, గంగాధర్,నాయకులు, శివరాజవ్వ, జ్యోతి, సాయిలు, రవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగ జలగలంచ రోడ్డు

ములుగు ప్రతినిధి, డిసెంబర్ 28(జనంసాక్షి)

నిత్యం వేలాది మంది ప్రయాణికులు ప్రయాణించే రోడ్డు ప్రమాదకరంగ ఉందని హెచ్చరికలు పెట్టక పోవడం ఆశ్చర్యం వేస్తుంది. తాడ్వాయికి సమీపంలోని జలగలంచ రోడ్డుకు ఎడమవైపున మట్టి రాల్లుకొట్టుక పోయాయి. రెండు వాహనాలు ఓకేసారి వస్తెమాత్రం అదుపుతప్పి వాగులో పడుతున్నాయి. ప్రతీ రోజు ఇక్కడ వాహనాలు డీకొనడమో, బోల్తా పడటమో ఏదోక ప్రమాదం జరుగుతుంది. ఈ విషయం సంబందిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు జిల్లా కలెక్టర్ కు, ప్రయణికులకు తెలసిన విషయమె హైవె అధికారులు అయితే ఇన్నాల్లు పట్టించుకోలేదు పైనుంచి వత్తిడి వచ్చినట్లుంది. అందుకే రెండురోజుల క్రితం జలగలంచ వాగును సందర్శించారు. కూలీలతో తాడ్వాయి నుంచి పస్రాకూ వెల్లె వైపున "వాగుకు తెల్లటి రాళ్లతో ప్రమాదం" అని హెచ్చరికలు ఏర్పాటు చేయించారు. వాగు వద్దకు వేగంగా వచ్చిన వాహనాలు వాగు వద్దకు రాగానే నిదానమై పోతున్నాయి. ఈ రోడ్డును ఇప్పటికైన వాగుకు రెండువైపుల రక్షణకవచాలు కట్టకపోతె మినిజాతరకు వాహనాలు నడవలేని పరిస్థితులు ఉంటాయి. హైవేరోడ్డు అయినందున వాహనాల రద్దీ బాగా ఉంటుంది. వ్హానాలలో వెల్లె ప్రయణికులు ఇక్కడికి రాగానె భయపడు తున్నారు. సంబందిత శాఖ అధికారులు పట్టింపులేనట్లుగ ఉన్నారు. మంత్రి సీతక్క పట్టించుకున్నట్లయితే జలగలంచ ఈ రోడ్డు మరమ్మత్తులు జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రజలు కోరుతున్నారు.

ఆర్మూర్ డివిజన్ పరిధిలో గంజాయి విక్రయాలు అరికట్టాలి

ఏసిపికి వినతి పత్రం సమర్పించిన సిపిఐ నాయకులు

ఆర్మూర్,డిసెంబర్ 28 (జనంసాక్షి):

ఆర్మూర్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయని పోలీసులు వాటినీ అరికట్టాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) నిజామాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరెపల్లి సాయిలు అన్నారు. శనివారం ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వరరావు ను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్మూర్ డివిజన్ కేంద్రంలోనే కాకుండా మండలాల నుండి పల్లెల్లో కూడా గంజాయి విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయన్నారు. యువత, విద్యార్థులు,గంజాయి,మత్తు పదార్థాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. గంజాయి సేవించిన మత్తులో తల్లిదండ్రులపై దాడులకు దిగడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. తక్షణమే గంజాయి విక్రయించే వారిపై ఉక్కు పాదం మోపాలని, నూతన సంవత్సర వేడుకలో యువత చెడు మార్గంలోకి వెళ్లకుండా పోలీసులు భద్రత పెంచాలని ఏసీపీని కోరారు. సానుకూలంగా స్పందించిన ఏసిపి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సోమా, శ్రీను,మాదరి నరేష్,దుర్గం రాజేందర్ పాల్గొన్నారు.

ట్రెంచ్ కటింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలి

కన్నాల, పందులపెల్లి గ్రామాలలో ట్రెంచ్ కటింగ్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

మంథని, (జనంసాక్షి) :

వరంగల్ -మంచిర్యాల జాతీయ రహదారి ఎన్.హెచ్ 163 జీ నిర్మాణానికి సేకరించిన భూములలో ట్రెంచ్ కటింగ్ పనులు పూర్తి చేసి జాతీయ రహదారి ఆథారిటి అప్పగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ మంథని మండలంలోని కన్నాల, పందులపెల్లి గ్రామాలలో ట్రెంచ్ కటింగ్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. మంచిర్యాల-వరంగల్ -ఖమ్మం జిల్లాలను కలిపే 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే సేకరించిన భూమిని జాతీయ రహదారుల అథారిటీ అప్పగించామని, మంథని మండలం కన్నాల, పందులపెల్లి గ్రామాలలో ట్రెంచ్ కటింగ్ పనులను ప్రారంభించిందని, భూములలో ట్రెంచ్ పనులను సకాలంలో పూర్తి చేసి, జాతీయ రహదారి నిర్మాణ పనులు సజావుగా జరిగేందుకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జాతీయ రహదారి కింద సేకరించిన భూములలో ఎసంగి పంటలు సాగు చేయరాదని రైతులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని తహసిల్దార్ రాజయ్య, సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్షరాల ప్రపంచం - 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్

స్కై ఫౌండేషన్ ఫౌండర్, ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్

హైదరాబాద్, డిసెంబర్ 28 (జనంసాక్షి)



కాలానుగుణంగా ఇంతింతై అత్యున్నతమైన స్థాయిలో హైదరాబాద్ బుక్ ఫెయిర్ ను నిర్వహిస్తున్నారు. గతం కన్నా బిన్నంగా అనేక మార్పులు చేసి విభిన్నంగా మార్చి పుస్తకప్రియులకు అద్వితమైన మధురానుభూతి పొందేలా చేసారు. ఆధునికమైన టెక్నాలజీ ఒక్క క్లిక్ తోనే అనేక సమాచారం పొందుతున్న ఈ కాలంలో కూడా పుస్తకాలకు గుర్తింపునివ్వడం, ప్రింటింగ్ చేయడం, సమాజానికి అందించడం అనేది కవులు, కళాకారులు, రచయితులు, పబ్లిషర్ల గొప్పతనం, ఎప్పటికప్పుడు ఆధునికంగా ఆలోచిస్తూ ఆధునికతతో పోటీపడుతూ టెక్నాలజీ కన్నా దీటుగా పుస్తకాలను అందించడం, వాటిని ఆదరించడం కూడా పుస్తకప్రియులు గొప్పతనం. రెండు వేదికలు ఏర్పాటు చేయడం ఎందరికో బాటలు, మరికొందరికి మార్గదర్శకం, ప్రపంచ రచయితలతో పాటు, ఇండియా రచయితల ఫొటోలతో ఫ్లెక్సీలు పెట్టడం వాళ్ళను స్మరించుకునేలా చేస్తున్నాయి. కాలిగా స్థలం ఉంది అనేది ఎక్కడ కనిపించకుండా స్టాల్స్ తో పూర్తిగా నిండి ఉండడం నిర్వాహకులు గొప్ప విజయన్నే సాధించారు. ప్రభుత్వం ఏర్పాట్లను చాల గొప్పగా ఏర్పాటు చేసి, ఎవ్వరికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ప్రణాళిక బద్ధంగా హైదరాబాద్ బుక్ ఫెయిర్ ను నిర్వ హిస్తూ ప్రపంచానికి గొప్ప పుస్తక పరి చయ వేదికగా మలుస్తున్నారు. ఎందరో రచయితలు , కవులు కళాకారులూ సమాజం పట్ల వాళ్ళ భావనలను కలం రూపంలో వ్యక్తపరుస్తూ కలం గొప్పతనాన్ని నేటి తరానికి అందించే మహానుభావులందరికి స్కై ఫౌండేషన్ తరపున అభినందనలు తెలిజేస్తున్నామని స్కై ఫౌండేషన్ ఫౌండర్, ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్ అన్నారు.

పంట దిగుబడుల ఎగుమతి కోసం ప్రణాళికలు

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):

టస్సార్, పత్తి, మిర్చి ఎగుమతి చేసేందుకు జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నుండి టస్సార్, పత్తి మరియు మిర్చిలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతి చేసేందుకు జిల్లా స్థాయి వెబ్సైట్ రూపొందించాలని తెలిపారు. రైతుల పారిశ్రామికాభివృద్ధికి, ఉపాధి, గ్రామీణ వ్యవసాయ ఉత్పత్తులను గుర్తించడానికి, వ్యాపారాల నిర్వహణకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఆయన తెలిపారు. ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి గల అడ్డంకులను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లానుండి ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధికి అవసరమైన కార్యాచరణ చర్యలు చేపట్టాలని సూచించారు. అటువంటి ఉత్పత్తుల బేస్ లైన్ డేటాను రూపొందించాలని స్పష్టం చేశారు. ఉత్పత్తి నాణ్యత నైపుణ్యాభివృద్ధిని మెరుగుపరచడానికి ఉత్పత్తిదారులను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహద పడుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను అనుసంధానం చేస్తూ రైతులు సద్వినియోగం చేసుకునే విదంగా అవగహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి వర్చువల్ ద్వారా హైదరాబాద్ నుండి డైరెక్టర్ జనరల్ ఫారెన్ ట్రేడ్ ప్రతినిధి శైలజతో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, నాబార్డు డీడీఎం రవి కుమార్, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, ఉద్యాన వనశాఖాధి వెంకటేశం, సెరికల్చర్ అధికారి సమ్మయ్య, ఖాదీ గ్రామీణాభివృద్ధి శాఖ ఏడి రాఘవరావు, జిన్నింగ్ మిల్లు, రైస్ మిల్లర్ల, టస్సార్ కో ఆపరేటివ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆహ్లాదకర వాతావరణంలో తాటికొండ అంగన్వాడి సెంటర్

స్టేషన్ ఘన్పూర్, డిసెంబర్ 28 , (జనం సాక్షి) :

మండలంలోని తాటికొండ గ్రామంలో గల ఒకటవ అంగన్వాడి సెంటర్ ను స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ నిర్వాహకులు అంగన్వాడి సెంటర్ ను ఆహ్లాదకర వాతావరణంలో ఉండేలా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ పద్మ మాట్లాడుతూ పిల్లలు ఆడుకునే విధంగా బొమ్మలతో, పెయింటింగ్, ఆట వస్తువులను, అక్షరమాలను వివిధ కలర్లతో ఆహ్లాదకరంగా ఉండేలా రంగులతో పెయింటింగ్ వేయించారని అన్నారు. అంగన్వాడి సెంటర్ ను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడంవల్ల పిల్లల మానసిక నైపుణ్య అభివృద్ధిని పెంచడానికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. పిల్లలు కూడా రోజు అంగన్వాడి సెంట ర్ కి వచ్చి ఆడుకునే విధంగా, చదువుకునే విధంగా ఉపయోగపడతాయని అన్నారు. అంగన్వాడి సెంటర్ ను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు కృషిచేసిన ఇంచార్జ్ డిడబ్ల్యూఓ, సిడిపిఓ ఫ్లోరెన్స్ కి, సూపర్వైజర్ సంధ్యా రానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంగన్వాడి సెంటర్ ను అందంగా తీర్చిదిద్దినందుకుగాను గ్రామస్తు లు కూడా సంతోషం వ్యక్తం చేశారు.

జనవరి 1న చలో భీమా కోరేగావ్

(ప్రత్యేక ప్రతినిధి / జనంసాక్షి)

జనవరి 1న మహారాష్ట్రలోని పూణే ప్రాంతంలోని బీమా కోరేగావ్ నది పరివాక ప్రాంతంలోని 1818 డిసెంబర్ 27 నుంచి జనవరి 1న ఉదయం వరకు వీరోచితంగా పోరాడి విజయం సాధించిన సందర్భంగా లక్షలాది మంది రాష్ట్ర, దేశ, ప్రపంచ నలు మూలల నుండి లక్షలాది మంది పాల్గొని ఆ పోరాటంలో అమరులైన వారికి శ్రద్ధాంజలి ఘటించి విజయవోత్సవాలను జరపడం జరుగుతుంది. కావున బిసి ఎస్సీ, ఎస్టీ, బహుజనవాసులు, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వాదులు మూతికి ముంత ముడ్డికి చీపురు అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడిన సమాజం పిష్య బ్రాహ్మణ అరాచకాలను వ్యతిరేకించి బిసి, ఎస్సీ, ఎస్టీ లను వెట్టి చాకిరి చేయిస్తు చిత్రహింసలు పెట్టిన 28000 బ్రాహ్మణుల పిశ్య సైనికులను కేవలం వారు పెట్టిన చిత్ర హింసలను అరాచకాలను కండ్ల ఎదుటనే భార్యలను పిల్లను వివిధ రకాలుగా చిత్ర హింసలు పెడుతుంటే తట్టుకోలేక మన మహర్ లు కేవలం 500 మంది సైన్యంగా ఏర్పడి నిద్రాహారాలు లేకుండా 28000 మంది బ్రాహ్మణ పిశ్యా సైన్యాన్ని 500 మంది మహార్ సైన్యం తర్మి తర్మీ నది దాటి నరికి నరికి చంపిన చరిత్ర మన ఎస్సీ ఎస్టీ బీసీ లది అందుకే జనవరి 1న పండగల లక్షలాది మంది పాల్గొని అక్కడే నూతన సంవత్సరాన్ని స్వచ్ఛందంగా జరుపుకుంటారుకావున తెలుగు రాష్ట్రాల నుండి లక్షలాది మంది పాల్గొని జయప్రదం చేయాలని రిపబ్లికాన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్మంది రమేష్ చంద్ర, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిర్మించినటువంటి ఆర్.పి.ఐ (ఐ). పార్టీ ఆయనరాజకీయ వారసత్వాన్ని మనం కొనసాగించాలని, అది మన బాధ్యత అని ఆయన తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
29 డిసెంబర్ 2024

పాలమూరు- డిండి ఎత్తి పోతల ప్రతిపాదనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి

- ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రజలకు పాలమూరు అధ్యయన వేదిక పిలుపు

మహబూబ్‌నగర్, డిసెంబర్ 28 (జనంసాక్షి) : ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రజలు పాలమూరు- డిండి ఎత్తిపోతల ప్రతిపాదనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ ఎం.రాఘవాచారి కోరారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ పథకాన్ని జూరాల ప్రాజెక్టు నుంచి నీరు తీసుకునే స్థలాన్ని శ్రీశైలం ప్రాజెక్టులోకి మార్చి నప్పటి నుండి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాలకు దక్కుతుంది అనే నీటిని అక్రమంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా కు తరలించ టానికి అనేక తప్పుడు ప్రతిపాదనలు ముందుకు తీసుకు వచ్చిందని పేర్కొన్నారు. ఈ దుర్మార్గం జరుగ కుండా మనం అందరినీ కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళనలు ఉద్యమాలు చేశామని, అప్పటి అధికార పార్టీ మన పోరాటం తీవ్రతను గుర్తించక తప్పలేదని, అప్పటి మంత్రి జూపల్లి కృష్ణారావు లెటర్ హెడ్ మీద జిల్లా అధికార పక్ష ప్రజా ప్రతినిధులు 14 మంది ముఖ్యమంత్రికి లేఖ రాశారని గుర్తు చేశారు. ఆ లేఖలో మన జిల్లాకు జరిగే నష్టం వివరించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కల్వకుర్తి ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని ప్రశ్నించారని, అసెంబ్లీ లో ఆనాటి ముఖ్యమంత్రి కే సి ఆర్ పాలమూరు-డిండి ప్రతి పాదన అమలు చేయడం లేదని ప్రకటించారని తెలిపారు. అనేక పోరాటాల ఫలితంగా ఈ ప్రకటన వెలువడిందని తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా సాగునీటి సమస్య పరిష్కారానికి గత ప్రభుత్వం న్యాయమైన కృషి చేయలేదని గుర్తించి నందు వల్లనే ప్రజలు ఆ ప్రభుత్వాన్ని ఇంటికి పంపి తిరిగి కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తీసుకు వచ్చారని, వచ్చి ఏడాది గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేదని, జిల్లా సహజ వనరుల తరలింపు పెరిగి పోయిందని, గత ప్రభుత్వ హయాంలో వ్యతిరేకించిన పాలమూరు-డిండి లిఫ్ట్ పథకాన్ని మళ్లీ ముందుకు తీసుకు వచ్చారని తెలిపారు. ఆనాడు 14 నియోజకవర్గాల్లో వేలాది మంది ప్రజల తో కలిసి ధర్నా లు చేసిన సంగతి చాలా సౌకర్యంగా గాలికి వదిలేశారని, అప్పటి మంత్రి జూపల్లి కృష్ణారావు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ లో కూడా మంత్రి గా ఉన్నారని తెలిపారు. అప్పటి ప్రతిపక్ష శాసనసభ్యుడు వనపర్తి ధర్నా శిబిరాన్ని ఏర్పాటు చేసిన జిల్లెల చిన్నారెడ్డి ఇప్పుడు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడుగా ఉన్నారని, వీరు నీటి తరలింపు అక్ర మాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు అమాయకంగా ఊరుకుంటారని, బతుకు జీవుడ అని వలసలు పోతారు అని పాలకులు అనుకుంటున్నారని, ప్రజలు ప్రజానుకూల పార్టీలు గట్టిగా పోరాటాలు చేయకపో తె మహబూబ్ నగర్ జిల్లా శాశ్వతంగా నష్టపోతు న్నదని, జిల్లా విద్యావంతులు, మేధావులు, విద్యార్థులు, ప్రజాస్వామిక వాదులు మన జిల్లా భవిష్యత్తు కోసం కృషి చేయాలని ఈ అక్రమాలను అరికట్టాలని కోరారు. పాలమూ రు రంగారెడ్డి జిల్లాల సాగునీటి సమస్య పరిష్కారం కోసం పాలమూరు-డిండి పేరున ముందుకు తెచ్చిన సాగునీటి తరలింపు దుర్మార్గం అడ్డుకునే పోరాటాలు ఉధృతం చేస్తామ ని, ప్రజలు ఏమీ చేయలేరని ప్రభుత్వాలు అనుకోకూడదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

12 గంటల వరకు వ్యాపార, వాణిజ్య సదుపాయాలు తెరిచి ఉంచాలి

- ఎంఐఎం అధినేత అసదుద్దీన్‌కు కరీంనగర్ నేతల విజ్ఞప్తి
- డీజీపీకితో ఫోన్లో మాట్లాడి విజ్ఞప్తి చేసిన అసద్

కరీంనగర్, డిసెంబర్ 28 (జనంసాక్షి) : రాత్రి 12గంటల వరకు వ్యాపార వాణిజ్య సముదాయాలు తెరిచి ఉంచే విధంగా తెలంగాణ వ్యాప్తంగా ఒకే రకమైన చట్టాన్ని అమలు చేయాలని ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ.. తెలంగాణ డిజిపికు విజ్ఞప్తి చేశారు. శనివారం కరీంనగర్ ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎంఐఎం కార్పొరేటర్లు, నేతలు, ఈ అంశంపై హైదరాబాద్ వెళ్లి ఎంఐఎం పార్టీ జాతీయ కార్యాలయం దారుసలాంలో బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీని కలిశారు. ప్రతిరోజు రాత్రి 10:30 కాగానే పోలీసులు నిర్బంధంగా వ్యాపార వాణిజ్య సముదాయాలను మూసివేయిస్తున్నారని, దీంతో తాము వ్యాపారాలు చేసుకునేందుకు ఇబ్బందికరంగా మారుతోందని కరీంనగర్ పట్టణానికి చెందిన మెజారిటీ వ్యాపారస్తులు తమ దృష్టికి తీసుకువచ్చిన అంశాన్ని, కరీంనగర్ ఎమ్ఐ నేతలు, అసదుద్దీన్ ఓవైసీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై తక్షణమే స్పందించిన బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ, తెలంగాణ డిజిపితో ఫోన్లో మాట్లాడారు. హైదరాబాద్ మాదిరిగా వ్యాపార, వాణిజ్య సముదాయాలకు తెలంగాణ వ్యాప్తంగా ఒకే రకమైన రూల్ ను అమలు చేయాలని కోరారు. హైదరాబాద్ మహానగరానికి ఒక రూల్, ఇతర జిల్లాలకు మరొవిధంగా రూల్ ఉండకూడదని విన్నవించారు. స్పందించిన డిజిపి, తాను అన్ని జిల్లాల పోలీస్ అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చినట్లు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తమకు చెప్పారని వివరించారని, కరీంనగర్ ఎంఐఎం పార్టీ నేతలు కార్పొరేటర్లు పేర్కొన్నారు. అనంతరం కరీంనగర్ నగరానికి చెందిన మహమ్మద్ అర్మాన్ ఖాన్ అనే విద్యార్థి అండర్ 17విభాగంలో జాతీయస్థాయి కరాటే, తైక్వాండో, కుంగ్ ఫు పోటీలలో విజేతగా నిలిచి, బంగారు బతకాన్ని సాధించిన సందర్భంగా, అర్మాన్ ఖాన్ తో పాటు కోచ్ అన్వర్ ఖాన్ ను, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అభినందించారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, ఆతిన అతిఫ్, కార్పొరేటర్లు అఖిల్ ఫిరోజ్, షర్ఫుద్దీన్, నాయకులు అలీ బాబా, అజర్ దబీర్, సఖ్లయిన్ అబ్దుల్లా ఖాన్, షాకిర్ నహ్దీ, సాజిద్ మాజిద్, అన్వర్ ఖాన్ తదితరులున్నారు.

నాన్నకు ప్రేమతో..

- హిమాన్ను పాటకు కెటిఆర్ ఫిదా

హైదరాబాద్, డిసెంబర్28 (జనంసాక్షి) : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుమారుడు హిమాన్ను వివిధ రంగాల్లో తనకు ఉన్న ప్రతిభను ఇప్పటికే చాటుకున్నాడు. అప్పుడప్పుడు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్న హిమాన్ను. గత ఏడాది ఓ ఇంగ్లీష్ సాంగ్ గోల్డెన్ అవర్ ఆలపించి అందర్నీ మెప్పించాడు. తాజాగా తన తండ్రి పట్ల తనకు ఉన్న ప్రేమ, అభిమానాలను చాటుతూ హిమాన్ను రావు ఒక పాటను పాడాడు. నిజానికి కేటీఆర్ బర్త్ డే కానుకగా జూలైలోనే హిమాన్ను ఓ పాటను పాడాడు. యానిమల్ మూవీలోని ' ఓ నాన్న నువ్వు నా ప్రాణం' అనే పాటను రికార్డు చేశాడు. అయితే ఆ పాటను తాజాగా కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా పంచుకున్నారు. తన బర్త్ డే కానుకగా తన కొడుకు హిమాన్ను రావు ఈ పాటను పాడాడని పేర్కొన్నారు. కానీ అది సంతృప్తికరంగా రాలేదని భావించి విడుదల చేయలేదని చెప్పారు. అయితే ఆ పాటను తాను వారం క్రితం మొదటిసారి విన్నానని, హిమాన్ను గానం, పాటలోని సాహిత్యం అద్భుతంగా ఉందని తెలిపారు.

ఆటుపోట్లను అధిగమిస్తూ అభివృద్ధి దిశగా తెలంగాణ ప్రభుత్వం

- తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్

హైదరాబాద్, డిసెంబర్ 28 (జనంసాక్షి) : ఏడాది ప్రగతి బాటలో రేవంత్ సర్కార్ ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ముద్ర ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయని ఆటు పోట్లను అధిగమిస్తూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరకాలం ముగించిందని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శనివారం నాడు ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ మూసి, ఫోర్త్ సిటీ, ఆర్ ఆర్ ఆర్, మెట్రో, గురుకులాల్లో సమీకృత భవనాలు, ఆర్థికంగా ఆటుపోట్లు ఉన్న ప్రగతి బాటలో రేవంత్ ప్రభుత్వం ఒక సంవత్సరం పూర్తి చేసుకుంది అన్నారు. ఏడాది క్రితం అతలాకుతలంగా అప్పుల కుప్పగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ రాష్ట్ర రాబడులు నిర్దేశించిన వ్యయాలకే సరిపోయే పరిస్థితి ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు కనిపించని దుస్థితి ఉండేదని నిరాశ జనకంగా రెవిన్యూ విద్య వైద్యం సాగునీటి తదితర రంగాల ఉద్యోగులకు అందాల్సిన ప్రయోజనాలు తీవ్ర నిరాశ నిస్పృహల పాలు చేసినా ధైర్యంగా ముందుకు అడిగేసిన రేవంత్ మార్కు పాలన ఇది అని అన్నారు.

సొంత ముద్ర సరికొత్త ప్రాజెక్టులు

గత ముఖ్యమంత్రులు మాదిరిగానే తన మార్కు అభివృద్ధి కూడా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి భావించి ఉండవచ్చునని అన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు హైటెక్ సిటీని వైయస్ రాజశేఖర్ రెడ్డి రింగు రోడ్డు నిర్మించినట్లుగానే అభివృద్ధిలో సొంతముద్ర ఉండాలని రేవంత్ ఆలోచించారని అందులో భాగంగానే మూసి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు, ఫోర్త్ సిటీ, రీజనల్ రింగ్ రోడ్డు, వట్టి మూడు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టారని అన్నారు. మూసి ప్రక్షాళన పునర్జీవనమే లక్ష్యంగా చేపట్టిన మూసి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు మొత్తం హైదరాబాదు నగరానికి కొత్త కళ తీసుకొని వస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు అన్నారు.

సమీకృత గురుకులాలు

ప్రస్తుతం రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాల వారికి వేరువేరుగా గురుకులాలు పాఠశాలలు ఉండేవని వాటిని ఒకే గొడుగు కిందకు తీసుకరావాలని రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుందని వీటన్నిటిని ఒక ప్రాంగణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పేరిట ప్రతి నియోజకవర్గాల్లో ఒకటి చొప్పున నిర్మించాలని కోవడం ఒక ముందడుగు అని మరోవైపు సాగునీటి రంగాల్లో ఏడాది కాలంలోనే పదివేల కోట్ల వరకు ఖర్చు చేసిందని ఇక ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో కొన్నిటిని ప్రభుత్వం అమలు చేసి చూపించిందని రాజీవ్ ఉద్యోగ శ్రీ, ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు ఉచిత గృహ విద్యుత్తు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు బియ్యం సబ్సిడీ ఉపకార వేతనాలు డైట్ చార్జీల పెంపు కళ్యాణ లక్ష్మి షాదిముబారక్ తదితర పథకాలన్నింటికి 61 వేల 190 కోట్లు ఖర్చు చేసిన ఘనత తమ ప్రభుత్వానిది అని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రగతి పదం సకల జనహితం ప్రజా ప్రభుత్వం అని అన్నారు.

ఎసిబి వలలో సర్వేయర్

- లంచం తీసుకుంటుండగా పట్టివేత

భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్28 (జనంసాక్షి) : ఏసీబీ అధికారులు ఎన్ని దాడులు చేసినా.. ఎంత మంది పట్టుబడుతున్నా.. లంచావతారులు మాత్రం తగ్గడం లేదు. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రూ.50 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు ఓ సర్వేయర్. దమ్మపేట మండలం గాంధీనగరంలో ఓ వ్యక్తి నుండి మండల సర్వేయర్ మెరుగు వెంకటరత్నం 50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఖమ్మంలో నివాసముండే మద్దినేని వెంకట్ కు దమ్మపేట మండలంలో పొలాలు ఉన్నాయి. తన చెల్లెలుకు సంబంధించిన పొలం పాస్ బుక్ కోసం దరఖాస్తు చేసుకోగా, సర్వే పూర్తి చేసిన సర్వేయర్ వెంకటరత్నం రిపోర్ట్ తన దగ్గరే ఉంచుకొని లక్షా యాభై వేలు డిమాండ్ చేశాడు. అంతమొత్తం తమవద్ద లేదని, రూ.50 వేలకు ఒప్పందం చేసుకుని బాధితుడు మద్దినేని వెంకట్‌ని ఆశ్రయించాడు. ఫిర్యాదు స్వీకరించిన ంఅః డీఎస్పీ వై. రమేష్ టీం మండలంలోని గాంధీ నగరంలో మాటువేసి సర్వేయర్ లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. లంచగొండి సర్వేయర్ ను అరెస్టు చేసి వరంగల్ కోర్టుకు తరలించారు. తన రికార్డులన్నీ స్పష్టంగా ఉన్నప్పటికీ నెంబర్లు తేడాలు ఉన్నాయంటూ.. తన మ్యాపులో లేదంటూ నెల రోజులుగా తిప్పుతూ డబ్బులు డిమాండ్ చేశారని బాధితులు పేర్కొన్నారు. రెవెన్యూ పై కనీసం నాలెడ్జి లేని వ్యక్తి ఆరేళ్లుగా సర్వేయర్ గా ఇక్కడ పనిచేస్తున్నాడని, ఎవరు ఏ పని కోసం వచ్చినా సకాలంలో పనులు చేయకుండా విసిగించేవాడని ఫిర్యాదుదారుడు తెలిపాడు. డబ్బులు డిమాండ్ చేస్తూ రైతుల కష్టాన్ని కొల్లగొడుతుండటంతో విసిగిపోయి ఏసీబీ నాశ్రయించానని వెంకట్ తెలిపాడు.

ప్రతి పని విశ్వకర్మలతోనే ముడిపడి ఉంది

- తెలంగాణ సాధనలో విశ్వకర్మల పాత్ర కీలకం
- అఖిలభారత విశ్వకర్మ మహాసభలో ఈటెల రాజేందర్

హైదరాబాద్, డిసెంబర్28 (జనంసాక్షి) : దేశంలో వ్యవసాయం, దుస్తులు ఆఖరికి ఇల్లు కావాలన్నా.. జీవించడానికి కావాల్సిన ప్రతి ప్రధాన పని విశ్వకర్మలతోనే ముడిపడి ఉందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. అఖిలభారత విశ్వకర్మ మహాసభను అధ్యక్షుడు కౌలె జగన్నాథం అధ్యక్షతన కొత్తపేట బాబుజగ్జీవన్‌రామ్ భవన్‌లో శు క్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈటల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో విశ్వకర్మల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఆ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ సాధన ఉద్యమంలో ప్రాణాలర్పించిన శ్రీకాంతాచారిలే ఇందుకు నిదర్శనమన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోదీకి గుజరాత్ రాష్ట్రంలో అత్యంత సన్నిహితంగా ఉన్న వర్గాలు విశ్వకర్మలేనన్నారు. విశ్వకర్మల ఆర్థికాభివృద్ధి కోసం ప్రధాని మోదీ పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు. విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో 25లక్షల జనాభ కలిగి ఉన్న విశ్వకర్మలు కులవృత్తులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. తెలంగాణ వస్తే కులవృత్తులకు తోడ్పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తారని ఆశపడ్డారని తొమ్మిదేళ్ల కాలంలో పాలకులు విశ్వకర్మల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. జగన్నాథం మాట్లాడుతూ విశ్వకర్మ ÷నాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. 55 సంవత్సరాలు నిండిన వృత్తి కళాకారులకు రూ.5వేల పింఛన్ ఇవ్వాలని కోరారు. ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.10లక్షలు ఇవ్వాలన్నారు. రాజకీయంగా నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు. బ్యాంకు గ్యారెంటీ లేకుండా రూ.25లక్షల వరకు వ్యక్తిగత రుణం ఇప్పించాలని కోరారు. రాష్ట్ర రాజధానిలో కేటాయించిన 5ఎకరాల స్థలంలో రూ. 200కోట్లతో అన్ని వసతులతో విశ్వకర్మ భవనాన్ని నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. సెప్టెంబర్ 17న విశ్వకర్మ జ యంతి సందర్భంగా ప్రతిభకనబర్చిన విశ్వకర్మ చేతి వృత్తిదారులకు గౌరవ పురస్కారాలు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు రాధాధీరజ్‌రెడ్డి, పవన్‌కుమార్, విశ్వకర్మ మహాసభ జాతీయ అధ్యక్షుడు చెడ్డిలాల్‌శర్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి దినేష్ బాయ్‌శర్మ, ఉపాధ్యక్షుడు ఎంఎం శర్మ, నాయకులు మనోరంజన్, రాజశేఖర్, కృష్ణగంజ్, సూర్యనారాయణ, గులాబ్‌శర్మ, చెన్నయ్యచారి, లింగాచారి, మురళీధర్‌చారి పాల్గొన్నారు.

తెలుగు భాషను కాపాడుకుందాం

- ఆత్మాభిమానాన్ని పెంచుకుందాం
- తెలుగు భాష ఔన్నత్యం కోసం కృషి చేద్దాం
- భాషా,సంస్కృతులను పరిరక్షించుకోవాల్సిందే
- ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో జస్టిస్ ఎన్వీరమణ పిలుపు

విజయవాడ, డిసెంబర్28 (జనంసాక్షి) : 'తెలుగు భాషను కాపాడుకుందాం. ఆత్మాభిమానాన్ని పెంచుకుందాం అనే నినాదంతో ఐక్యత చాటేందుకు నలుమూలల నుంచి విజయవాడకు తరలివచ్చిన వారందరికీ వందనాలు' అని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. విజయవాడలో జరుగుతున్న ప్రపంచ తెలుగు రచయితల ఆరో మహాసభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు.'తెలుగు భాషా, సంస్కృతిని పరిరక్షించుకున్నప్పుడే మనం గొప్పవారమవుతాం. జాతి మనుగడకు, వికాసానికి ధైర్యం కావాలి. భాష లేకపోతే.. ఎన్ని ఉన్నా చరిత్ర లేని అనాథలం, అక్షరం లేని అభాగ్యులం అవుతామన్నారు. విశ్వవ్యాప్తంగా ఉన్న తెలుగువారు మన సంస్కృతి, భాషను మరిచిపోకూడదని.. తెలుగు జాతి కీర్తి ప్రతిష్ఠలు నిత్యం వెలుగొందాలని కోరుకునే వ్యక్తిని నేను. తెలుగు భాషను దేశంలో వంద మిలియన్లకు పైగా మాట్లాడతారు. తెలుగుభాష పలుకుబడి వినసొంపైనది. అది సంగీతంలా ఉంటుంది. సామాన్య ప్రజలు కూడా కవితా ధోరణిలో మాట్లాడగలిగే అందమైన భాష తెలుగు. ఇంత అద్భుతమైన మన తల్లి భాష తెలుగును.. వ్యాపార, రాజకీయ ప్రయోజనాల కోసం వేరే భాష, సంస్కృతి వచ్చి కొల్లగొట్టడాన్ని మనం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదన్నారు. మన సంస్కృతి, భాష చిరకాలం నిలిచి ఉండేలా.. శ్రీశ్రీ, ఆరుద్ర, విశ్వనాథ సత్యనారాయణ, సినారెలాంటి గొప్ప కవులు, రచయితలు.. భానుమతి, సూర్యకాంతం, జమున, సావిత్రి, గుమ్మడి, జగ్గయ్య, అక్కినేని, ఎన్టీఆర్, రేలంగి, ఎస్వీఆర్, ఘంటసాల, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఇలా ఎందరెందరో దిగ్గజాల ఘనమైన వారసత్వం మనది. ఈ వారసత్వం మరవకండి. మీరు గుర్తుంచుకోండి.. మీ పిల్లలకు గుర్తు చేయండి. 'భాష అనేది భావ వ్యక్తీకరణకు ఒక సాధనం. ప్రస్తుత కర్తవ్యం అభివృద్ధితోపాటు.. భాషా సంస్కృతులను మనం రక్షించుకోవాలన్నారు. 'ఎన్టీఆర్ వల్ల తెలుగు భాషకు.. ప్రజలకు గౌరవం పెరిగింది. ప్రభుత్వ అవార్డులకన్నా.. సమాజాన్ని మేల్కొలిపే రచనలే మిన్న. తెలుగును పరిపుష్టం చేసేలా ప్రభుత్వాలు ఆలోచించాలి. పత్రికలు, ఛానళ్లు తెలుగు అభివృద్ధికి పాటుపడాలి. తమిళనాడు తరహాలో మన పాలకులూ భాషాభివృద్ధికి కృషి చేయాలి. తెలుగుకు మద్దతిచ్చేవారికే ఓటు అని ప్రజలతో చెప్పించాలి. అలా చెప్పిస్తేనే.. మాతృభాష అభివృద్ధి, వైభవం దక్కుతుంది' అని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. ప్రజా బాహిళ్యంలో మాతృభాషలోనే అన్ని నిర్ణయాలు ఉండాలి. ప్రభుత్వాలు కూడా తెలుగు భాషలోనే ఆదేశాల కాపీలు ఇచ్చే ఆలోచన చేయాలి. తెలుగు భాష వైభవం వల్లే తెలుగు రాష్ట్రాలకు కీర్తి ఉంటుంది. మన ఆచార, వ్యవహారాలు సక్రమంగా అమలు చేయాలి. అభివృద్ధితో పాటు భాషా సంస్కృతిని అలవాటు చేసుకోవాలి' అని జస్టిస్ ఎన్వీ రమణ వెల్లడించారు. మాతృభాషపై మమకారం ఉన్న వారి వల్లే మన భాషకు గౌరవం దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ వంటి వారి వల్ల మన భాషకు, మన తెలుగు వాళ్లకు గౌరవం పెరిగిందన్నారు. మానవ బంధాలతో కూడిన రచనలే కలకాలం ప్రజల్లో నిలుస్తాయని.. కన్యాశుల్కం వంటి రచనలే ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే అవార్డులు కన్నా... సమాజాన్ని మేల్కొలిపే రచనలే మిన్న అని తెలిపారు. తెలుగు భాషను పరిపుష్టం చేయాలనే ఆలోచనపై ప్రభుత్వం సానుకులంగా స్పందించాలని కోరారు. పత్రికలు, టీవీ ఛానళ్లు కూడా తెలుగు భాష అభివృద్ధి కోసం పాటుపడాలని.. లేదంటే భవిష్యత్తులో తెలుగు పేపర్లు, ఛానళ్లు చూసే పరిస్థితి ఉండదన్నారు. 'తమిళనాడులో అక్కడ భాషాభివృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుంటున్నారని.. ఆ తరహాలో మన దగ్గర పాలకులు స్పందించడం లేదు. అక్కడ ఉన్న ఐక్యత, మన దగ్గర లేదనేది వాస్తవం. కవులు, భాషాభిమానులను చూసి ప్రభుత్వాలు భయపడవు. ప్రజలను కూడా తెలుగు భాషోద్యమంలో భాగస్వామ్యం చేయాలి. ప్రజల మద్దతుతో మన ప్రభుత్వం ఏర్పడుతుంది. తెలుగు భాషకు మద్దతు ఇచ్చేవారికే ఓటు అని ప్రజలతో చెప్పించండి. అప్పుడే మన భాష అభివృద్ధి, వైభవం తప్పకుండా సాకారం అవుతుందని ఎన్వీ రమణ పేర్కొన్నారు.కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం భాష అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏపీలో ఏర్పాటు చేయాలని కోరారు. గత ప్రభుత్వం తెలుగు భాషను అణచివేసేలా ఇచ్చిన జివో 85ను రద్దు చేయాలన్నారు. సుప్రీంకోర్టులో ఉన్న ఈ కేసుపై దృష్టి పెట్టాలన్నారు. తెలుగు భాష ప్రాధికారిక సంస్థను మళ్లీ పునరుద్ధరించాలన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370